

అందరిని ఆహ్లాదపరిచే
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
అల్లుడొచ్చాడు
నిర్మాత
ఎ.వి.సుబ్బారావు
దర్శకత్వం
కె.ప్రత్యగాత్మ
నవయుగ
alpana

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం : 11–6–'76

నలనామ సం. జ్యేష్ఠ శు. చతుర్దశి

సంపుటము . 69 సంచిక : 40

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా – రు. 33–80

ఆరుమాసాల చందా – రు. 16–90

విడి ప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ:

పుష్పించిన తరువు

కథలు :

అసలే సెంటిమెంటు ... 18

ఓ కవిత కథ ... 39

సీరియల్ కథలు :


కనువిప్పు ... 10

కొలువు ... 26

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ–5, హైదరాబాద్‌నోట్‌బుక్–6, ఫాల్కన్ని డైరీ – 8, కథ కంచికా ? ఫ్రెంచికా ?–9, కూల్ డ్రింకులు–14, డాక్టర్ సలహాలు – 16, సినిమా – 22, ధర్మపథం – 32, ప్రశ్నావళి – 34, వారఫలం, రాలిన ముత్యాలు – 36, యువతరం – 44.

లోకం పోకడ – రామెన్



హైదరాబాద్ నోట్ బుక్

— తిరుమల రామచంద్ర

సంజీవయ్య ధర్మనిధి

మంచి మనసు, మానవత్వం, క్రమశిక్షణయుతమైన సత్ప్రవర్తన, నిరంతర కార్యవ్యగ్రత మొదలైన సద్గుణాలతో విలసిల్లుతూ జాతి సేవకై జీవితాన్ని ధారపోసిన శ్రీ దామోదరం సంజీవయ్య స్మారకనిధి మే 6వ తేదీన ఏర్పాటుకావడంతో దళిత జాతుల సేవలో మరొక చారిత్రాత్మక కృషి ప్రారంభమయింది. దీనికి అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఉపాధ్యక్షులు శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య. ఈ నిధి సంజీవయ్య చతుర్థ వర్ధంతి సందర్భంగా ఏర్పాటయింది.

డాక్టర్ తిమ్మావజ్ఝల కోదండరామయ్య

"దక్షిణ దేశం వచ్చిన తర్వాత కొన్ని విషయాలు కొట్టవచ్చినట్లు కనపడి, ఉత్తేజితుణ్ణయాను. ఇతర భాషలవారు తమ భాషా సారస్వతాల గొప్పదనం, తెలుసుకొనడానికి వీలుగా తమిళులు ఆంగ్లంలో వ్రాశారు. వ్రాస్తున్నారు. తమిళ కావ్యాలన్నీ ఆంగ్లంలో అనూదితాలయ్యాయి. తెలుగును గురించి ఇతర భాషలవాళ్లు తెలుసుకొనడానికి వీలుగా ఇంగ్లీషులో వ్రాయడానికి అంతగా ప్రయత్నం జరగలేదు. మన రాష్ట్రంలోని ఆంగ్ల భాషాకోవిదులకు తెలుగు మీద ఆదరం అంతగాలేదు. మన భాషా సాహిత్యాలను గురించి ఆంగ్లాది విదేశ భాషలలో విరివిగా గ్రంథాలు రావాలి. ఆ ప్రయత్నంలో యథాశక్తి ఇటీవల మన భాషా సాహిత్యాలను గురించి, ముఖ్యంగా ఇతర భాషలకు విలక్షణమైన కొన్ని ప్రయత్నాలను గురించి, ప్రక్రియలను గురించి ఆంగ్లంలో వ్యాసాలు గ్రంథములు వ్రాస్తున్నాను" అన్నారు. మిత్రులు డాక్టర్ తిమ్మావజ్ఝల కోదండరామయ్య మొన్న కలుసుకున్నప్పుడు. విద్యార్థి దశనుంచి పరిశోధన పత్రికకు నాతోపాటు సంపాదకుడుగా ఉన్నప్పటినుంచి ఆయన కార్యదీక్షను, కుశాగ్రబుద్ధిని, చిత్తశుద్ధిని చూస్తున్నవాణ్ణి గనుక, ఆయన మాటలలోని ఆవేదనను గ్రహించాను. ఆయన అన్నట్లు మన ప్రతిభ ఇతరులకు తెలియడానికి ఆంగ్లంలో పుస్తకాలు రావాలి. దక్షిణ దేశ భాషా సారస్వతాల తులనాత్మకాధ్యయనం జరగాలి. ప్రస్తుతం ఆయన ఈ పనే చేస్తున్నారు. గ్రంథాలయాలయాల్లో మూలుగుతున్న దక్షిణ దేశ సారస్వతాన్ని సంస్కరించి ప్రచురించాలని ఆయన సంకల్పం. నన్నెచోడుని కుమారసంభవానికి విపుల వ్యాఖ్యానం వ్రాస్తున్నారు. అది ఆయన జీవిత లక్ష్యం. ప్రస్తుతం ఆయన తొల్‌కాప్పియంలోని పొరుళధికారం తెలుగు చేస్తున్నారు. తిరుక్కురల్‌కు తెలుగు ప్రతిపదార్థ టీక వ్రాస్తున్నారు. 'దక్షిణదేశ భాషాసారస్వతములు తులనాత్మక పరిశీలన' అనే గ్రంథం వ్రాశారు. తమిళ తెలుగు కన్నడ భాషలలోని శైవ భక్తుల (అరువత్తుమూవర్ల) జీవితాల తులనాత్మక అధ్యయనం చేయడానికి యు జి సి సహాయం పొందనున్నారు. రిటైరయ్యేలోగా అన్నిటినీ పూర్తిచేయాలంటారు ఆయన. ఫస్టు క్లాసునుంచి పి. హెచ్. డి. దాక సర్వప్రథములుగా వచ్చి, దాదాపు 300 పరిశోధన వ్యాసాలు వ్రాసి కేయూరబాహు చరిత్ర, కాళహస్తిమహాత్మ్యాది ఉద్గ్రంథాలను పరిష్కరించి, అన్నమాచార్యోదాహరణము, పాలవెల్లి, కవిరాజశిఖామణి, భువనవిజయం తెలుగు మెరుగులు మొదలైన పరిశోధనాత్మక గ్రంథాలు రచించి శ్రీ ప్రభాకర గురువర్యుల సంపూర్ణానుగ్రహానికి పాత్రులైన కోదండరామయ్య, విద్యార్థి దశలోలాగే జీవితంలోను అగ్రశ్రేణిలో ఉంటూ, ప్రస్తుతం మధురై విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షత పదవి నిర్వహిస్తూ, తెలుగు జాతికి, భవకు నాయక రాజులకాలంనాటి వైభవాన్ని సంపాదించి పెడుతున్న ప్రొఫెసర్ కోదండరామయ్య పెక్కు విశ్వవిద్యాలయాలలో పరీక్షాధికారిగా, పాఠ్యగ్రంథ నిర్ణాయక సంఘ సభ్యులుగా ఉంటూ తెలుగు ప్రమాణాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్న కోదండరామయ్య తన లక్ష్యాన్ని సాధించగలగడంలో నాకు, ఆయన కార్యదీక్ష పూర్తిగా తెలిసిననాకు ఏమాత్రమూ సంశయంలేదు. కోదండరామయ్య మహామేధను, పరిశ్రమను ఆంధ్రావళి బాగా వినియోగించుకోవాలి. ఆకారసదృశప్రజ్ఞుడు, ప్రజ్ఞాసదృశాగముడు ఆయన.

హుసేన్‌సాగర్ రక్షణ


హుసేన్‌సాగర్ జంటనగరాల జలముకురం. బీచ్ అందాలు సంతరించే ప్రకృతి ప్రసాదం. దానిని

(46వ పేజీ చూడండి)

ప్రముఖ జర్నలిస్టు శ్రీ వి. వి. నరసింహారావు అకాల మృతి

ఆంధ్రపత్రిక (విజయవాడ) దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్, ప్రముఖ జర్నలిస్టు అయిన శ్రీ వి. వి. నరసింహారావుగారు స్వగ్రామం ఘంటసాలలో మే 20వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆకస్మికంగా మరణించారు. వారి వయసు 52 సం.లు మాత్రమే "వి. వి. యస్." అంటూ సహచరులు, మిత్రులు అందరు ఆప్యాయంగా పిలుచుకునే శ్రీ నరసింహారావుగారు పత్రికలో సబ్ ఎడిటర్‌గా 1959 లో మద్రాసులో చేరారు. అంతకు పూర్వం వారు ఆంధ్రప్రభ (మద్రాసు)లో సబ్‌ఎడిటర్‌గా 8 సంవత్సరాలు పనిచేశారు. 1965లో ఆంధ్రపత్రిక విజయవాడ ఎడిషన్ ప్రారంభించినప్పుడు విజయవాడ వచ్చారు. అసిస్టెంట్ ఎడిటర్‌గా 1965 నుంచి పనిచేస్తున్నారు.

శ్రీ 'వి. వి. యన్.' గారు ఉత్సాహవంతుడు, మంచి వక్త, కాలమిస్టు 'భూస్వామ్య సంస్కరణలు' అనే గ్రంథాన్ని



ప్రచురించారు. రాజకీయాలు, వ్యవసాయం ఆయన ప్రత్యేకతసాధించిన అభిమాన రంగాలు. పత్రికా రంగంలో 25 సం. లుగా పేర్గాంచిన వీరు తెలుగు అకాడమీ రివ్యూ కమిటీలో సభ్యులుగా పని చేశారు. ఆరోగ్యంగా, ధార్ఢ్యంగా అమితోత్సాహంగా కనపడే వీరిని మృత్యువు యింత అకస్మాత్తుగా కబళిస్తుందని ఎవ్వరూ వూహించలేదు. మనుమడి అన్నప్రాశన కోసం, మే 19 సాయంకాలం ఘంటసాల వెళ్లిన ఆయన మర్నాటి మధ్యాహ్నం భోజనానంతరం అస్వస్థులై వైద్యుడు వచ్చేలోగానే మరణించారు.

వారి యీ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని అందజేస్తున్నాము.

కళకు కలరేల ?

హాలీవుడ్ ప్రఖ్యాత నటుడు ఆంటోనీక్విన్ వో సినిమాలో ఎంపరర్ (రారాజు) హెడెనీక్విస్టీ రాజుగారి పాత్ర వేశాడట. ఆ రాజు తారుకన్నా వో పిసరు ఎక్కువ నలుపట. తెల్లవాడు నల్లవారి పాత్ర వేయ అనర్హులనీ ఏ తెల్లవారూ నల్లవారి పాత్రలు నటించరాదనీ ఎలెన్‌హోలీ అనే నల్లజాతి నటీమణి ఫిలడల్ఫియా దినపత్రికలలో చెరిగేసిందట. కళకళకోసమేననీ కళాకారుడు కళ కోసమేనీ....కళారాధనలో యీ బేదాలుండరావనీ ఆమెకు నచ్చజెప్పేవారు లేరా..... తెలుగావెుకురాదు కదా ! హవ్ !

ఓ మగాడి మనస్తత్వం

సేలంలో 22 ఏళ్ళ విమల అనే అమ్మాయి చాముండి సూపర్ మార్కెట్‌లో పనిచేసి సంపాదిస్తుంటే ఆమెభర్త 26 ఏళ్ళ రామచంద్రన్ హాయిగా ఏ ఉద్యోగమూలేక జలసాగా వుంటూంటే భార్య రోజూ అతన్ని ఏ ఉద్యోగమైనా చేసుకోమంటూవుండేదట. అయినా అతనామె మాటలను పెడచెవిని పెట్టూ వుండేవాడట. మొన్న రెండో తేదీన ఆమె ఉద్యోగం నుంచి ఇంటికి వస్తూంటే దారిలో ఆమెను నడిరోడ్డులో పట్టుకొని రోడ్డు

ఫెళ్ళని డైరి

మీద తోసేసి, కత్తితో ఆరుచోట్ల పొడిచాడట చావుబ్రతుకుల మధ్య ఆమె ఆసుపత్రిలోనూ - అతను జైల్లోనూ వున్నారట.

అమిత ప్రేమ-అతివ హత్య

కొట్టాయంకి చెందిన 23 ఏళ్ళ కోమలవల్లి అనే ఆమె వో ఆఫీసులో పనిచేస్తుందట. అదే వూరుకు చెందిన భాస్కరన్ అనే అతను ఆమెను ప్రేమించి, నిన్నే పెళ్ళాడతానని, నన్నే పెళ్ళాడమనీ అడిగాడట. దానికామె సింపిల్‌గా "మాడియాడు" (కుదరదు అని అర్థం అరవంలో) అని చెప్పిందట. అయినా భాస్కరన్ విసుగు చెందని విక్రమార్కునిలా తిప్పితిప్పి ఆ ప్రశ్న అడిగి అదేసమాధానంవిని విసిగి అంతతో ఆగక ఆవేశం వచ్చి నడిరోడ్డు మీద ఆమెను పట్టపగలు కత్తితో పొడిచి చంపివేశాడట !

భార్యా వియోగం

తమిళనాడుకు చెందిన గోపి అనే వూరిలో అమ్మాపేటకు చెందిన 35 ఏళ్ళ అరుణాచలం అనే ఆయన భార్య కొన్నాళ్ళకు ముందు వున్నట్టుండి అంతర్ధానమయిపోయిందట. ఆమెకోసం అతను వెతికి వెతికి వేసారి చివరికి జీవితంమీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడట.

బారసాల తగాదా భార్య హత్య

తమిళనాడుకు చెందిన గోపిఅనే వూరిలో 32 ఏళ్ళ రంగసామి అనే అతని భార్య 25 ఏళ్ళ రామత్త మగపిల్లవాడిని ప్రసవిస్తే ఆమె తల్లిదండ్రులు కూతుర్ని మనవడిని తమయింటికి తీసుకువెళ్ళి బారసాల వేడుకలు చేసి వో వారం వుంచుకు పంపారట. ఈ బారసాల వేడుకలు పిసినారితనంగా చేశారని రంగసామికి కోపం వచ్చిందట. ఈ విషయంలో వారిద్దరికీ వాగ్యుద్ధం జరిగిందట. ఇదే విషయం మీద రోజూ వీలు చిక్కినప్పుడల్లా తగూలాడు కుంటూండేవారట. వో రోజు తగూలాటలో రంగసామి ఒళ్ళు మరచిన కోపంతో కొడవలితో రామత్తను ఏనిమిది చోట్ల నరికి చంపేశాడట.

మనవడి దగ్గ - తాత ఆత్మహత్య

ఈ రోడుకు చెందిన 57 ఏళ్ళ పరమశివం అనేఆయన కొడుకు రంగన్ భార్య చనిపోయినట దాంతో తనరెండేళ్ళ కొడుకుతో రంగన్ తండ్రి

చిత్రమైన చిత్రకారుడు

మాస్కో, ఏప్రిల్ 28: చిత్రకారుడు బోరిస్ పెత్రోవ్ గత 20 సంవత్సరాలుగా పర్వతాలను, పర్వతాల మీదే వుండి చిత్రీకరిస్తున్నారు. దీనికోసం ఆయన పర్వతారోహణ నేర్చుకున్నాడు. ఆయన మాసాల తరబడి పర్వతాలలో వుండి అత్యున్నతమైన శిఖరాగ్రాలను ఎక్కుతూ వుంటాడు. పర్వతారోహణ కేంద్రాలను మించిన ఎత్తులకు సైతం వెళుతూ వుంటాడు. తాను నిలబడి పని చేసుకునేందుకు అనువైన మంచు గుహలను నిర్మించుకొనడం సైతం ఆయన నేర్చుకున్నారు. అవసరమయితే పంక్తుల కొనల్లోనైనా సరే నిలబడి తన పెయింటింగును కొనసాగిస్తాడు. 20 వేల అడుగుల ఎత్తున గల గమ్యానికైనా, 650 నుండి 900 పౌండ్ల బరువు వరకూ వుండే ఇంధనాన్నీ, ఆహార సామాగ్రినీ తీసుకువెళ్లి అక్కడే వుండి తన చిత్ర రచన కొనసాగిస్తూ వుంటాడు.

యింట్లోనే వుంటున్నాడట. రోజూ రాత్రి రంగన్ రెండేళ్ళ కొడుకు దగ్గుతూంటే "వెధవసంత అని పరమశివం విసుక్కుంటూండేవాడట. దీనికి ఆయన భార్య కోప్పడుతూ మనవడి మీద ప్రేమ మమకారం లేకపోగా విసుగేమిటని విసుక్కుందట. ఈ నస భరించలేక భార్యతో అవమానం సహించలేక పరమశివం ఉరిపోసుకుని ప్రాణాలు తీసుకున్నాడట.

కొత్తరకం రికార్డులు

ఇంతవరకూ మనం దొంగనోట్లు దొంగసారా దొంగ రేషను కార్డులు వగైరాలు మాత్రమే వింటూ వచ్చాము. ఇప్పుడు వినరాని ఉత్సాహకరమైన మరో వార్త పుట్టింది. మేఘాలయకు చెందిన ప్రాంతాల ప్రభుత్వ రికార్డులలోవున్న వూళ్ళు భూమ్మీదలేనేలేవట. ఆ వూళ్ల పేర్లు వాటికథా కమామిషూ అంతా రికార్డుల్లో వున్నదట.

దొంగతనానికో కారణం

ఉత్తరప్రదేశ్‌లో కోర్టులో వో కేసు విచారిస్తుండగా కేసులో సాక్ష్యం చెప్పి దిగిన ఒకాయన ఎద్దనుంచి మంరొకాయన డబ్బు తస్కరించాడట. పోలీసులు అతన్ని పట్టుకుని అదేమంటే మా లాయరుగారికి ఫీజు ఇవ్వడానికి లెక్క చేస్తున్నానన్నాడట. గుడ్ - అండ్ నాలెడ్జియా!

కథ కంచికా ఫ్రెంచికా

చిన్న పిల్లల కథలు చదవని పెద్దవాళ్లెందరు? వీటిని చదివిన, చదివేవాళ్లలో "గ్రిమ్" కథలు చదవనివాళ్లెందరు? రెడ్ రైడింగ్ హుడ్, స్లీపింగ్ బ్యూటీ, కప్ప రాజకుమారుడు – ఇటువంటి "ఫెయిరీ టేల్స్" ఇంగ్లీషులో, వాటి తెలుగు తర్జుమాలలో ఎందరో (ఎన్ని సార్లో) చదివే వుంటారు.'

చదివిన వాళ్లలో కొందరికయినా గ్రిమ్ సోదరులు (విల్‌హెల్మ్, యాకొబ్) బాగా చదువుకున్నవాళ్లనీ, వాళ్లలో ఒకరు గొప్ప భాషావేత్త అనీ తెలిసి ఉంటుంది. ఇదంతా ప్రజాసాహిత్యం, జర్మనీ ప్రజల అంతరాత్మని స్పందింపచేసే కథలు ఇవి అని కొందరు వాదించకుండా ఉండి ఉండరు! మిగిలినవాళ్ళు కథలని చదివి ఆనందించేవాళ్ళు...

ఇవి 1812 లో మొదటిసారిగా ప్రచురింపబడినాయి. 1857 కి 17 ఎడిషన్‌లు వెళ్లాయి! ఇప్పుడు హెయిన్‌ట్స్ రూలెక్క అనే ఒక జర్మనీ భాష ప్రొఫెసర్ వాటి "జర్మనీ-తనం" ఎంత అని అడుగుతున్నాడుట. గ్రిమ్ సోదరులు కథలన్నీ వాళ్లకి చెప్పిన ఆడవాళ్లిద్దరు రైతు బిడ్డలని అనేవాళ్లుట.

ఇద్దరు ఆడవాళ్ళు అన్నమాట నిజమే కాని వాళ్లిద్దరూ ఫ్రాన్సు దేశం నుంచి వలస వచ్చిన వాళ్ల వంశాలకి చెందిన వాళ్లని తేలుతోంది. వాళ్ళు ఇంట్లో "ఫ్రెంచి" నే మాట్లాడే వాళ్లుట. అంతేగాక వాళ్ళు గ్రిమ్‌లకి చెప్పిన కథలలో పుస్తకాలలో చదివినవి (ఫ్రెంచిపుస్తకాలు) కూడా ఉన్నాయిట!

అసలు వీళ్లిద్దరు చెప్పటంకాదు, గ్రిమ్ సోదరులు ఒక ఫ్రెంచి పుస్తకంలో నుంచి స్లీపింగ్ బ్యూటీ (నిద్రపోయిన రాజకుమారి) కథని అలాగే అనువాదంచేసి వేసుకున్నారుట! " కప్పగా మారిన రాజకుమారుడు " కథ: ఇందులో మొదట "పీత" అనే గ్రిమ్ రాసి పీతని కప్పగా మార్చేశాడుట ...

ఈ మధ్య 'టైమ్' పత్రికలో గ్రిమ్ ఫెయిరిటేల్స్ గురించి ఒక వ్యాసం పడింది. అందులో ఈ కథలు చిన్నపిల్లలకి మాత్రమే కావని, భయం వేసేట్లుగా పెద్దవాళ్లకి రాసి ఉంటాయనీ అని ఉంది. ఇప్పుడు గ్రిమ్ సోదరుల కథలు ఫ్రాన్సు దేశం పుస్తకాలలో పుట్టి వాళ్ల చెవినపడ్డాయన్న సమాచారం జర్మన్ ట్రిబ్యూన్ (2–5–1976) లో పడిన ఒక వ్యాసం తెలుపుతుంది! ఈ వ్యాసం కీల్నర్ స్టాట్- అన్‌ట్సయిగర్ అనే పత్రికలో మొదట పడింది. (ఒ. వి.)





[గత సంచిక తరువాయి]

ఓ రోజు రఘుకు కాలేజీ అడ్రసుకు ఓ ఉత్తరం వచ్చింది. దానిమీద దస్తూరి పరిచయమైనది కాకపోవటంతో ఉత్కంఠతతో దాన్ని ఓపెన్‌చేసి చదివాడు లోకల్ లెటరది!

ప్రియమైన రఘుబాబుగారూ !

నాకు హైదరాబాదునుండి పద్మనాభయ్య గారు ఉత్తరం రాశారు. ఇలా కొంపలు కూల్చటం ఎప్పుడు నేర్చుకున్నావని? దానికి కారణం...నా రాక, నా చనువు మూలంగా సుగుణను అపార్థం చేసుకుని పుట్టింటికి

జరిగినకథ. 5 అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్ళిచేస్తారు సరస్వతమ్మ, వెంకటాచయ్యలు. విశాల అత్తగారు వరసమ్మ. పులిలాంటి అత్తగారిముందు తనో మేకపిల్లని తెలుసుకుంటుంది విశాల. తల్లి చెప్పుడు మాటలు విని విశాలను హింస పెడ్తుంటాడు సాంబమూర్తి. మూడుసార్లు గర్భస్రావం జరిగినా నాలుగోసారి కొడుకుని కంటుంది విశాల. పక్షవాతంతో తల్లి చనిపోయిన కొద్దికాలానికే పేకాటలో తగాదాల మూలంగా హత్య చేయబడతాడు సాంబమూర్తి. అల్లారు ముద్దుగా పెంచిన కొడుకు రఘుకు సుగుణతో వివాహం జరిపించుతుంది విశాలక్షమ్మ. పరిచయస్థుడైన మాధవరావుతో సుగుణ ప్రవర్తనను అనుమానించిన విశాలాక్షమ్మ ప్రోద్బలంతో భార్యను పుట్టింటికి పంపేస్తాడు రఘు.

శాశ్వతంగా పంపివేశారట మీరు! మనస్ఫూర్తిగా మిమ్ము మనవిచేస్తున్నాను. జోకులేసి సుగుణను నవ్వించటం మినహా...నేనేతప్పూ చెయ్యలేదామెతో. నా జోకులలో ఒక కాపురం కూలిందని తలుచుకుంటే— నామీద నాకే అసహ్యం వేస్తోంది. సందర్భం గమనించకుండా నవ్వటం నవ్వించడం ఎంత భయంకర పరిణామాలకు దారితీస్తుందో తొలిసారిగా తెలుసుకుని సిగ్గుపడుతున్నాను. మరో విషయం ఇందులో మీ అమ్మగారి పాత్ర చాలా ఉండిఉంటుందని నానమ్మకం. తరువాత... మంచిమనసున్నాసరే మీరులేని టైములో వచ్చి(కాకతాళీయమే అయినాగానీ)మీ భార్యతో కబుర్లుచెప్పి ... ఆమె కాపురం చెడగొట్టినందుకు శిక్షార్హుణ్ణి నేనుగానీ ... ఆమెకాదు. కావాలంటే నన్ను తిట్టండి! కొట్టండి! చంపండి! ఆమె సుగుణేకాదు సుశీల కూడాను! నామాటలమీద నమ్మకం లేకపోతే నాభార్య నడగండి. ఆమె రెండ్రోజుల క్రితమే బిడ్డనెత్తుకు వచ్చింది. ఆబిడ్డ గొంతుకమీద కాలుపెట్టి నొక్కుతూ మరీ అడగండి! అలాంటి ఇరకాట పరిస్థితిలో గూడా నాభార్య మాయిరువురికీ (అంటే సుగుణకూ నాకు) సంబంధముందీ అంటే మీ ఎదురుగా కత్తితో పొడుచుకుని చస్తాను. విజ్ఞాలు ఇంతకన్నా మీకేమని వ్రాయను ?

ఇట్లు దౌర్భాగ్యుడు
మాధవరావ్ !

ఆ ఉత్తరం రఘులో ఎంతో సంచలనం కలిగించింది. మానసిక సంఘర్షణతో నలిగిపోయాడతను. వస్తుతః రఘుకు సుగుణమీద అనురాగమేగానీ అనుమానం లేదు. కానీ తల్లిమాట జవదాటలేని తన బలహీనత వల్ల... “కళ్లెదుట కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న నిజాన్ని కల్ల అని ఎలా అంటావ్?”అన్నట్లుగా నిలవేయటం వల్ల ఆవేశంలో ఉద్రేకంలో యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి భార్యను దారుణంగా యింట్లోనుంచి వెళ్లగొట్టేశాడు. అయితే దాని ఫలితం అనుభవించక తప్పలేదతనికి. అనుక్షణం భార్య తియ్యటి మాటలు ... చిలిపి కవ్వింపులు ఆమెతో గడిపిన మధురక్షణాలు గుర్తొచ్చి మనసును కలచివేయసాగినయ్.

మాధవరావును కలుసుకొని...“తన భార్య సుగుణ అక్షరాలా సుగుణే!” అని పదే పదే చెప్పించుకొని వీనులారా విని సంతోషంతో గంతులెయ్యాలనిపించింది. అతనితో పాటు అతనింటికి వెళ్లి ... అతని భార్య నోటి ద్వారా ... “సుగుణ నిజంగా సౌశీల్యవతి !” అని విని సంతృప్తిగా నిట్టూర్చి ... ఎలుగెత్తి అరవాలనిపించింది — “నాభార్య నిర్దోషి నాభార్య నిర్దోషి” అని ఎప్పుడెప్పుడు సాయంత్రమవుతుందా ? అన్న తహ తహతో గడిపాడు రఘు ! బయట పడగానే... స్కూటరును ఆఘమేఘాల మీద శాంతి మెడికల్ షాపుకు పోనిచ్చాడు — ఇదివరకు సుగుణ చెప్పిన అడ్రసు ప్రకారం. ‘తొందర కాలస్యం మొగుడనే’ సామెతను ఋజువుచేస్తూ ... మాధవరావా షాపులో లేడు ! షాపులో ఉన్న కుర్రవాడి ద్వారా అతని ఇంటి అడ్రసు తెలుసుకుని ... రివ్వున వాలాడక్కడ ! మాధవరావు నేమ్‌బోర్డు చూసి తృప్తిగా నిట్టూర్చి ... స్కూటరును రోడ్డు పక్కగా పార్కుచేసి లాక్‌చేసి గేటు తీసుకుని లోనికడుగు పెట్టాడు రఘు. మాధవరావు ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. తలుపు తట్టాలా ! వద్దా ! అన్న సంశయంతో సతమత మవుతున్న రఘును లోపల్నుంచి వినిపిస్తున్న మాటలు చెయ్యి పట్టుకుని ఆపాయి ! చెవులు రిక్కించి ఉత్కంఠంతో ఆమాటలు వినసాగాడు.

“ఏమండీ ! ఏమండీ ! ఇవ్వాళ మీ పుట్టిన రోజుగదా ! ఎంతో సంతోషంగా ఉండవలసిన సమయంలో మీ రేదో వేదనతో కుమిలి పోతుంటే నాకెలా ఉంటుంది చెప్పండి ? ఇంతకీ...మీ మనసులోని బాధేమిటో నాకు చెప్పరూ ?” అది మాధవరావు భార్యగొంతని గ్రహించాడు రఘు.


“ఏం చెప్పమంటావ్ శాంతీ ! చెప్పినంత మాత్రాన ఏమవుతుంది ? చీకట్లు ముసిరిన ఆమె జీవితంలో తిరిగి వెన్నెల విరుస్తుందా?” రుద్ధకంఠంతో అంటున్నాడు మాధవరావు.

“ఏదీ...! సుగుణ విషయమేనా మీరు మాట్లాడేది ?”

“అవును శాంతీ ! ఒక్కసారి బాగా జ్ఞాపకం తెచ్చుకో. మనం హైదరాబాదులో ఉండేటప్పుడు నాప్రతి పుట్టినరోజు పండుగకు సుగుణకు ఆడపడుచు కానుకగా ఓ చీర పెడుతుండేదానివి గుర్తుందా ?”

“అవును”

“కిందటిసారి వాళ్ల యింటికి వెళ్లినపుడు



కను విప్పు

సుగుణ అదోలా విచారంగా ఉన్నట్టు కనుపించింది. ఆమెను నవ్వించి మానసికమైన దిగులు పోగొట్టాలనే దృష్టితో ఎన్నో హాస్య ప్రసంగాలు చేశాను. ఆమెను పకపకా నవ్వించ గలిగాను. ఆసందర్భంలోనే అంది సుగుణ— "ఇదిగో మాధవరావన్నయ్యగారూ! మీ జోకు లన్నింటికి తెగనవ్వేస్తున్నందుకు మంచి బహుమతివ్వాలి మీరు. తెలిసిందా?" అని—

"అలాగే తప్పకుండా! ఏం కావాలో చెప్పమ్మా! అన్నాను నేను. ఇంకా ఏదో ఎందుకు ? మీ పుట్టినరోజు వస్తోందిగదా త్వరలో! మీ యింటికి వస్తాను నేను. మామూలుగా వదినను ఓ మాంచి చీర సెలక్టుచేసి రడీగా ఉంచమని చెప్పండి! అంది. కానీ ఇప్పుడేం జరిగిందో చూశావుగదా శాంతీ ?! మనింటికి తీసుకొచ్చి చీరపెట్టి పంపాల్సిన సుగుణను నాకారణంగా భర్తచేత వెళ్లగొట్టించాను శాంతీ...! సుగుణ కాపురంలో నిప్పులు పోశాను !!" పూడుకు పోతోంది మాధవరావు గొంతు.

"అలా బాధపడకండి ! నిజం నిప్పులాంటిది! ఇవ్వాళ కాకపోయినా రేపయినా తప్పక బయట పడుతుంది. కలుపుగోలుతనంతో ఆమెతో హాస్యంగా మాట్లాడటం మినహా మీరేతప్పు చేయలేదని మీ మనసుకు తెలుసు. మీ మనసు తెలిసిన భార్యగా నాకు తెలుసు. ఏదో ఒకనాడు తను తొందరపాటుతో చేసిన తప్పును తెలుసుకుంటాడు సుగుణ భర్త. ఆమెను మళ్లీ తిరిగి ఏలుకుంటాడని నా గట్టినమ్మకం !" అతన్ని ఓదారుస్తోందామె.

* * *

ఆ మాటలు వింటున్న రఘు—ఇక నిలవ లేక పోయాడక్కడ. అప్రయత్నంగా అతని కళ్లు పశ్చాత్తాపంతో వర్షించాయి. హాండ్ కర్చిఫ్‌తో కళ్లద్దుకుని యాంత్రికంగా అడుగులువేస్తూ వచ్చి స్కూటర్‌ను స్టార్ట్ చేశాడు. గమ్యంలేని బాటసారిలా...రోడ్లన్నీ తెగ తిరిగాడు. అతని మనసంతా అశాంతిగా గజిబిజిగా వుంది. "అన్యాయంగా నన్నొదిలేశారని ఇప్పటికయినా తెలిసిందా మీకు?" అని సుగుణ పదేపదే దీనంగా ప్రశ్నిస్తున్నట్లనిపించింది. బరువెక్కిన హృదయంతో రాత్రి ఎనిమిదింటికి ఇంటికి చేరుకున్నాడు రఘు. అన్నందగ్గర కూర్చున్నాడన్న మాటేగానీ అతని మనసు మనసులోలేదు. అన్నీ సుగుణ మీది ఆలోచనలే! "ఏం రఘూ! అదోలా వున్నావేమిటి? వంటల్లో బాగుండలేదా?" విశాలక్షమ్మ ఆత్రుతగా అడిగింది.

ఏంలేదు బాగానే ఉందంటూ దాట వేశాడు రఘు. కాని విశాలాక్షమ్మ ఊరుకోలేదు. "నాకు తెలుసురా! నీ మనసు సుగుణ గురించే ఆలోచిస్తోంది! తప్పుచేసినా...దాని మీద నీకింకా ప్రేమ పోయినట్టు లేదు! అంతా ఖర్మ!" అంటూ వాపోయింది రఘు చెవుల్లో ఏదో సముద్రఘోష! మాధవరావు యింట్లో తను విన్నదేమిటి? ఇక్కడ అమ్మ అంటున్నదేమిటి? పిచ్చెక్కినట్లయింది రఘుకు! చెయ్యి కడుక్కుంటూనే వెళ్లి మంచంమీద పడ్డాడు. ఆ రోజునుంచీ రఘు జీవితంలో మార్పు వచ్చింది. ప్రతి విషయంలో అనాసక్తి ఏర్పడింది. తిండి తిప్పలు సరిగా పట్టించుకోవటంలేదు. నీరసించి పోయాడు. గడ్డం బాగా పెరిగి రోగిలా తయారయ్యాడు. దుస్తులు విషయంలో శ్రద్ధ చూపడం మానివేశాడు. కాలేజీకో పదిహేను రోజులు లీవు అప్లయి చేశాడు. కొడుకు పరిస్థితిచూసి తల్లడిల్లిపోయింది విశాలక్షమ్మ. "వీడిలా తయారవ్వటానికి సుగుణ లేకపోవటమేగదా కారణం!" అని గుర్తొచ్చి మరీ బెంబేలు పడిపోయింది. సుగుణ విషయంలో ఓ పట్టాన మనసు సమాధాన పడటం లేదు. అలాఅని... సుగుణ తప్పుచేసిందని ఖచ్చితంగా నిర్ణయించలేక పోతోంది. నిజానికి తను కళ్ళారా చూడలేదు గదా! కేవలం ఊహించుకోవటమే తప్ప... "అమ్మా! నిజం చెప్పమ్మా! సుగుణ మాధవరావుతో కలిసి నీచంగా ప్రవర్తించటం నువ్వు స్వయంగా చూసిన తర్వాతనే సుగుణ మీద ఆ నిర్ణయాని కొచ్చావా ?" అని రఘు నిలదీసి అడుగుతుంటే ఏం సమాధానం చెప్పాలో తెలియటం లేదామెకు. "నీకోడలు అగ్నిహోత్రం లాంటి పవిత్రమైన మనిషి ! దారుణంగా దాని కాపురంలో నిప్పులు పోశావు ! ఇప్పటి కయినా మించిపోయింది లేదు. సుగుణను వెంటనే తిరిగి తెచ్చుకో. మళ్లీ యిల్లు కలకలలాడుతుందని" ఇరుగు పొరుగు అమ్మలక్కలు తన్ను దుయ్యబడుతూ సలహాలిస్తుంటే... ఏంచెయ్యాలో తోచటం లేదామెకు!

* * *

ఇలా ఉండగా రఘు ఓ రెండు రోజులు తీవ్రంగా జ్వరపడ్డాడు మూసిన కన్ను తెరచిన పాపానపోలేదు డాక్టరు చెప్పిన ప్రకారం టైముకు మందులు.. గ్లూకోజునీళ్ళు...వగైరాలు ఇస్తున్నప్పుడు రఘు రూపం పరిశీలనగా చూసిమొదలునరికిన చెట్టులా అయిపోయింది విశాలాక్షమ్మ. రఘు ముఖంలో ఎక్కడా కళాకాంతులు లేవు! ఇదివరకటి అందమైన ముఖబింబం ఇప్పుడు నీరసానికి దైన్యానికి ప్రతిబింబంలా ఉంది! "ఇలా కొన్ని రోజులు పోతే!" గడగడ వణికిపోయింది విశాలాక్షమ్మ "అమ్మో...! ఇంకేమైనా ఉందా.. ?!"

హఠాత్తుగా భర్త గుర్తుకొచ్చాడు విశాలాక్షమ్మకు. గోడకున్న ఆయన ఫోటో వైపదోలా చూసి నిట్టూర్చింది. తల్లి దుర్బోధ విని ... భార్యను అలక్ష్యంచేసి ... తాగుడు పేకాట...స్త్రీ వ్యసనాల పాలబడి... అధోపతనమయి పోయాడు తన భర్త! అలాగే తనూ ... కోడలి మీద దుర్బోధ చేసి తన కొడుకు పతనానికి కారణ మవుతోందా? ఏమో...! రేపు రఘు మాత్రం అలా తయారవ్వడని ఏమిటి నమ్మకం? లోకంలో ఎంత మందిని అలా చూట్టంలేదూ? ఊహు! వీల్లేదు...అలా జరగటానికి ఎన్నటికీ వీల్లేదు! కారుచీకటిలాంటి తన జీవితంలో మిగిలిన ఆశాకిరణం రఘు ఒక్కడే! అతని జీవితం పతన మవటం తన కంఠంలో ప్రాణముండగా జరగని పని! "కావలిస్తే ... కావలిస్తే...!" ఏదో నిర్ణయాని కొచ్చినట్లుగా...అక్కడున్న కుర్చీలో కూలబడింది విశాలాక్షమ్మ.

నాలుగయిదు రోజులకల్లా ఓ మాదిరి స్వస్థత చిక్కింది రఘుకు. "కళ్ళలో వత్తులేసుకుని అన్ని పనులు మీ అమ్మగారే చేశారు బాబుగారూ! ఆమె సేసిన సేవవల్లే మీకు జొరం తొరగా తగ్గిపోనాది. సూడండామె ముఖమంతా ఎలా పీక్కుపోనాదో...!" అంది రాజమ్మ. తల్లివైపు ప్రేమగా చూశాడు రఘు! అంతలో అతనికేదో గుర్తొచ్చినట్లు ముఖం మ్లానమయింది. నూతిలోనుంచి మాట్లాడుతున్నట్లుగా అన్నాడు.

"మీ కోడలుంటే...నీకీ తిప్పలన్నీ తప్పేవిగా అమ్మా!"

విశాలాక్షమ్మ వెన్నుమీద ఎవరో చరిచినట్లయింది. ఆమెకు అంతర్వాణి ప్రబోధం చేసినట్లయింది. నిద్రనుంచి మేల్కొన్నట్లుగా...

"బాబూ! ఒక చిన్నమాట" అంది. ఆ గొంతులో పశ్చాత్తాపం తాండవిస్తోంది.

"ఏమిటమ్మా?"

"కోడలును వెంటనే పంపమని మీ మామ గారికి ఉత్తరం రాయి"

"అమ్మా!" మంచంమీద నుంచి అయిదడుగులు ఎగిరిపడినంత సంతోషంగా అరిచాడు రఘు! అతని మనసు నిండా చల్లని ...తెల్లని ... వెన్నెల పరచుకున్నట్లయింది, అయినా వెంటనే బయటపడ దలుచుకోలేదతను.

"తప్పమ్మా! తప్పు! తల్లిగా నువ్వలాటి చెడు సలహాలివ్వరాదు! నీ కోడలు కులట! పతిత! ఆ విషయం నీకు నిర్ధారణగా తెలుసు!"

"బాబూ! చచ్చినపాము నెందుకింకా చంపుతావు!"

"అయితే .. !"


"అవును బాబూ! రఘూ! ఆమె చేసిందన్నది నిజం కాదు! దాన్ని నేనే తొందరలో అపార్థం చేసుకున్నా వెంటనే కోడలును తీసుకురమ్మని మీ అత్త మామలకు ఉత్తరం రాయి!"

"ఉత్తరమేమిటమ్మా పెళ్ళిగ్రాం ఇస్తాను!" గాలిలో తేలిపోతున్నంత ఉత్సాహంతో విశాలాక్షమ్మ వద్దంటున్నా వినకుండా స్కూటరేసుకు పోయాడు రఘు పోస్టాఫీసుకు.

"అమ్మయ్య!" అనుకొని హాయిగా నిట్టూర్చింది విశాలాక్షమ్మ. కానీ అంతలోనే ఆమెలో ఏదో భావసంఘర్షణ! ఆ ఆలోచనల ధాటికామె ఆగలేకపోయింది పెనుగాలికి చిగురుటాకులా అల్లాడిపోయిం దామె మనస్సు.

* * *

అల్లుడి దగ్గరనుంచి వచ్చిన పెళ్ళిగ్రాం అందుకొని చూసిన పద్మనాభయ్యగారు పరమానందభరితులయ్యారు. "మళ్ళీ తనజీవితం చిగురించబోతోందన్నమాట!" అని తలచుకొని ఆనందంతో పొంగిపోయింది సుగుణ. అవమానించబడిందన్న ఆవేశంలో అత్తింటి నుంచి పౌరుషంగా వచ్చేసిందేగానీ...రఘు అంటే సుగుణ కపారమైన ప్రేమానురాగాలున్నాయి. అవునుమరి! అంత తేలిగ్గా వదులుకునేదయితే...పవిత్రమైన వివాహ బంధానికర్థమేముంది?" ఇన్నాళ్ళకాయన తన నిర్దోషిత్వాన్ని తెలుసుకున్నారన్నమాట! అదేచాలు" అనుకొంది సుగుణ. సుగుణ తల్లి గూడా సంతోషించినా...రాక్షసిలాంటి వియ్యపురాలి



ఈ ఫోటోలో పాపలిద్దరూ పొట్టదాకా కలిసిపోయి పుట్టారు. (3-1-75 ఆంధ్ర సచిత్రవారపత్రికలో) 13 మాసాల వయస్సులో వీరిని శస్త్రచికిత్స ద్వారా వేరు చేసినప్పుడు వీరి బొమ్మలు వేశాము. ఇప్పుడు యీ అమ్మాయిల వయసు 2½ సంవత్సరాలు. పేర్లు : క్లారా, ఆల్టాగ్రాడిగ్స్ డొమినికన్ రిపబ్లిక్కు చెందిన వీరికి జీవనాన్ని ప్రసాదించింది ఫిలడేల్ఫియా (పెన్సిల్వేనియా) ఆసుపత్రి.

బది అంత తేలిగ్గా నమ్మకం కుదరటంలేదు మెకు "ఇదేం ఎత్తుగడో? మళ్ళీ తన కూతు రెక్కడ రాచిరంపాన పెడుతుందో" అని ఆమె భయం! అందుకనే అందామె—పద్మనాభయ్యగారితో "ఏదేమైనాగానీ...మనం కూడా వెళ్ళి...అక్కడ ఓ పది రోజులుండి... అమ్మాయికి ధైర్యం చెపితేనే మంచిది! లేకపోతే...ఆ అత్తముండ మనమ్మాయిని సరిగ్గా చూస్తుందో చూడదో మళ్ళీ...!" అని ఒప్పించింది. "కాపారన్నా కూతురు సుఖపడేట్టు చూడటం తన కర్తవ్యం!" అనుకున్న పద్మనాభయ్యగారు "సరే! అలాగే చేద్దాం!" అన్నారు.

సూర్యోదయమే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు పద్మనాభయ్య దంపతులు సుగుణను తీసుకొని. గుంటూరు చేరేసరికి మిట్టమధ్యాహ్నం దాటిపోయింది. ఈ సమయంలో వియ్యాలవారికి శ్రమ కలిగించటం బాగుండదని హోటల్లో భోంచేసి...ఆటో రిక్షాలో ఎక్కి బ్రాడీపేటలోని విశాలాక్షమ్మ ఇంటి దగ్గర దిగారు.

* * *

అర్ధమాసులకు...తన ప్రియసఖి సుగుణకు— రఘు ఎదురెళ్ళి స్వాగతం పలికాడు. కొంచెం నీరసంగా ఉన్నా.. నున్నగా షేవ్ చేసుకుని...మంచి బట్టలు వేసుకుని...మనసులో ఉరకలువేసే ఉత్సాహంతో...నీట్‌గా ట్రిమ్‌గా ఉన్నాడు రఘు.

"రండి! రండి!" అంటూ సాదరంగా గౌరవ పూర్వకంగా ఆహ్వానించాడు. రాజమ్మ, ఆదెయ్యలు కాళ్ళు కడుక్కోవటానికి నీళ్ళివ్వటం తుండందించటం లాంటి మర్యాదలు చేశారు. అందరూ వరండాలో వేసిఉన్న కుర్చీల్లో సుఖాసీనులయ్యారు. ఎదురుబదురుగా పట్టిన మబ్బులన్నీ విడిపోయిన ఆకాశం నిర్మలంగా ఉంది. సూర్యుడు ప్రకాశవంతంగా వెలుగుతున్నాడు. ఇంటి ముందు రోడ్డుమీద అప్పుడప్పుడు ఆటోలు, రిక్షాలు తిరుగుతున్నాయి. రాజమ్మ, ఆదెయ్యలు కాఫీ టిఫిన్ల ఏర్పాట్లకు లోనికెళ్ళిపోయారు.

సుగుణను చూసిన ఆనందాన్ని పట్టలేని రఘు—తన సంస్కారాన్ని గుర్తు తెచ్చుకుని "నన్ను క్షమించు సుగుణా! జరిగిపోయింది పీడకలలా మరచిపో ... నీ జీవితాన్ని స్వర్గ తుల్యం చేస్తాను!" అన్నాడు.

కనువిప్పు

"మీరు నన్ను క్షమించాలి చూపరులకపోహ కలిగేలా మాధవరావుతో ప్రవర్తిస్తున్నాననే విషయాన్ని మరచిపోయినందుకు!" నొచ్చుకుంటూ అన్నది సుగుణ.

"మనలో మనకు క్షమాపణ లేముందిలే అల్లుడూ! ఇకనుంచి హాయిగా ఉండండి మీరిద్దరూ! పెద్దవాళ్ళం మాకంత కన్నా కావలసిందేముంది?" అన్నారు పద్మనాభయ్య గారు చిరునవ్వుతో.

"అన్నట్లు అత్తయ్యేరీ? కనుపించరే!" అంటూ లేచి లోనికెళ్ళింది సుగుణ "మేమూ అదే అనుకుంటున్నాం!" అన్నారు పద్మనాభయ్యగారు భార్యను కూడా కలుపుకొని.

అత్తయ్య కోసమని గదిలోకి వెళ్ళిన సుగుణకు టేబిలుమీద మడత పెట్టిన కాగితమొకటి కనిపించింది. వణికే చేతుల్తో దాన్నందుకుని ఆత్రంగా చదవసాగింది.

కూల్ డ్రింకులు

మాంగోపంచ్

కావలసిన వస్తువు:— మామిడిపళ్ళు 2, యాలకులు 6, పంచదార అరకప్పు, పాలు 1 కప్పు, నీళ్ళు అరకప్పు.

చేసేవిధానం:— మామిడిపళ్ళ రసం తీయాలి. పంచదారా, నీళ్ళా, యాలకు పొడివేసి బాగా కలియబెట్టి వడకట్టాలి వడగట్టిన రసానికి పాలుచేరిస్తే 'మాంగో పంచ్' తయారవుతుంది. దీంట్లో ఐసు వేసుకుని తాగితే ఎంతో రుచిగా ఉంటుంది.

లెమనేడ్

కావలసిన వస్తువులు— నిమ్మపళ్ళు 6, పంచదార 1 కప్పు, నీళ్ళు 4 కప్పులు, లెమన్ ఎస్సెన్సు 2 చుక్కలు, నారింజ కాయ 1.

చేసేవిధానం:— పంచదార నీళ్ళలోవేసి పొయ్యిమీద పెట్టి పాకం తియ్యాలి. లేత పాకం వచ్చాక అందులో నిమ్మరసం వేస్తూ బాగా కలియబెడుతూ కొద్దిగా మరగనివ్వాలి తర్వాత ఎస్సెన్స్ వేయాలి. ఒక గ్లాసుడు చల్లని నీళ్ళలోగాని, ఐస్‌లోగాని ఇది కలిపి నారింజ తొనలువేస్తే త్రాగటానికి మరింత రుచిగా ఉంటుంది.

—ముద్దా సరస్వతి, కాకినాడ.

కోడలు సుగుణకు!

నీ సుఖ జీవితంమీద అసూయతో నీ మీద లేనిపోని అపోహ కల్పించుకుని నిందవేసి తన్ని తగిలేయించాను. నా యీ పాపానికి నిష్కృతి లేదు, "తిరిగి తీసుకొచ్చుకో నా కోడలును"—అని రఘును ఆదేశించినప్పటికీ నిన్నూ మీ వాళ్ళను చూట్టానికి నా ముఖం చెల్లటంలేదు! అందుకని నేను ఈ లోకం నుంచే నిష్క్రమించ దలచుకున్నాను.

ఇకనుంచీ మీ భార్యాభర్తల జీవితం మూడు పువ్వులూ ఆరు కాయలుగా విలసిల్లాలని సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనసారా ఆశీర్వదిస్తున్నాను. పెద్దదాన్నయినా నన్ను క్షమించమని అర్థిస్తున్నాను. మీ అత్తయ్య కరెంటుషాక్‌కి చచ్చిపోయిందని లోకం అనుకుంటుంది. అలాగే అనుకోనివ్వు లేదా అంత ఒట్టు.

నీ అత్త
విశాలాక్షమ్మ.

సుగుణ ఉత్తరం చదవటం పూర్తిచేసిన కొన్ని క్షణాలకు మరో గదిలోనుంచి కెవ్వున కేక వినిపించింది. వరండాలోనుంచి రఘు, పద్మనాభయ్యగారు ఆయన భార్య పక్క గదిలోనుంచి సుగుణా వంటింట్లోంచి రాజమ్మ ఆదెయ్యలు కంగారుగా పరుగెత్తుకుంటూ వచ్చారు— కేక వినిపించిన చోటుకు. గోడమీద వేలాడుతున్న రఘు తండ్రిఫోటో పక్కన ఉన్న స్విచ్ బోర్డు కింద నేలమీద పడిఉంది విశాలాక్షమ్మ! ప్లాస్టిక్ కవరు విరిగిపోయిన స్విచ్చి విస్తృతంగా వెక్కిరిస్తోంది. జరిగిందేమిటో అందరికీ తెలిసిపోయింది. విశాలాక్షమ్మ ఎలక్ట్రిక్ షాక్ కావాలని పెట్టుకుందన్నమాట?

అందరి గుండెలూ దడదడ కొట్టుకుంటున్నాయి. విశాలాక్షమ్మను—అందరూ తలా ఒక చెయ్యిపట్టి మంచం మీదకు చేర్చారు. "నాడిచూడండి బాబూ?" అన్నాడాదెయ్య. "కాదు! వెంటనే వెళ్ళి డాక్టరును పిలుచుకురా!" అంటూ ఆదేశించాడు రఘు. పదినిముషాల్లో డాక్టరు వచ్చి విషయం తెలుసుకుని విశాలాక్షమ్మను పరిశీలించాడు. ఓ ఇంజక్షనిచ్చాడు. అందరివైపదోలా చూశాడాయన. "ఏమిటి డాక్టర్ ఏమయింది? ఎలక్ట్రిక్ షాక్ బాగా తగిలిందా? ఎలా ఉందామె పరిస్థితి?" అందరి మనసులూ ఆందోళనగా ప్రశ్నిస్తున్నాయి. డాక్టర్

మెడిమిక్స్ బహుమతి ప్రణాళిక

రు. 1,00,000

రు. ఒక లక్ష విలువగల ఇంటి పరికరాలు **ఉచితం**

LUNA MOTOR CYCLE . FRIDGE . ELECTRIC WASHING MACHINE . GODREJ ALMIRAH. ELECTRIC SUMEET MIXIE. TAPE RECORDER . GEYZER . ELECTRIC OVEN TRANSISTOR PRESSURE COOKER SEWING MACHINE CAMERA DINING TABLE WITH SUNMICA. BYCYCLE. DOUBLE KNIT PANT. FRYING PAN. BENARAS SILK SAREE . KANCHEEPURAM SILK SAREE . DUNLOP BED. TABLE FAN STEEL CHAIRS. SILVER KOLUSU . LADIES WRIST WATCH . EVER SILVER GLASSES Rs 100/-. ELECTRIC IRON . EVER SILVER PLATES . PEN SET . SUIT CASE. Rs 25/-. LADIES HAND BAG. MEDIMIX SOAP 1 DOZEN . Rs 10/-. 2 PAISE



మెడిమిక్స్ సబ్బుయొక్క అన్ని పైపొరలయందునూ బహుమతుల కూపన్లు గలవు. బహుమతి కూపన్లను సేకరించి మాకు పంపించి క్రింద పేర్కొనబడిన బహుమతులను పొందండి:-

35 వస్తువులకు సంబంధించిన 35 విధాల కూపన్లు గలవు.

నిర్దుష్టమైన ఒక బహుమతిని పొందడానికి అదే తెగకు చెందిన కూపన్లు ఎన్నింటిని పంపవలెనని మీ దగ్గరయుండు కూపనుపై ముద్రించబడియున్నది.

ఉదాహరణకు,.మీరు కొన్న మెడిమిక్స్ సబ్బు పైపొరయందు మీకు ఒక బైసికల్ కూపన్ లభించిన, ఆ బైసికల్ పొందుటకు మీరు ఎన్ని బైసికల్ కూపన్లు పంపవలెనన్న వివరం ఆ కూపన్‌పై ముద్రించబడియుంటుంది.

9 కూపన్లు సేకరించి పంపాలి అనుకొందాము. అప్పుడు మీరు పంపించు 9 కూపన్లూ బైసికల్ కూపన్లే అయి వుండాలి.

ఎన్ని వర్గాలకైననూ వేర్వేరుగా మీరు కూపన్లు పంపవచ్చు. కాని వేర్వేరు తెగకు చెందిన కూపన్లను మీరు ఎంత అధిక సంఖ్యయందు పంపిననూ మీరు బహుమతిని పొందలేరు.

బహుమతులను గెలుచుకున్నవారికి రిజిస్టర్ పోస్టు ద్వారా లేక నేరుగ కూపన్లు చేరిన 45 రోజులయందు బహుమతులు ఇవ్వబడును.

ఈ ప్రణాళిక 30, ఏప్రిల్ 1977 వరకు జారీయందుండును. ఈ ప్రణాళికకు సంబంధించిన అన్ని విషయములందును చోలయిల్ ఫార్మస్యూటికల్స్ వారిదే ఆఖరు నిర్ణయం.

CHOLAYIL PHARMACEUTICALS
1, Palayakara Street, Madras-600 023

చర్మ వ్యాధులకు
డాక్టర్లచే సిఫారసుచేయబడినది



మెడిమిక్స్ ఔషధ సబ్బు

- తామర
- తీట
- మంగలిగజ్జి
- దాకలిగజ్జి
- చెమటకాయలు
- మొటిమలు
- తెల్లపొడ
- నల్లపొడ

మెడిమిక్స్ విశిష్టమైన టాయిలెట్ సబ్బు చర్మమునకు అందమిచ్చి పోషించును.

తెల్లని, దృఢమైన పళ్ళకు ఎల్లప్పుడూ "మెడిమిక్స్" టూత్ పౌడర్ వాడండి.

ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు :
ప్రభాకర ఏజన్సీస్, బ్రాహ్మణ వీధి, విజయవాడ—520001. ఫోన్ : 74626

డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

డి. బి. — ఖమ్మం

నా స్నేహితునకి 16 సంవత్సరములు. అతనికి పుట్టుకనుండి ఉబ్బసము ఉన్నది. ఎన్ని వైద్యములు చేయించినా ఇంతవరకూ ఫలితము కన్పించలేదు. దీని నివారణకు మీ సలహా ఇవ్వవలసినదిగా కోరుతున్నాము.

"ఉబ్బసం" అనే రోగాన్ని ఆంగ్ల వైద్య శాస్త్రంలో "ఆస్తమా" అంటారు. శ్వాసకోశానికి గాలిని తీసుకొని వెళ్ళే గొట్టములలాటి శాఖలలోని, కండరములు, వాటి నరాలు ప్రేరేపింపబడటంవల్ల ముడుచుకొంటాయి. ఇలా అవగానే గాలిపీల్చటం, వదలటం కష్టమవుతుంది. ఈ లక్షణాన్నే "ఉబ్బసం" అని మనం వ్యవహరిస్తున్నాము.

అయితే ఈ రోగ కారకమైన నరాల ప్రేరేపణ, "అలర్జీ" (అంటే శరీరానికి పడని వాయువు, ఘన పదార్థాలేవైనా ఆ మనిషి వాడినప్పుడు అతని శరీరంలో వాటి నెదుర్కొనే శక్తి (ప్రేరేపణ) అనే దానిమీద ఆధారపడి ఉంటుంది. కాలక్రమేణా ఆ వస్తువుకి అతను అలవాటు పడటమో ! లేక ఈ ఉబ్బసంతో బాధపడటమో జరుగుతుంది.

ఏ పదార్థం వాడితే ఈ ఉబ్బసం మొదలవుతుందో ఓపికగా పరిశీలించి దానిని ఉపయోగించి, ఈ రోగ నిరోధకానికిగాను ఒక "వాక్సిన్" తయారుచేసి అతనికి ఇవ్వటం జరిగితే అతనిలో వెంటనే ఈ రోగకారకాన్ని నిరోధించే శక్తి ఏర్పడుతుంది. మందులవల్ల తాత్కాలికంగా ఉపశమనం మాత్రమే కలుగుతుంది.

జి. వి. ఎస్. — మంగళగిరి

నా కుమారుడి వయస్సు 16 సం.లు మాటలు పట్టి పట్టి వస్తాయి. ఇదివరలో మీరు స్పీచ్ థెరపిస్టులు ఎంగుళూరుల వున్నారని వ్రాశారు. అచ్చటగల సౌకర్యములు వారి సరైన చిరునామా తెల్పండి.

నేనేదో అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని ఈ శీర్షిక నిర్వహించటానికి అంగీకరించానని, ఇలావేసిన ప్రశ్నే తిరిగి వ్రాసినా కాలం వృధా చేయటం ఒకవిధంగా నన్ను కించపరుస్తున్నదని, మీకు మాత్రమేగాదు పాఠకులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ కుమారునికి, అతని రోగాన్నిబట్టి మన ప్రాంతానికి దగ్గరలో ఉన్న, అత్యధికంగా ప్రాముఖ్యంవహిస్తున్నసంస్థ పేరు వ్రాస్తే దానినిబట్టి "మీ ప్రయత్నాలు మీరే చేసుకోవాలిగాని, అక్కడి సౌకర్యాలేమిటి? సరిఅయిన చిరునామా వ్రాయండి" అంటే ఉదాహరణకు "మద్రాసు జనరల్ హాస్పిటల్ అంటే" ఎవరైనా దారిచూపుతారు కొన్ని రోజులుపోతే అక్కడి హోటళ్లలో రేట్లెంత అని వ్రాస్తారేమో అని భయంగా ఉంది.

కె. ఎమ్. ఆర్. — నెల్లూరు

మీరు ఒకసారి చెవుడు గురించి తెలుపుతూ మద్రాస్‌లో ఇద్దరు స్పెషలిస్టుల పేర్లు తెల్పారు. వారి సరియైన అడ్రస్ తెల్పవలసినదిగా కోరుతున్నాను.

దీని ముందు ప్రచురింపబడిన ఉత్తరానికి వ్రాసిన జవాబు కొంత మేరకు మీకు కూడా వర్తిస్తుంది. పైగా ఆంధ్రపత్రిక సంపాదకులు దాదాపు ప్రతివారం—'ఉత్తరాలు వ్రాసే ముందు మీ సందేహాలు ఇదివరకే తీరిపోయాయో లేదో అనేది పాతపత్రికలు తిరగవేసి (అంటే గత 2, 3 వారాలకి మాత్రమే కాదు) మరీ ప్రశ్నలు వ్రాయండి. అనే విజ్ఞప్తి చేయడం మీరు గమనించలేదేమో!

వారానికి వందలు వేల సంఖ్యలో ఉత్తరాలు నూటికి 50కి పైగా ఇదివరకు సమాధానం వ్రాసినవే అవటం జవాబు వ్రాయటానికి ఎన్నుకొనే విషయంలో నాకు చాలా ఇబ్బంది కలుగుతున్నదంటే నమ్మరేమో !

ఎస్. పి. డి. అవ్నగడ్డ

మా అబ్బాయికి 8 సం. లు రెసిడ్యువల్ పోలియో వలన ఎడమ కాలు తొడ సన్నముగా నున్నది. "టెండన్ ట్రాన్స్‌ఫర్ చేసి "డిఫార్మిటీ"ని తొలగించారు. అన్ని కదలికలు బాగానే వున్నవి. కాని కాలు సన్నముగాను , ఇంకా కొద్దిగ చచ్చుగాను వున్నది. తొడ లావు అగుటకు వీలు లేదా?

కొందరికి పోలియోవచ్చిన తర్వాత కాలు మడమ వద్ద ఉన్న కండరాలు సన్నబడి పోయి, ఆ కాలు రెండవదానికన్నా చిన్నదిగా అవటం వైద్య రీత్యా "టెండన్ ట్రాన్స్‌ఫర్ మేషన్" చేయటంసహజం అయితే ఈ ఆపరేషన్ చేసినంత మాత్రాన ఇదివరకే జరిగిన మార్పులు వాటంతట అవే సర్దుకుపోవు! "ఫిజియో థెరపీ" అంటే ప్రతి కీలు కదిలే విధంగా ఎక్సర్‌సైజు (వ్యాయామం) చాలా అవసరం! ఎంత ఎక్కువ సేపు రోజులో బాధింపబడిన భాగాలను కదలిస్తూ ఉంటే అంతమంచిది. లావు అవటం అనేది మీ వ్యాయామ శక్తి సామర్థ్యాలను బట్టి ఉంటుంది. ●

కనువిప్పు

గంభీరంగా అన్నాడు. ఆయన మాటలువిని అందరికీ మతిపోయింది మొదట. కానీ ఫలితం విని అంతా సంతోషించారు.

"ఈమెకసలు ఎలక్ట్రిక్‌షాక్ తగలనేలేదు! మూతలేని స్విచ్‌మీద పొరపాటున చెయ్యి పెట్టి...ఎలక్ట్రిక్‌షాక్ తగిలిందనే భ్రమవల్ల మెంటల్ షాక్ తిని కేకవేసి స్పృహతప్పి పడిపోయింటుంది. మరో పదినిముషాల్లో... షి విల్ బి ఆల్ రైట్ ! సంతోషంగా ఉండండి!" అంటూ వెళ్ళిపోయాడు డాక్టర్.


డాక్టరన్నప్రకారమే స్పృహ వచ్చింది విశాలాక్షమ్మకు. రాజమ్మచేత వేడి కాఫీ తెప్పించి యిచ్చాడు రఘు. ఆమె తాగి అందరివైపు అమాయకంగా చూడసాగింది. "భగవంతుడు దయామయుడు! మళ్ళీ మిమ్మల్ని మాకు దక్కించాడు. ప్రస్తుతం మీకు విశ్రాంతి అవసరం. కాసేపు పడుకోండి! స్థిమితపడ్డాక మళ్ళీ వచ్చి మీతో మాట్లాడతాం!" అని విశాలాక్షమ్మతో చెప్పి "పదండ్రా!" అంటూ పురమాయించారు పద్మనాభయ్యగారు. ఆనందం నిండిన మనస్సులతో అందరూ నిష్క్రమించారు ఒక్కసుగుణతప్ప.

సుగుణవైపు చూస్తూ ఆశ్చర్యంగా అంది విశాలాక్షమ్మ.

"పాడుఘటాన్ని. చావు కూడా వద్దు పొమ్మంది" అని ఏడుస్తోంది విశాలాక్షమ్మ.

"ఛీ! అత్తయ్యా అలా అనకండి...నేను ఆ గదిలోకడుగు పెట్టేసరికి మీరు రాసిన ఉత్తరం కనపడింది. అది చదివి నిలువెల్లా వణికిపోయి...ఎందుకైనా మంచిదని ముందు మెయిన్ తీసేశాను. ఇలా మెయిన్ తీస్తున్నాను అలా మీ కేక వినిపించింది...డాక్టరు చెప్పినట్లుగా మీకు తగిలింది మెంటల్ షాక్ మాత్రమే! అయినా ... ఎంతపని చేశారత్తయ్యా? సమయానికి మీరు రాసిన ఉత్తరం నాకంట పడబట్టిగానీ ... లేకపోతే ఎంత ఘోరం జరిగిపోయి ఉండేది? మీ చల్లని మనసే నా కాపురానికి శ్రీరామరక్ష! ఆశీర్వదించండత్తయ్యా!" అంటూ పాదాభివందనం చేయబోయింది సుగుణ.

విశాలాక్షమ్మ వారిస్తూ...సుగుణను దగ్గరకు తీసుకుని...ప్రేమగా...వాత్సల్యంగా...హృదయానికత్తుకుంది... "సుగుణా! నువ్వు పేరుకు తగ్గ ఉత్తమురాలివి. ఇవాళ్టినుంచీ నిన్ను కోడలుగా కాదు స్నేహితురాలుగా చూసుకుంటాను." అంటూ పశ్చాత్తాపంతో పునీతమైన అత్తగారి కౌగిలిలో ఇమిడిపోయిన సుగుణ కళ్ళల్లో ఆనందబాష్పాలు నిలిచాయి. ఎలక్ట్రిక్ షాక్ విషయం అత్తా కోడళ్ల గుండెల్లోనే రహస్యంగా వుండిపోయింది. (అయిపోయింది) ●



వడగాడ్పుల వేడిమి నుంచి ఉపశమనం కలిగించాలా?

ఒకసారి రుచి చూస్తే - మరిదేనిమీదకూ
మీ మనసు పోదు!

'సెవెన్ లింక్స్' కోసం అడిగి పొందండి
వేసవికాలపు తాజా మధురఫలాలతో
తయారు చేసిన చక్కని స్క్వాష్...
తాజాదనపు వైవిధ్యంకోసం త్రాగండి!

దాని రుచి సాటిలేనిది దాని రుచి మరపురానిది


ఈ క్రింది రకాలు లభిస్తాయి:
నోరూరించే లెమన్... పరుసం పరుగులు
తీయించే పైనాపిల్... నాణ్యమైన ఆరెంజ్...
మృదువైన మేంగో... తీయని గ్రేప్ క్రష్...
'సెవెన్ లింక్స్' లో తయారవుతున్న
విశిష్ట ఉత్పత్తులు:
జామ్‌లు, ఊరగాయలు, స్క్వాష్‌లు,
క్రష్‌లు... పానీయాలు...



తిరుమల - తిరుపతిలో చల్లదనం కోసం వెన్వెంటనే
త్రాగడానికి వీలైన మేంగో, గ్రేప్, పైనాపిల్ పానీయాలు...

7 Links సూపర్ ఇండస్ట్రీస్
పి. బి. నెం. 16. ఇండస్ట్రియల్ ఎస్టేట్ తిరుపతి – 517 501

KIRON



అసలే సెంటిమెంటు

— చందుసోంబాబు

గుండె ఆగిపోయినంత పనయింది బసవరాజుకి

అడుగులు ముందుకు పళ్లేదు. జేబులు ఓసారి తడివి చూసుకున్నాడు

జేబులో వేసుకొన్న కొత్త రూపాయి బిళ్ల లేదు. ఆశగా అగ్గిపుల్ల గీసి కింద వెతికాడు దొరకలేదు.

"నో! అదలా పోడానికి వీల్లేదు. దాన్ని వెదికి తీరాలి దానికోసం ఎంత ఖర్చైనా పర్లేదు" అనుకొన్నాడు

చేతి గడియారం వేసి చూసుకొన్నాడు. తొమ్మిదిన్నరయింది

బసవరాజుండేది సరూర్ నగర్లో. ఆఖరి బస్సు పదిన్నరకుంది. సిటీకి సరూర్‌నగర్ దూరం కావటంచేత నారాయణగూడాలో ఓ గది అద్దెకులిసుకున్నాడు బసవరాజు రచయిత. అంతేకాకుండా ఈ మధ్యనే వృత్తిలో అడుగు పెట్టిన చిన్న ప్లీడరు కూడాను. అంచేత కదలు రాసుకోడానికి గానీ. ఇతరత్రా జనాన్ని కలుసుకునే సౌకర్యార్థమేగానీ, ఓ అద్దె గది తీసుకోడం జరిగింది. రాత్రిపూట అద్దె గదిలో ఒంటరిగా పడుకోవడానికి అతనికి భయం కావడంచేత సరూర్‌నగర్లో అన్న గారింటి కెళ్లడం అలవాటు.

ఎనిమిదిగంటలవరకు అద్దె గదిలోనే కాట్ పైన పడి దొర్లాడు. ఎనిమిది ప్రాంతంలో మిత్రుడు సత్యంతో పాటుగా బయట కొచ్చాడు. బహుశా రూంలో పడిపోయుండాలి. వెనక్కివెళ్లి రూంలో చూడాలి. ఏమో? ఒకవేళ రోడ్డుమీద పడిపోయిందేమో? అది అర్స్టాల్ రూపాయి కాదు ప్రాణంకంటే ఎక్కువైంది.

లోచని పరిస్థితులో చిక్కుకున్నాడు బసవరాజు.

సత్యం తనూ కలసి చిక్కడపల్లిలో మధూ నివాస్‌లో కాఫీ త్రాగారు. ఒకవేళ అక్కడ పడిపోయిందేమో.

చిక్కడపల్లికి, కోటీకీ, బస్సులు ఎక్కువే వున్నాయి. వై. ఎం. సి ఏ. దగ్గర్నించి రిక్షా ఎక్కి, చిక్కడపల్లి చేరాడు హోటల్లో తనూ, సత్యం కూర్చున్న టేబిల్ దగ్గర వెదికేడు. బసవరాజు హడావుడినీ, ఖంగారునీ చూసి, బేరర్ అడిగాడు

"ఏం సార్? ఏం పోయింది?" అని.

బసవరాజు వాడి కేసి అనుమానంగా చూసేడు. చెబితే నవ్వుతాడేమో. అర్స్టాల్ ఓ రూపాయి కోసం తను తల్లకిందులై పోవటం వాడికి నవ్వుగానే వుంటుంది కాని ఆ రూపాయి కున్న విలువ వాడికేం తెలుసు?

వందకాదు వేయికాదు ఎంత ఖర్చైనా ఫర్లేదు. ఆ రూపాయి బిళ్ల దొరికితే అంతే చాలు. తనకి సర్వ్‌చేసిన బేరర్‌ని పక్కకి పిలిచి అడిగాడు.

"చూడు బ్రదర్! చెప్పేది విను నవ్వి తేలికగా కొట్టిపారేయకు ఇక్కడ ఓ కొత్త రూపాయి బిళ్లని పారేసుకొన్నాను నీకు దొరికితే ఇచ్చెయ్. కావాలంటే నీకు బహుమానంగా పదిరూపాయిలిస్తాను"

బసవరాజుని చూసి బేరర్‌కి నవ్వాలో ఏడ్వాలో తెలీలేదు రూపాయి కోసం పదిస్తానంటాడేమిటి వీడు పిచ్చివాడు కాదుగా అనే అనుమానంతో ఆ బేరర్ అడిగాడు.

"మీరు ఎర్రగడ్డ నించి వస్తున్నారా సార్?"

చాచిపెట్టి వాడి చెంపలు పగలకొట్టాలనిపిం ంది కానీ లేబర్‌తో పెద్ద పేచీ

''చూడు బేరర్ ! జోకులు తరవాతేద్దువుగానీ ఈ ప్రపంచాన్ని జయించి నా అరచేతుల్లో వుంచినా నా కవసరం లేదు నాకా రూపాయే కావాలంతే కావాలంటే పది గజాలకో కూలీని పెట్టి గాలిం చేస్తాను '' అని విసురుగా బయటికొచ్చాడు

బసవరాజులో టెన్షన్ భరించరానిదిగా వుంది అక్కడికి అద్దె గది దగ్గరే గబగబా వెళ్ళాడక్కడికి తాళం వేసివుంది సత్యం తాళం తీసుకున్నాడు సినిమాకి వెళ్ళొచ్చి పడుకుంటానన్నాడు కిటికీ తలుపులుకూడా మూసేశాడు సత్తిగాడు ఏ సినిమాకి పోయాడో తెలిసినా బావుండును దగ్గర్లో ఏడు సినిమా థియేటర్లున్నాయి ఏ సినిమాకి చచ్చాడో రాస్కెల్ వెధవ

కడుపులో ఓ పక్క ఆకలి మరోపక్క బస్సు బస్సవుతుందన్న బాధ అదీకాక చలికాలం చలి ంటిని తింటోంది పది దాటింది పోనీ యింటి కెళ్ళడం మానేసి హోటల్లో భోజనం చేసినా సుఖం లేదు సత్తిగాడొచ్చేదాకా రోడ్డుపైన లాటరీ పెట్టాలి అదీగాక వాడు దేన్నీ వెంటేసుకురాకుండా ఒంటరిగా వస్తాడన్న గ్యారంటీ లేదు పెళ్ళాం పుట్టింటి కెళ్తేచాలు తన నెత్తికెక్కి ప్రాణం తీస్తాడు వెధవ

బసవరాజుకో ఐడియా వచ్చింది

గబగబ హోటల్ సుధాలో జొరబడ్డాడు క్కడి కందుబాటులోనూ, దగ్గరలోనూ వున్న హోటల్ అదే అందులో ప్లేటుమీల్ సౌకర్యం ంది తనదసలే బక్కప్రాణం కావటంచేత అది ులు ఆ పూటకి తిండిపని పూర్తయిందనిపించు ని సుదర్శన్‌టాకీసులో తెలుగు సినిమా కెళ్ళాడు

సినిమా చూస్తున్నా బసవరాజు మనసు గాత్రం రూపాయిబిళ్ళమీదే వుంది సత్తిగాడు ాంకొస్తే రూపాయిబిళ్ళ వాడి కంట బడుతుంది దయం దాన్ని కాస్తా తాజ్‌లో మార్చేస్తాడు

అమ్మో ! అలా జరిగితే ఏమన్నా వుందా ?

తెరమీద ఏదో ఎడ్వర్టయిజ్‌మెంటులో ఓ మ్మాయి పళ్ళు బయటపెట్టి తెగనవ్వేస్తోంది అమ్మాయి బొమ్మని చూడగానే బసవరాజు కళ్ళ ుందు ఆ స్థానంలో 'చిన్నమ్మ' కనబడింది

కళ్ళు పెద్దవి చేసి చూశాడు సందేహం లేదు న్నమ్మ

చిన్నమ్మ బసవరాజుకి - దూరపు వరస ామయ్య కూతురు చిన్నమ్మంటే తనకి చచ్చేంత ఆ అమ్మాయంటే మరేదో 'ఇది' కూడా ంది కానీ అదేమిటో అర్థం కాకుండానే వుండి యిందతనికి

ఆ రోజు ఉదయం చిన్నమ్మ కాలేజీ కెళుతూ బడింది మొహంపైకి పడ్డ జుత్తుని ఎడం తో వెనక్కి తోసుకుంటుంటే చిన్నమ్మ నవ్వుతూ ంది

''ఏమిటేబాబు ! ఈమధ్య మరీ మొహం పెంచావ్'' అని

''అబ్బే ! రాసం అవసరం నిన్ను నేను రోజు చూస్తూనేవున్నాను'' అన్నాడు

''ప్చ్ ! పాపం ! చిన్న ప్లీడర్‌గారికి క్షవరం చేయించుకోడానికి డబ్బుల్లేవల్లే వుంది'' అన్నది బ్యాగ్‌ని భుజం మార్చుకొంటూ

''ఏయ్ కోతీ ! ఇన్‌సల్ట్ చేస్తున్నావ్ ? పరువు నష్టం దావా వేసి కోర్టు కెక్కించేస్తాను తెలుసా?''

చిన్నమ్మ గలగలమని నవ్వేసింది

''నాకేం ! భయమా ? అసలు విషయం చెబితే జడ్జిగారు కూడా ముందు నిన్ను చక్కగా క్షవరం చేయించుకొని మరీ కోర్టుకి రమ్మని ఆర్డరేస్తారు అప్పుడు అబ్బాయిగారి తిక్క వదిలిపోతుంది '

''నువ్వు రౌడీవైపోతున్నావ్ రేపు నీమొగుడి పోస్టులోకి ఎవడొస్తాడోగానీ రెండోరోజుకల్లా సన్యాసుల్లో కలసిపోతాడు ''

''నేను రౌడీనైపోయేది నీ చెవులు పిండడానికే ఫైలు పెండింగ్‌లో వుంది కనక ఆ పోస్టు సంగతేదో తర్వాత ఆలోచిద్దాం ఇకపోతే నువ్వో పని చెయ్యాలిప్పుడు '' అంది

''ఏమిటి ?''

''ఇప్పుడు నీకేం పనిలేదుగా ''

''కోర్టుకెళ్ళాలి !''

''కోయ్ కోత కాసేపు రోడ్డుమీద, కాలేజీ అమ్మాయిలకి నీ వేషం చూపించి, అలసిపోయి అద్దె గదికి పోయి పడుకుంటావ్ ''

''నా ఇష్టం అయినా అవన్నీ నీకనవసరం.''

''నాకేదీ అవసరంలేదు నువ్వు నాతోపాటే మా కాలేజికి రా అందమైన అమ్మాయిల్తో చందా లిప్పిస్తాను చక్కగా క్షవరం చేయించుకొందూ గాని ''

బసవరాజు చిన్నమ్మ కళ్లల్లోకి చూస్తూ అడిగాడు

''వాళ్లందరి సంగతి వదిలేసి పోనీ నువ్వెంతిస్తావో చెప్పు '' అని

''నేనా ?'' అంటూ బ్యాగ్‌లోంచి కొత్త రూపాయిబిళ్ళ తీసి చూస్తూవుంది

''రేపు క్షవరం చేయించుకోకుండా కనిపిస్తే ఆ పనేదో నేనూ మా తమ్ముడు కలసి చేసేస్తాం ''

''గుడ్ ! రేపు డిగ్రీ వచ్చేక ఉద్యోగం దొరక్కపోతే నువ్వూ, మీ తమ్ముడూ ఓ సెలూన్ పెట్టుకుందురుగాని'' అన్నాడు

''ఏడిసినట్టుంది జోకు వట్టి మాటలేనా, కాఫీ ఏమన్నా ఇప్పిస్తావా ?'' అంది

ఇద్దరూ తాజ్‌లోకి నడిచారు

బసవరాజు నవ్వుకొన్నాడు తెరమీద సినిమా టైటిల్స్ పడుతున్నాయి చిన్నమ్మ అచ్చు డింపుల్ కపాడియా లా వుంటుందనుకొన్నాడు అంతలోనే ఛీఛీ అలాకాదు డింపుల్‌కపాడియానే చిన్నమ్మలా వుంటుందనుకొన్నాడు

సినిమా అయిపోయింది

సత్తిగాడు కనబడ్డాడు ప్రాణం లేచివచ్చింది బసవరాజుకి కానీ అంతలోనే మళ్లీ వుత్సాహం పోయింది సత్తిగాడి పక్కన ఎవతో వుంది

సత్యం మెల్లగా చెప్పాడు

''చిన్న కేసులే పంపించేసొస్తా '' అని తాళం యిచ్చాడు

రూంలో అడుగు పెడుతూనే కెవ్వున అరవా లనుకున్నాడు బసవరాజు లైటు వెలుగులో కోట్ పైన మెరుస్తోంది రూపాయిబిళ్ళ

''అమ్మయ్య'' అనుకొని దాన్ని చేతుల్లోకి తీసుకొని ముద్దుపెట్టుకొని ఒంకీకున్న పాంటు జేబులో దాన్ని పడేశాడు ఆ రాత్రి కంటినిండా నిద్రపోయాడు -

ఉదయం డ్రెస్ చేసుకొంటుంటే సత్తిగా డన్నాడు

''ఒరే, తాజ్‌లో నాకు టిఫిన్ కాఫీ కొట్టించేసి ఫో ! మన దగ్గర వున్నదంతా రాత్రి అది పట్టుకుపోయింది ఆపైన ఓ రూపాయిచ్చెళ్ళు ఆఫీసుకు పోవాలి ''

''ఎవ్రా అది ?''

''కేసని చెప్పానుకదరా ! బి ఏ వెలగబెడు తుందిట హాస్టల్లో వుంటోంది ఆ యి నా

ప్రకృతి కాంత

తిలకించా నీ పృథ్వి
పులకించే నా హృది

చల్లగ మెల్లగ తాకే తెమ్మరులు
అల్లన మెల్లన ఊగే పూలతలు
ఎగిసిపడే సముద్రపు టలలు
విరిగిపడే శీతలశైల శిలలు

తిలకించాను ఈ పృథ్వి
పులకించేను నా హృది

చిరుగాలి వినిపించు సప్తస్వరాలు
కుసుమాలు వెదజల్లు నూత్న పరిమళాలు
తుళ్ళుతు సాగే జలపాత ధ్వనులు
మలుపులలో సాగే సెలయేటి గలగలలూ

తిలకించాను యీ పృథ్వి
పులకించేను నా హృది

కోటి వీణల కోయిల స్వరజతులు
నాట్యమయూరి లయవిన్యాస గతులు
హరివిల్లులోని రంగుల హేల
కనుపించని దేవుని లీల

అవధిలేని అనుభూతులెన్నో
కరిగించెను ఈ పృథ్వి నేడు

తిలకించాను ఈ పృథ్వి
పులకించేను నా హృది

టి వి ఎల్ హేమలతాదేవి

నీకెందుకురా వివరాలు. రాయికి ఆడదానికి తేడా తెలీని వెధవ్వి.'' అన్నాడు సత్యం.

"ఏడిశావ్‌గానీ పద.'' అన్నాడు ఒంకికున్న పాంటు, షర్ట్‌ని పాక్‌చేస్తూ.

ఇద్దరూ రోడ్డుమీద కొచ్చారు. 'సేవ్‌డే' డ్రైక్లీనర్స్ షాపులో షర్టు, పాంటు పడేసి మెల్లగా తాజ్‌కి వెళ్లారు.

కాఫీ టిఫెన్ పూర్తయ్యాయి.

ఉలిక్కిపడ్డాడు బసవరాజు.

రూపాయిబిళ్ళ ! ! !

జేబులో లేదు.

సత్యాన్ని గొంతుపిసికి చంపాలనిపించింది. వెధవ ! వాడివల్లే యిన్ని కష్టాలు తనకి.

రాత్రికి రాత్రి వాడే యిన్ని తిప్పలు పెట్టాడు. ఇప్పుడూ వాడివల్లే జరిగింది. బసవరాజు హడావుడిగా నడుస్తూంటే అర్థంకాక నోరెళ్లబెట్టాడు సత్యం. రాత్రి రూపాయిని ప్యాంటు జేబులో వేశాడు. ఆ పాంటుని డ్రైక్లీన్‌కి వేశాడు. గబగబ షాపు కెళ్లాడు బసవరాజు.

"సారీ సార్ ! వాష్‌కి పంపేశాను.'' అన్నాడు.

"అక్కడికెళ్లి చూసే అవకాశం లేదా ?'' నిరుత్సాహంగా అడిగాడు.

"అసలెందుకండి.''

"నీకు తెలీదుస్వామి నా బాధ. అందులో... అందులో...'',

"ఊఁ చెప్పండి అందులో ?''

"నా ప్రాణం వుందయ్యా బాబు. ఆ పాంటు నాకు అర్జంటుగా కావాలి''

"కష్టం సార్ సాయంత్రం వరకు మీ ప్రాణాన్ని నేను తెచ్చివ్వలేను'' అన్నాడు వాడు.

"నీకెంత కావాలంటే అంతిస్తాను. వాష్ చేసేదెక్కడో చెప్పు ఆటోలో వెళ్ళొద్దాం'' నీరసంగా అడిగాడు.

అది చిన్నమ్మ చేతో తనకిచ్చిన రూపాయి. తన కసలే సెంటిమెంట్సెక్కువ. ప్రతి వెధవతోటీ చెప్పాలంటే ప్రాణం పోతోంది.

చిన్నమ్మ రూపాయైతే యిచ్చింది కానీ పెద్ద ఫిట్టింగులో పెట్టేసింది తనని.

"నీకు రావటం కష్టమైతే ఆ కుర్రాడ్ని పంపించు మళ్లీ వాణ్ణి ఆటోలో పంపిస్తాను'' అన్నాడు. డ్రైక్లీన్ షాప్ ప్రొప్రయిటర్ కుర్రాడ్నిచ్చాడు తోడుగా. వాడు దారిలో అడిగాడు. చిన్నవెధవేకదాని అసలు విషయాన్ని వాడికి చెప్పాడు బసవరాజు.

"ఒస్ ! అదా ! ఆ రూపాయి నాకు దొరికిందండీ'' అని జేబులోంచీ తీసిచ్చాడు వాడు.

బసవరాజు ఆనందంతో పొంగిపోయాడు.

చటాల్న వాడి బుగ్గపైన ముద్దు పెట్టుకున్నాడు.

"నా సెంటిమెంటుని కాపాడావురా బాబు, వచ్చి నీ కడుపున అర్జంటుగా పుట్టినా నీ ఋణం తీరదు'' అంటూ వాడి చేతిలో ఓ అయిదు రూపాయిల కాయితం పెట్టి మళ్లీ వాడ్ని ముద్దు పెట్టుకుంటున్నాడు. వాడు తెల్లబోయి చూశాడు బసవరాజుని.

అసలే సెంటిమెంటు

— చిన్నమ్మ అంతా విం..

విని అందంగా నవ్వింది. అప్పుడు చిన్నమ్మ కళ్ళల్లోను ఓ వెలుగు ఎదుటివాడి కళ్ళు పోయేలా మెరిసింది. ఆ మెరుపు మాయం అయినాక... మళ్లీ నవ్వి... అన్నదికదా —

"నువ్వింత ఫూల్ వనుకోలేదు బావా !''

"పైగా నేను ఫూల్నా ! వెధవ రూపాయిచ్చి నాచేత పద్నాలుగురూపాయల పావలా ఖర్చుపెట్టించావ్ !'' అన్నాడు.

చిన్నమ్మ ఆసక్తిగా చూసింది.

"ఎందుకు బావా నీకా రూపాయంటే అంత యిష్టం ?''

"నీ చేతుల్లోంచి నాదగ్గర కొచ్చింది కనక. అంచేత దాన్ని ప్రాణంతో సమానంగా నేను చూసుకోవల్సిన బాధ్యత నాపైన వుంది కనక. నువ్వంటే నాకేమిటో, అదేమిటో తెలీడంలేదు. అసలే సెంటిమెంటు...''


చిన్నమ్మ తలొంచుకుంది. అటుపైన ఓసారి ఆకాశంలో వున్న చందమామని చూసి, ఆ చందమామని చూసినంత ముచ్చటగానే అతనికేసి చూస్తూ,

"నేనంటే నీకంత యిష్టమా బావా ?''

"ఏం నీకు లేదా ?'' భయంగా అడిగాడు.

"నువ్వంటే నాకిష్టంలేకపోతే ఒంటరిగా ఇలా వెన్నెట్లో డాబాపైన కూర్చుని ఎలా మాట్లాడతాను బావా ?'' అంది.

'రాజావెడలె'లో శోభన్, జయసుధ



[అయ్యా ! కథ తేలిపోతోంది. ఇలా తేలిపోడానికి వీల్లేదు. అలా తేలిపోతే ఇది సోంబాబు రాసిన కథ కాదు. ఆనక కథకి అందమైన ముగింపు కావాలి. ఇక్కడా అమ్మాయికీ అబ్బాయికీ యిష్టమైంది. ఇద్దరూ అయినవాళ్లే. పెద్దవాళ్లకూడా పేచీపెట్టరు. కథ పెళ్లి దశకు వచ్చేసింది. ఆరోజే ముహూర్తం సార్ !]

పెళ్లి పందిరి కోలాహలంగా వుంది. మంగళవాద్యాలు, బ్యాండుమేళాలు, ఒకళ్ల నొకళ్ళు గౌరవించుకోడాలు. పురోహితుడు మంత్రాలు, తంత్రాలు అన్నీ బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.

"పెళ్లికొడుకుని తీసుకురండి.'' పురోహితుడు అరిచాడు.

కొన్ని క్షణాల తర్వాత ఎవరో పరిగెత్తుకొచ్చి చిన్నమ్మ తండ్రి చెవిలో వూదారు.

"పెళ్లికొడుకు కనబడ్డం లేదు'' అని, నాయుడుగారు కంగారుగా లేచారు.

పెళ్లిపందిర్లో, మీద, పైనా కింద, వంటింట్లో, స్టోర్ రూంలో, బాత్‌రూంలో, బెడ్‌రూంలో, డార్క్‌రూంలో, బీరువాల్లో వెదికేరు. బసవరాజు జాడలేదు.

నాయుడుగారు చిన్నమ్మని అడుగుతున్నారు.

"ఏం తల్లీ ! అబ్బాయితో నువ్వుగానీ ఏవన్నా తగాదా పడ్డావా ?'' అని చిన్నమ్మ నోరెళ్ళబెట్టింది. అసలేం జరిగిందో అర్థం కాలేదు. ఒకవేళ తనని చేసుకోడాని కిష్టంలేక, అభాసుపాలు చేడంకోసం ఇలా చేసాడు అన్న సందిగ్ధంలో పడిపోయింది.

అంతలో చిన్నమ్మ తమ్ముడూ చిన్నాడు పరుగెత్తుకొచ్చాడు.

"నాన్నా! బావ విడిదిలో వున్నాట్ట'' అన్నాడు.

చిన్నమ్మ అంది.

"ఉండండి నాన్నా ? నేను వస్తాను'' అంది కారెక్కి. బసవరాజుని ఎడాపెడా వుతికిపారేయాలనుంది.

కారు విడిది చేరుకొంది.

గుమ్మంలో నించొన్న చిన్నమ్మ నోట మాట్ల లేకుండా నించొండిపోయింది.

బసవరాజు సూటికేసులోంచి బట్టల్ని తీసి విసిరికొడుతున్నాడు. అతను దేన్నో వెదుకుతున్నాడు.

నాయుడుగారు చిన్నమ్మ మొహంకేసి చూసారు.

చిన్నమ్మ మొహంలో రంగులు మారాయి. అంతలోనే ఫక్కుమని నవ్వేసింది చిన్నమ్మ. నవ్వి నవ్వి అలిసిపోయింది చిన్నమ్మ.

బసవరాజు కంగారుగా తలెత్తి చూశాడు.

చిన్నమ్మ, మామయ్య, చిన్న బావమరిది చిన్నోడు నించొనున్నారు.

"ఏమిటల్లుడు వెదుకుతున్నావ్ ?'' అడిగారు నాయుడుగారు.

"నువ్వు పారేసుకొన్న రూపాయి నా దగ్గరుంది బావా'' అంది చిన్నమ్మ.

రూపాయి కదేమిటో అర్థంకాకపోయినా.

బసవరాజు సిగ్గుపడుతూ వాళ్ల నసుసరిస్తుంటే నాయుడుగారు కారుకేసి దారితీసారు. ●

ఆరతి గురించిన నిజం!



అభిమాన చిత్రం : శుభమంగళ
అత్యంత ఉత్తేజకరమైన క్షణం :
అభిమాని వద్ద నుండి వచ్చిన మొదటి ఉత్తరం
జీవితమంతా గడపాలను కుంటున్నది నటనతో
ఆమెకు అందాన్నిచ్చే సబ్బు సౌమ్యమైన లక్స్



"లక్స్ నా రూపలావణ్యాన్ని మృదువుగా,
అందంగా వుంచుతుంది లక్స్ నిజంగా శుద్ధమైనది,
సౌమ్యమైనది గనకే అదంటే నాకెంతో నమ్మిక" అంటారు ఆరతి

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్–సినిమా తారలకు అందాన్నిచ్చే సబ్బు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

HLL-9630A

సినిమా విశేషాలు



'శీలానికి శిక్ష'లో శారద

శీలానికి శిక్ష

శ్రీ సావరిన్ సినీ ఎంటర్‌ప్రైజెస్ తలపెట్టిన "శీలానికి శిక్ష" చిత్రం ప్రారంభించిన నలభై రోజులకల్లా పూర్తయిన నిజాన్ని, నిర్మాత ఎ. ఆర్. ఎస్. శర్మ వెల్లడించారు.

స్టుడియో ఆవశ్యకత లేకుండా, ప్రకృతిని యీ చిత్రం వుపయోగించుకుంది. నిడదవోలు, రాజమండ్రి, పురుషోత్తమపల్లె మున్నగు ప్రదేశాల్లోనేగాక గోదావరీ జలాన్ని "శీలానికి శిక్ష" వాడుకుంది.

పతియే ప్రత్యక్షదైవంగా భావించిన స్త్రీమూర్తిని, అనుమానించి అవమానించాడు తాళి కట్టిన భర్త. అయినా ఆమె సహనాన్ని నమ్మింది. అదే ఆమెకు అండగా నిలబడింది. పతిలో పరివర్తన తీసుకొచ్చింది. భర్తను నమ్మిన వుత్తమురాలుగా, అపనిందను భరించిన భార్యగా శారద అద్భుతంగా నటించింది.

రామకృష్ణ, శారద పరిశ్రమకొచ్చి ఎన్నో సంవత్సరాలు గడిచినా, యిద్దరూ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం "శీలానికి శిక్ష" అవుతుంది. ఈ జంట చూడముచ్చటగా వున్నట్టు తెలుస్తోంది.

ఈ చిత్రంలో సత్యనారాయణ వుదాత్తమైన పాత్రను వున్నతంగా, వుత్తమంగా పోషిస్తున్నారు. సహాయ పాత్రలను శ్యాంసుందర్, కె. విజయ, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, అన్నపూర్ణ, పుష్పకుమారి, పండరీబాయి, జయమాలిని, కె. కె. శర్మ, సాంబశివరావు పోషిస్తున్నారు.

"శీలానికి శిక్ష" చిత్రంలో మహదేవన్ మహోత్మ్యం ప్రతి పాటలో వినిపిస్తుంది. ఈ చిత్రాన్ని జనామోదం పొందే విధంగా దర్శకుడు డి. ఎస్. ప్రకాశరావుకు రచయిత గొల్లపూడి, ఛాయాగ్రాహకుడు గోరే, కళాదర్శకుడు భాస్కరరాజు, సహాయ దర్శకులు శంకర్, మదన్ మోహన్ సహకరించారు. శ్రీ ఫిలింస్ విడుదల.

హీరో 77 !

హరిప్రసాద్ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో తలపెట్టిన "మిస్టర్ సంపత్" చిత్రానికి "హీరో 77" అని పేరు పెట్టినట్టు, నిర్మాత అట్లూరి హనుమంతరావు చెప్పారు.

విక్టరీ మధుసూదనరావు దర్శకత్వంలో, ఆచార్య ఆత్రేయ రచనా రమణీయంతో రూపం దిద్దుకునే "హీరో 77" చిత్రానికి ఎస్. వెంకటరత్నం, ఎస్. కృష్ణారావు, చక్రవర్తి, సంజీవి ముఖ్య సారథులుగా వ్యవహరిస్తారు.


హీ-మాన్ పాత్ర

"హీ–మాన్"కు ప్రత్యేకత వున్న పాత్ర "హీరో 77"లో లభించింది. చిత్రం ఆద్యంతం కథానాయకుడు కనిపిస్తాడు. లక్ష్మి, రావు గోపాలరావు, రాజబాబు ముఖ్య పాత్రధారులు. 'లవ్‌లీ' జయప్రద హీరోయిన్‌గా నటిస్తున్న యీ చిత్రం లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.

జూన్ 14న ప్రారంభమై, నవంబరు వరకు షూటింగు జరుపుకునే "హీరో 77" వర్ణ చిత్రం వచ్చే ఏడు విడుదలయ్యే వుత్తమ చిత్రాలలో ఒకటై వుంటుంది.

పొరుగింటి పుల్లకూర

హరిప్రసాద్ కంబైన్స్ నిర్మించిన "పొరుగింటి పుల్లకూర" చిత్రం అందరినీ ఆకర్షించే కథ వస్తువును గొనివున్న నిజాన్ని ప్రేక్షకులు వొప్పుకుంటారు.



ఈ చిత్రంలో వున్న నాలుగు పాటల్లో మూడింటికి శ్రోతల ఆదరణ లభించగలదు. సంగీత దర్శకుడు చక్రవర్తి చక్కని బాణీలను కూర్చారు.

ఎవరిది పై చేయి ?

"పొరుగింటి పుల్లకూర" చిత్రంలో అయిదుగురికి సమాన ప్రాతినిధ్యం వుంది రామకృష్ణ.. కాంచన, మురళీమోహన్ జయచిత్ర మరియు రాజబాబు అయిదింటికి పూర్తి న్యాయం చేశారు. అయిదుగురిలో ఎవరిది పై చేయి అంటే, అందరిదీ అని చెప్పాల్సివస్తుంది.

ఈ చిత్రానికి బొల్లిముంత రాసిన రతనాల్లాంటి మాటలు మరువలేనివి.

ఆర్టిస్టులందరిచేత, మోతాదు మించని నటన్ను రాబట్టిన దర్శకుడు విక్టరీని ప్రజలు అభినందిస్తారు. అట్లూరి హనుమంతరావు నిర్మించిన "పొరుగింటి పుల్లకూర" చిత్రం అన్నపూర్ణ ద్వారా విడుదలవుతుంది.

సత్య చిత్ర !

మంచి చిత్రాలను నిర్మించే అభిరుచి, అభిలాష వున్న నిర్మాతలుగా సత్యనారాయణ, సూర్యనారాయణగార్లను పేర్కొనవచ్చు.

మొదటి చిత్రం "తాసిల్దారుగారమ్మాయి" అవార్డుల విజయంతోబాటు, ఆర్థిక విజయాన్ని ఆర్జించిన నిజాన్ని ఎంత కాదనలేరో, ఆ చిత్రం శోభన్‌బాబుగారికి కొత్త అంతస్తును తెచ్చిందన్న సత్యాన్ని అందరూ అంగీకరించగలరు.

"ప్రేమబంధం" చిత్రం ఆ రోజున గాక, మరో రెండు వారాల తరువాత విడుదలయ్యింటే, విజయాన్ని చవిచూచి వుండేది.

ఎన్టీఆర్ అంగీకారం

సత్య చిత్ర అధినేతలకు "నటరత్న" జనవరి నుంచి కాల్‌షీట్లు యిచ్చారు. తెలుగు సంవత్సరాది నాడు ఎన్టీఆర్ సత్య చిత్ర వారి కథకు అంగీకారం తెలిపారు.

ఎన్టీఆర్ కొత్తతరహా పాత్రను పోషిస్తున్న సత్య చిత్ర వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి రాఘవేంద్రరావు దర్శకత్వాన్ని, విన్సెంట్ ఛాయాగ్రహణాన్ని, మహదేవన్ సంగీతాన్ని, గొల్లపూడి సంభాషణాన్ని నిర్వహించగలరన్న వార్తను నిర్మాతల్లో ఒకరయిన సూర్యనారాయణ చెప్పారు.

సత్య చిత్ర వారి తృతీయ చిత్రం జనవరిలో ప్రారంభమై, మార్చికి పూర్తికాగలదని నిర్మాత సత్యనారాయణ చెప్పారు. ఫారెస్ట్ బ్యాక్‌గ్రౌండ్ అత్యధిక భాగం వుండగలదన్న నిజాన్ని ఆయన వెల్లడించారు.

చిత్రంలోని హీరోయిన్ పాత్రలను జయప్రద, జయసుధ పోషించగలరని, సహాయ పాత్రలను సత్యనారాయణ, రావుగోపాలరావు ధరించగలరని సూర్యనారాయణ చెప్పారు.

లక్ష్మి ఫిలింస్ ద్వారా యీ చిత్రం విడుదలవుతుంది.

'పొరుగింటి పుల్లకూర'లో మురళీ, జయచిత్ర

యంగ్ లేడి కింగ్లీ నటన

''షావుకారు'' జానకిని గత పదేండ్ల నుంచి చూస్తున్నాను. ఆమెలో ముదురుతనం కనిపించడం లేదు గాని ... లేతదనం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. యవ్వనం ''షావుకారు''కు దేవుడిచ్చిన వరమేమో అనిపిస్తుంది.

నేను యీ ప్రశంసా వాక్యాలు వ్రాయడానికి కారణం లేకపోలేదు.

శ్రీ జయవాణి ఆర్ట్స్ వారి ''అదృష్టవంతురాలు'' చిత్రాన్ని యీ విలేకరి చూశాడు. చిత్రంలో జానకి నటన ముద్దుగా, ముచ్చటగా వుందని రాయడం ఎంత భావ్యమో, నిండుగా, గంభీరంగా వుందని చెప్పడం యీ కలం ధర్మం అవుతుంది యంగ్ లేడీ కింగ్లీ నటన్ను ''అదృష్టవంతురాలు'' చిత్రంలో చూశాడీ విలేకరి.

''అదృష్టవంతురాలు'' చిత్రంలో చిల్లర కొట్టు చిట్టెమ్మ పాత్రలో ప్రభ ప్రతాపాన్ని చూపెట్టింది. అట్టి పాత్రలు ప్రభకు సులువేమో అనిపించింది.

మంచికి ప్రతినిధిగా చలం, చెడుకు ప్రతినిధిగా దేవదాస్ పూర్తి న్యాయం చేశారు. చలంది ''స్పెషల్ స్మైల్'' అని ప్రేక్షకులు ఒప్పుకుంటారు. తెలియని 'విలని' దేవదాసులో వుందని ప్రజలు అంగీకరిస్తారు.

ఈ చిత్రంలో సత్యనారాయణ నటన 'ఏ వన్' నవరసాలు నిండిన పాత్రను ఆయన పోషించారు.

రాబోయే మంచి చిత్రాలలో ''అదృష్ట వంతురాలు'' ఒకటి అని రాసే ధైర్యం యీ విలేఖరి కలానికి వుంది. ఒక మంచి చిత్రాన్ని నిర్మించిన జాగర్లమూడి జగదీష్ కృష్ణప్రసాద్‌ను, చక్కగా రూపొందించిన దర్శకుడు చక్రవర్తిని, సుమధుర సంగీతాన్ని సమకూర్చిన సత్యాన్ని, యింత చక్కటి చిత్రాన్ని సమర్పించే వీరాజును ప్రేక్షకులు అభిమానించడం తథ్యం,

శ్రీ ఫిలింస్‌కు సిరిని తేగల చిత్రం ''అదృష్టవంతురాలు''.

మంచి పాత్రల ఎంపిక

''యంగ్ లేడీ''ని అభినందించడానికి వెళ్లినప్పుడు, ఆమె తెల్లచీరెలో అప్సరసలా అగుపించింది. ఆవిడ జానకేనా అని అచ్చెరువొందాను.

''అదృష్టవంతురాలు'' చిత్రంలో మీరు సుపర్బ్ అన్నాను. ఆమె నిండుగా నవ్వింది. [నిష్కళంకమైన ఆమె నవ్వే, జీవితంలో ఆనందాన్ని యిచ్చింది]

ఎక్కువ చిత్రాల్లో నటించడం యిష్టం లేదా అని ప్రశ్నించాను. ''అబ్బే ఆ అభిప్రాయం ఎప్పుడూ లేదే'' అందావిడ.

'మంచి పాత్రలయితేనే వెయ్యదలిచాను' అని ఆమె చెప్పిన నిజాన్ని, ఆచరించడంలో ఆమె ఎప్పుడూ తప్పటడుగు వెయ్యలేదు.. వెయ్యబోదు

''షావుకారు'' వద్దన్న చిత్రాల సంఖ్య (గత అయిదారేండ్లలో) అర్ధ వందన్నా వుంటాయి.

నేను తెలుగు ఫీల్డు కావాలి అని కోరిన రోజుల్లో, పెద్దగా ప్రోత్సాహం లభించలేదు అని జానకిగారు అన్నప్పుడు, ఒక మహానటిని మనవాళ్ళు ఎందుకు అలా చేశారు అనేడి సందేహం యీ విలేఖరికి జనించింది.

'నటసమ్రాట్' అన్నట్టు, 'షావుకారు'గారి డైలాగ్ డెలివరీలో వున్న తియ్యదనం, భావయుక్తం మరొకరికి చేతనవుతుందా అంటే. ప్రశ్నే మిగులుతుంది.

'జానకి'ని కావాలి అని వచ్చేవాళ్లకు, (పాత్ర నచ్చినట్టయితే) కాదు... వలదు అని చెప్పడం ఆమెకు చేతకాని పని. కేవలం డబ్బుకు ప్రాధాన్యత నిచ్చే కుసంస్కారి కాదావిడ.

''మంచి పాత్ర అయ్యుండి, నే చేస్తే ఆత్మ తృప్తి ఏర్పడుతుందో, అలాంటి పాత్రలనే ఎంపిక చేస్తాను'', అంది యంగ్ లేడీ.



'అదృష్టవంతులు'లో దేవదాసు, మమత

ప్రస్తుతం తెలుగులో మూడు చిత్రాలు (రామరాజ్యంలో రక్తపాతం, అదృష్టవంతురాలు, మనస్సాక్షి), తమిళంలో మూడు చిత్రాలు ''షావుకారు'' నటిస్తున్నారు.

మల్లెమనసు వున్నది నిజంగాబట్టే, 'షావుకారు' జానకి స్వీట్ క్వీన్‌గా వుంటుంది.

సూర్యశ్రీ పిక్చర్స్ !

ప్రముఖ ఛాయాగ్రహణ దర్శకుడు, అక్కినేనికి ప్రీతిపాత్రుడు అగు రామకృష్ణ మే యిరవైన అన్నపూర్ణా స్టుడియోస్‌లో తన తొలి చిత్రాన్ని ప్రారంభించారు. మన ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదం లభించింది ముహూర్తం రోజున.

ఎప్పుడో నిర్మాత అవుదామనుకున్నారు, రామకృష్ణ. అక్కినేనిగారి గ్రీన్ సిగ్నల్ కోసం వెయిట్ చేశారు. ఆయన అవునన్నారు. రామకృష్ణ చిత్రాన్ని ప్రారంభించారు. ''నాగేశ్వరరావుగారి ప్రోత్సాహం లేకపోతే, తను నిర్మాత అయ్యే మాట జరిగేది కాదు'', అన్నారు సూర్యశ్రీ పిక్చర్స్ అధినేత.

ఈ చిత్రానికి మహదేవన్, ఆచార్య ఆత్రేయ. సత్యానంద్, జి. వి సుబ్బారావు, ఆర్. శ్రీనివాసరావు, జి. జి కృష్ణారావు... హరనాథ్ ముఖ్య సాంకేతిక శాఖలకు సారధ్యం వహిస్తున్నారు

విక్టరీ దర్శకత్వం

సూర్యశ్రీ పిక్చర్స్ తలపెట్టిన చిత్రానికి విక్టరీ మధుసూదనరావు దర్శకత్వం వహించడంవల్ల, ప్రజామోదం తథ్యమని చెప్పే ధైర్యం యీ విలేఖరికి వుంది. [కథావస్తువు జనానికి నచ్చేదిగనక]

ఈ చిత్రంలో రామకృష్ణ, సత్యనారాయణ, రాజబాబు, గిరిబాబు, మాడా, కె వి. చలం, జయప్రద, కృష్ణకుమారి ప్రధాన పాత్రధారులు అన్నపూర్ణ విడుదల.

తరువాతి చిత్రంలో అగ్రనటుడు

సూర్యశ్రీ పిక్చర్స్ నిర్మించబోయే ద్వితీయ చిత్రంలో అగ్రనటుడు కథానాయకుడుగా నటించగలరన్న వార్త పాఠకులకు సంతోషాన్ని యివ్వగలదు కెమరామెన్ రామకృష్ణ అంటే అక్కినేనికి ఎంతో యిష్టం. మంచిని ప్రేమించే మానవోత్తముడే నాగేశ్వరరావు.





'మొనగాడు'లో జయసుధ, మంజుల

సినిమా



'మనవూరి కథ'లో జయప్రద

కమల్ రెండో చిత్రం!

చాకులాటి కుర్రాడు కమల్. తమిళ చిత్రాల్లో, మళయాళ చిత్రాల్లో ఈతని రూపం ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఈ కమలహాసన్ డాన్స్ చేయడంలో ఎక్స్‌పర్ట్. కామెడీ హీరోగా చక్కగా నటిస్తాడు.

బ్రేవో బాలచందర్ (దర్శకుడు) పరిచయం చేసిన వెండితెర వెలుగుల్లో కమలహాసన్ ఒకడు. కమలహాసన్ అంటే బాలచందర్‌కు ప్రత్యేకాభిమానం. సాధారణంగా తన చిత్రాల్లో అతనికి వేషమిస్తుంటారు దర్శకుడు బాలచందర్. ఇటీవల విడుదలై ఆంధ్రదేశంలో విజయఢంకా మ్రోగించిన "అంతులేని కథ" చిత్రంలో మెరుపులా మెరిసి మాయమయ్యాడు కమల్. జయప్రదను పెండ్లి చేసుకోవడానికి యిష్టపడిన వరుడి పాత్రలో కాసేపు కన్పించి, సటిల్ నటనతో ప్రేక్షకుల నాకట్టుకున్నాడు.

ఆ కమలహాసన్ మరోమారు తెలుగువారికి కన్పించబోతున్నాడు. శ్యాంప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారి "మన్మధలీలలు" చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు కమల్. తమిళంలోగూడా యీ చిత్రంలో కమల్‌హాసన్ హీరో. ఈ చిత్రంలో మన తెలుగు వనితలు (ఆర్టిస్టులు) చాలామంది నటించారు కమల్‌హాసన్‌తో. తెలుగు చిత్రాల్లో ఎప్పుడూ వ్యాంపు పాత్రలు, డాన్సర్ పాత్రలు ధరించే హలం "మన్మధ లీలలు" చిత్రంలో క్రొత్త రకం పాత్రలో కన్పిస్తుంది.

మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కె. బాలచందర్ దర్శకుడు. విజయ బాపినీడు నిర్వహణ. చక్రవర్తి సంగీత దర్శకుడు. వీటూరి రచన.

జయత్రయం నిలబడ్డట్టే

తెలుగు చిత్రరంగంలో ముగ్గురు "జయ"లు ప్రవేశించి రెండేండ్లు పూర్తయ్యాయి. "జయప్రద, జయచిత్ర . . జయసుధ"లు తెలుగు తెరపై ఎంతకాలం వుండగలరని సంశయించిన వారిలో యీ విలేకరి కూడా వున్నాడు.

అందరి అనుమానాలు నిజంకావని ముగ్గురూ నిరూపించారు. "సోగ్గాడు, యువ్వనం కాటేసింది, ముద్దబంతిపువ్వు" చిత్రాల ద్వారా జయచిత్ర బలమయిన స్థానాన్ని ఆర్జించుకుంది.

"అంతులేని కథ" చిత్రం ద్వారా జయప్రదకు వుత్తమ నటి ముద్ర రానేవచ్చింది.

గ్లామర్ పాత్రలకు జయసుధ పెట్టింది పేరు అని పేరు తెచ్చుకుంది. ఈ ముగ్గురికీ ప్రేక్షకుల్లో పలుకుబడి పెరుగుతోంది గాబట్టే, పరిశ్రమలో సుస్థిరత్వం ఏర్పడింది.

జయలు నటించే చిత్రాలు

"జయత్రయం" పరిశ్రమలో నిలబడ్డారు గాబట్టే, నిర్మాతలు ఆ ముగ్గురినే కావాలను కుంటున్నారు.

జయచిత్రకు ఆరు చిత్రాలు, జయప్రదకు పది చిత్రాలు, జయసుధకు పది చిత్రాలు వున్నాయి

జయచిత్రను ఆర్టిస్టుగా, జయప్రదను తెండర్ గరల్‌గా, జయసుధను వలప్‌చువప్ గరల్‌గా చూడాలని అభిలషించే ప్రేక్షకుల మాటను పరిశ్రమ కాదనలేదు.

"హీరాయిజం"పట్ల అభిమానం పెంచుకున్న మన ప్రేక్షకులు కోరేది ఒక్కటే ... హీరోలు ప్రతి చిత్రానికి ఒక్కో హీరోయిన్‌తో మాత్రమే నటించాలి. ఎక్కువ చిత్రాల్లో ఒకే జంట వుంటే, చూచే సహనం ప్రేక్షకులకు వుండదు. ఈ నిజాన్ని దర్శక.... నిర్మాతలు . . హీరోలు గ్రహించారుగాబట్టే జయత్రయానికి అంతులేని డిమాండు ఏర్పడింది.





ఎంత దుర్మార్గమైనా, ఎంతకాలం సాగుతుంది ? యిలాంటి తేనెపూసిన కత్తులను పసిగట్టి, వారి ఆట కట్టిస్తాడొక యువకిశోరం

ఎవరా స్వామిద్రోహులు ? ఎవరా యువ కిశోరం? తెల్సుకోవాలని కుతూహలంగా వుందికదూ' చూడండి అందుకే బాబూసేట్ సమర్పించుమార్కండేయా ఫిలిమ్స్ వారి "స్వామిద్రోహులు" చిత్రం

యాక్షన్ చిత్రాల్లో వెరైటీని కోరే ప్రేక్షకులకు "స్వామిద్రోహులు" చిత్రం సంతృప్తి నిస్తుందనుకుంటాను.

రామకృష్ణ, రావుగోపాలరావు, జి వరలక్ష్మి, త్యాగరాజు, రామదాసు, విజయలలిత, సి. హెచ్ కృష్ణమూర్తి, హలం ముఖ్య పాత్రదారులైన యీ చిత్రానికి గిడుతూరి సూర్యం దర్శకుడు బి. ఆరోగ్యం, మిర్తిపాటి విజయకుమార్ నిర్మాతలు. కె. రవీందర్‌రెడ్డి నిర్మాణ నిర్వాహకుడు.

సృజన కంబైన్స్ !

ఈ సంస్థను ఎమ్. గోపాలకృష్ణారెడ్డి స్థాపించారు. ఈ సంస్థ ఒక ప్రతిభాశాలిని దర్శకుడుగా ఎంపికచేసింది. పేరు కె. ఎస్. రామిరెడ్డి. (నిండుకుండ తొణకదంటారే...ఆరకం మనిషి రామిరెడ్డి.)

సృజన కంబైన్స్ తలపెట్టిన చిత్రానికి యిడిన యీ పేరు ప్రేమ కథను సూచిస్తున్నది కదూ !

ఈ చిత్రంలో ప్రేమ జంటగా మురళీ మోహన్...జయచిత్ర నటిస్తున్నారు. 'స్పెషాలిటీ' వున్న పాత్రను సత్యనారాయణ పోషిస్తున్నారు. హాస్యానికి అల్లురామలింగయ్య .. రమాప్రభ వున్నారు

నెల్లూరు మండలంలోని పలు ప్రాంతాలలో "తొలిరేయి గడిచింది" చిత్రం షూటింగు జరుగగలదని, దర్శకుడు రామిరెడ్డి తమ్ముడు భక్త చెప్పారు.

జూన్ 14 న మొదటి షెడ్యూలు ప్రారంభమై, పక్షం రోజులు జరుగుతుందని దర్శకుడు చెప్పారు. ఈ చిత్రానికి సత్యం సంగీతాన్ని, ఎమ్. ఎస్. మణి కూర్పును, భాస్కర కళను, గణేష్‌పాత్రో రచన్ను నిర్వహిస్తున్నారు

రామిరెడ్డికి యీ చిత్రం పేరుతోబాటు వసూళ్లను తెచ్చిపెట్టగల అర్హతను బడసియుంది.

సినిమారంగంలో పాత్రో పాత్ర

నాటకరంగంలో ప్రఖ్యాతుడయిన గణేష్ పాత్రోకు సినిమారంగంలో సరయిన పాత్ర లభించింది. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి "అల్లుడొచ్చాడు" చిత్రం పాత్రోకు పేరు ప్రఖ్యాతులు ఆర్జించిపెడుతుంది.

ప్రస్తుతం గణేష్‌పాత్రో పి. ఏ. పి. వారి అత్తవారిల్లు, అన్నపూర్ణా పిక్చర్స్‌కు, సృజన కంబైన్స్‌కు రచయితగా పని చేస్తున్నారు. పాత్రో రచనలో కొంత ప్రత్యేకత వున్న నిజాన్ని ప్రేక్షకులు ఒప్పుకుంటారు.

'లంబాడోళ్ళ రాందాసు'లో చలం, రోజారమణి

అత్తవారిల్లు !

"అల్లుడొచ్చాడు" చిత్రాన్ని నిర్మించిన ఎ. వి. సుబ్బారావుగారు (ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్) యీతూరి నిర్మించనున్న చిత్రానికి "అత్తవారిల్లు" అని పేరిడినట్లు, దర్శకుడు ప్రత్యగాత్మ చెప్పారు.

ప్రతిరోజూ పి.ఏ.పి. ఆఫీసులో 'అత్తవారిల్లు' చిత్రానికి సంబంధించిన కథా చర్చ జరుగుతూ వుంది. దర్శకుడు ఆత్మా, రచయిత గణేష్‌పాత్రో "అత్తవారిల్లు"ను రూపొందించే బాధ్యతలో నిమగ్నులయ్యుండ,

దర్శకుడు తాతినేని రామారావు, నిర్మాత సుబ్బారావు నాగేశ్వరరావుగారి చిత్రానికి వలసిన కథకోసం రోజూ ఒక కథను వినే పనిలో వున్నారు

ఈ ఏడు రెండు చిత్రాలను హైద్రాబాద్‌లో ప్రారంభించే నిర్ణయాన్ని, పి. ఏ. పి. అధినేత తీసుకున్నారు.

వస్తున్నారు స్వామిద్రోహులు !

జూన్ మాసంలో ఆంధ్రదేశం పర్యటించబోతున్నారు స్వామిద్రోహులు అన్నం పెట్టిన యింటికే కన్నంవేసే ఘరానా మనుష్యులు వీరు ధనదాహంతో దారుణాలుకూడ చేయ వెనుకాడని దుర్మార్గులు వీరు.

"జ్యోతి"లో జయచిత్ర !

"జ్యోతి" చిత్రాన్ని నిర్మించిన క్రాంతికుమార్ (శ్రీ అన్నపూర్ణ సినీ ఎంటర్ ప్రైజస్) యీతూరి మరొక మణిపూసలాంటి చిత్రాన్ని తలపెట్టారు.

ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు (మూడు మాసాలు)లో షూటింగు ప్లాన్ చేసినట్లు చెప్పారు, క్రాంతి.

మురళీ చిత్ర !

ఈ చిత్రంలో జయచిత్ర, మురళీమోహన్ ప్రధాన జంటగా నటించగలరని, నిర్మాత కుమార్ చెప్పారు. సాంకేతిక శాఖలను రాఘవేంద్రరావు, (దర్శకత్వం) సత్యానంద్, (రచన) ప్రకాష్, (ఛాయాగ్రహణం) అంకిరెడ్డి (కూర్పు) నిర్వహించగలరన్న నిజాన్ని నిర్మాత వెల్లడించారు.

"జ్యోతి" చిత్రం పట్ల ప్రేక్షకులు పెంచుకున్న ఆశలను, ఆశించిన మేరకు దర్శకుడు రాఘవేంద్రరావు పూర్తి చేశారన్న భావం యీ విలేఖరికి ఏర్పడింది.

"యంగ్ బాచ్"లో రాఘవేంద్రరావుకు స్పెషల్ గుర్తింపు వస్తుందన్న నమ్మకం పరిశ్రమలో పలువురికి వుంది.

(30వ పేజీ చూడండి)



కౌలుప్ర

మంథా వెంకట రమణారావు

(గత సంచిక తరువాయి)

తిరుగు ప్రయాణం ఎంతో ఆనందంగా జరిగింది సింహాద్రికి. కిల్లీ కొట్టుదగ్గర ఆగి, ఐదుపైసలిచ్చి ఐను కొనిచ్చేడు సింహాద్రికి, అయ్య.

''ఎల్తున్నాం బాబూ! నీ దయవొల్ల దొర, సానా మంచిగున్నడు. పని పండయినాది...''

ఇద్దరూ రోడ్డుపట్టేరు మళ్ళా...

''అయ్యా! తీపి తింటావేట్రా?'' సింహాద్రి తండ్రిని ప్రేమగా అడిగేడు.

''నాకొద్దురయ్యా! నువ్వు తిను!''

''అమ్మ కిచ్చినాక తింట్రానయ్యా...'' కాస్త ఊరుకొని అడిగేడు... ''బుగత ఏలరా అట్టాగ కూకుండిపోనాడు? వొటికిపోన్రా దొరకాడ?''

''దొరంటే యేనకాలముకున్నవేటి? దొరతో ఎకసెక్కాలాడితే అట్టానే అవుద్దిరా!''

''నేమూ సదువుకుంటాన్రా ఇసుకూల్లో?''

''అట్టాగేనేరా... దానికేటి...''

ఆనందంతో సింహాద్రి ముందుకు పరుగు లెత్తేడు...

''ఆగురా... ఆగు... ఏలరా అట్టాగ పరుగు.. పడగలవ్!'' రామన్న కేక వేసేడు.

ఎండ ఉన్నా చల్లటి గాలికూడా వీస్తోంది.

కడుపులో ఆకలిగా ఉన్నా మనసులో ఆనందం పొంగి పొరుతోంది ఇద్దరికీ...

పగటి కలలు కంటూ ముందుకి నడిచేరు తండ్రీ, కొడుకూ.

4

ఆరోజు ఎంతో సంబరపడింది పైడమ్మ కొడుకు చేతిలోని మిఠాయి పొట్లాన్ని. మొగుడు తెచ్చిన మంచి మాటని విని ఆనందంతో పొంగిపోయింది. ఆమె అందమైన ముఖం మరీ అందంగా కనిపించింది రామన్నకి. సింహాద్రి చెప్పినదంతా విని, వాడి బుగ్గలు ముద్దుపెట్టుకుంటూ అన్నది.

''మన కట్టాలు తీరిపోయినయిరా .. మంచిరోజు లొచ్చినాయి!''

ఆ రాత్రి ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు వెన్నెలలో, ఆరుబైట పడుకొని, రామన్నా, పైడమ్మా ఎన్నో కలలుకన్నారు ముందు రాబోయే రోజుల గురించి, సింహాద్రి చదువు గురించీ.

ఆ మరునాడు అడిగినవాళ్ళతోనూ, అడగని వాళ్ళతోనూ దొర మంచితనం గురించీ, తనకి జరిగిన మంచి గురించీ చెప్పుక తిరిగేడు రామన్న.. స్నేహితుడు శివన్న తప్ప తక్కినవెవ్వరూ నిజంగా సంతోషించలేదు .. పైవాడికి మంచి జరిగితే ఆనందించే గుణం మనిషి కెక్కడుంది? అసూయ ముందు పుట్టింది. తరవాత మనిషి పుట్టేడు.

వారంరోజులు గడిచేయి. రామన్న, పొలానికి వెళ్ళి వస్తున్నాడు. ఎడ్లని తోలుకొని, నాగలి పట్టుకొని తెల్లవారుజామునే వెళ్ళడం, చీకటి పడ్డాక రావడం. సింహాద్రి, పైడమ్మా సాయం చేసేరు. ఆ నేల వారికి కొత్తగా అగుపించింది ... నిన్నొదిలి ఎళ్ళనే అమ్మా ... నీకడుపు సల్లగా మమ్మ కాపాడు తల్లీ ... అని మనసులో వేడుకున్నారు.

ఆరోజు శుక్రవారం ... పొద్దున్నే పొలానికి వెళ్ళేడు ... నలుగురు జమాజట్టీలలాటి మనుషులు కర్రలు పట్టుకొని పొలానికి వచ్చేరు నలుగురూ చుట్టుముట్టి ఎడ్లనీ, నాగలినీ పట్టుకున్నారు.

''ఎవురు మీరు? నా యెడ్లనేల పట్టుకున్నారు?'' అని అడ్డుపడబోయిన రామన్నని తోసేరు.

''నోర్మూయ్యరా .. నంజ...'' బూతులు తిట్టేరు ... ''నీ అబ్బవిరా ఎడ్లూ నాగలీ?''

''నాయి! ఎడ్లూ నాగిలీ నాయి! మీరెవురు?'' లేచి అడ్డుపడబోతే కర్రతో ఒంటిమీద ఒక్కటి వేసేడు అందులో ఒకడు రామన్న నేలమీద పడ్డాడు.

''ఎల్లి దొరతో సెప్పుకోరా నంజ ..దొరకాడ సొచ్చికం సెప్పినావే యివి బుగతవేనని? బుగత సొమ్ములు బుగత ఒట్టుకరమ్మన్నాడు అడ్డేవంటే సంపుతాం జాగర్త!''

ఎడ్లనీ, నాగలినీ తీసుకుపోయేరు. కళ్ళవెంట కారే నీటి మసకగుండా ఎడ్లని తోలుకపోతున్న వారివైపు నిస్సహాయంగా చూసేడు రామన్న. మరి ఎలా దున్నడం ... యీ మొలకలు పెద్దవయితే పొలంలో నాటాల ... తక్కిన పొలమంతా దుక్కి దున్నాల ... ఎడ్లూ లేవు ... నాగలీలేదు.

ఇంటికి ఒక్కడూ తిరిగొచ్చేడు. జరిగింది పైడమ్మకి చెప్పేడు. పైడమ్మ బిత్తరపోయింది.

''సినబుగత మనమీద పగబట్టేన్రా .. ఇంక యీడుండి నాబమేటి? పద, యింకో వూరు పోదాం.''

''యేడికి పోతామే? యేడికి పోయినా యేటుంది? పుట్టినకాడ్నించి భూమిని నమ్ముక యీడనే వుంటమి. యెవసాయం తప్ప నాకేటి తెల్సు?'' దిగాలుపడి కూర్చుండిపోయేడు.

''మరేడా పొలాలు నేవా? ఆ పనే జేసుకుందాం పద! కూలీ నాలీ జేసుకుంటే యింతకన్న సుకంగి బతకొచ్చు.. గరివిడిపోదాం ఆడ కార్కానాలో పని దొరుకుద్ది!''

వారం రోజులు పనీపాటూ లేకుండా గడిపేడు రామన్న.

ఎడ్లూ నాగలీ లేని రామన్నని ఇదివరకటి మర్యాదతో చూడడం మానీసేరు గూడెంలోని కులంవాళ్ళు

లాడి అప్పన్న అరువు ఇవ్వనన్నాడు. పాత బాకీ తెమ్మని కూర్చున్నాడు పొలం కోసం వడ్డీకి అప్పు తెచ్చేడు ఏడాది క్రితం, పైడమ్మ గొలుసు తాకట్టుంచి... ఆ గొలుసు ఇప్పుడు పోయేటట్టుంది

తనకి మాటసాయంగా ఉండే తన స్నేహితు లనుకున్న తక్కిన తనలాటి రైతులు, రామన్నతో మాట్లాడడానికే భయపడుతున్నారు. రామన్న పొలానికి వెళ్తున్నాడు వస్తున్నాడు

ఒక చిన్న మడిచెక్కలో మొలుస్తున్న వరి మొలకలని ఎవరో ఊడదీసేరు ఒక రాత్రి. ఉదయం వెళ్ళేసరికి మొలకలన్నీ మాయమయినయి తిరిగి నాటడానికి మరి వరి మొలకలు లేవు! తల చేతులతో పట్టుకొని ఏడుస్తూ కూర్చుండిపోయేడు రామన్న. ఇంక ఎడ్లూ, నాగలీ ఎరువు తెచ్చుకున్నా, ధాన్యం ఎవడిస్తాడు మళ్ళా జల్లడానికి?

రోజూ వెళ్ళి, పొలాన్ని చూసి, కన్నీరు కార్చి తిరిగి వస్తున్నాడు

ఒకనాటి రాత్రి రామన్న ఇంట్లో దొంగలు పడ్డారు. ఇంట్లో ఉన్న గింజలు, ధాన్యం అమ్మేక, సంవత్సరమల్లా వాడుకుందుకి ఉంచుకున్న రూపాయలు అన్నీ పోయేయి ఆ చిన్న గుడిసెకి తలుపులూ, ద్వారబందాలూ లేవు దొంగలు డబ్బున్నవాడి ఇంట్లో పడతారు తప్ప, బీద రామన్న ఇంట్లో పడతారని ఎలా అనుకోగలడు రామన్న? కాని పడ్డారు. ఏమీ మిగల్చకుండా ఊడ్చుకుపోయేరు. ఒడమరిచి నిద్రపోతున్న వారెవ్వరూ మేల్కోలేక పోయేరు. సడి అయితేకదా? బీరువాలు పగల కొట్టాలా, ఇనప్పెట్టెలు విరక్కొట్టాలా? తాళం లేని రేకుపెట్టెలో ఉన్న డబ్బు, రెండు బస్తాల్లో ఉన్న ధాన్యం, ముంతా, చెంబూ

ఎవరితో చెప్పుకున్నా ఎవ్వరూ గోడు వినిపించుకోలేదు శివన్న వచ్చి సానుభూతి చూపేడు. వాడిదగ్గర మాత్రం ఏముందికనక ఇవ్వడానికి? వాడూ, వాడి పెళ్ళాం, ఇద్దరు పిల్లలూ, పొలం పని కూలికి చేసి పొట్ట నింపుకుంటున్నారు

జరిగిన కథ: 4 తాత తండ్రుల కాలం నుంచి తను పొలం సాగుచేస్తున్న రామన్నను పొలం విడిచిపెట్టమంటాడు బుగత బుగత సిర్యాదుపై తాసిల్దారు నుంచి పిలుపు రాగా కొడుకు సింహాద్రితో వెళతాడు రామన్న. తమ కులంవాళ్ళని అందరూ ఎందుకిలా చిన్నచూపు చూస్తారో అర్థం చేసుకోలేకపోతుంది సింహాద్రి చిన్న వయసు. అధికారం వున్నంతవరకే తనకీ, తన మాటకీ విలువనే నగ్నసత్యం గ్రహించిన తాసిల్దారు సూకరాజు ముందు తను ఆ తర్వాతే మిగిలిన వారు అనే మాత్రం పాటిస్తుంటాడు. గుమస్తాగా వున్నపుడు పన్నగమణితో పెళ్ళవుతుంది సూకరాజుకు. తమ గుమాస్తా అన్న చిన్న చూపుతో అందకుండా వున్న పన్నగమణి వాళ్ళ బావతో తిరుగుతూండటంతో వెళ్ళి పొమ్మంటాడు సూకరాజు. తనను పొమ్మంటే వుద్యోగం పోతుందని బెదరించి సూకరాజుని లొంగదీస్తుంది పన్నగమణి-బుగత ఓబులయ్య ప్రవర్తనకి మండిపడ్డ సూకరాజు రామన్నకి అనుకూలంగా అర్డరువేస్తాడు.

ఊడుపులూ, కోతలూ అయినప్పుడు పని తగుల్తుంది... ఎండాకాలంలో పని ఉండదు. రామన్న పోలీసు స్టేషన్‌కి వెళ్లి రిపోర్టిచ్చేడు, శివ్వన్న వద్దంటున్నా. రెండు పుట్ల ధాన్యం వంద రూపాయల నగదు పోయేయని.

"నీ కంత డబ్బెక్కడిదిరా?" హెడ్డుగారు ప్రశ్నించేరు.

"పండక్కి దాన్యం అమ్మగా వొచ్చిన సొమ్ము దొరా... కరుసవగా అదే మిగిలినాది... రెండు పూటలా అంబలికీ, ఎడ్లకి మేతకి సిట్టుకోసం సరిపోద్దనుకున్నాను..."

"నీ దగ్గర ఆ సొమ్ముందని దొంగకి ఎలా తెలుసురా? యీ చోరీ జరిగిందని నమ్మమంటావా?" అని ఎదురు తిరిగేసరికి రామన్న నిరుత్తరుడయ్యేడు.

"ఓరి దొంగెధవా! దొంగతనం ఏటీ నేకుండ, దొంగతన మయిందన్జెప్పి సిన్నదొరమీద నేరం ఏద్దావని ప్లానేసుకొచ్చినావట్రా?" అన్నాడు కాన్స్టేబులు. చిన్నదొర పలుకుబడి ఇంకా ఈ ఊరు నించి పోలేదు.

"అలాటి పన్లు నా నెప్పుడన్నా జేసానా బాబూ!" చెంపలు వేసుకున్నాడు రామన్న.

"పట్నం ఎళ్లి సిన్నదొరమీద పొచ్చికం సెప్పి నోడివి నువ్వేటన్నా జేస్తవ్..."

హెడ్డు మధ్యలో జోక్యం కలిగించుకున్నాడు... "ఒరే రామన్నా... ఈ భూమి నీ బాబుగాడిదిరా? పట్నం వెళ్లి దొరచేత ఆర్డరేయించుకొచ్చేవ్.. ఆడార్డరేసేడు దున్నుకోమని... నువ్వు గెంతుకుంటూ ఒచ్చేవ్... దున్నుకోరా... దున్నుకో... ఆ దొరనే ఎడ్లు కొనమను...ఆ దొరనే నీ సొమ్మెత్తకమను!" ఇలా నడిచింది... లాకప్‌లో పెట్టి తన్నడం మినహా జరగవల్సినవన్నీ జరిగేయి.


రెండు రోజుల తరవాత తెలిసింది. చిన్న బుగత, పొలాన్ని పెద్దకాపు బసవరాజుకి అమ్మేసేడని ఈ పెద్దకాపు తనని పొలంమించి గెంటాలనీ, ఊరులోంచి తరమాలనీ చూస్తున్నాడు. ఆ సంగతి తెలిసేక జరుగుతున్న పనులకి ఒక అర్థం కనిపించింది.

తన దగ్గరనించి తోలుకపోయిన ఎద్దు, ఆ ఊరులోనే మరొకడి పొలంలో దున్నుతూ కనిపించేయి. "యివి నా ఎడ్లు... యిది నా నాగలి!" అన్నాడు రామన్న ఆ రైతుతో.

"యివి పెద్దకాపుకాడ కొనుకున్నాను ఐదొందలకి... కావలిస్తే పెద్దకాపు నడుగు.." అని సమాధాన మిచ్చేడు ఆ రైతు...

పెద్దకాపు బసవరాజు ఇంటికి వెళ్లేడు రామన్న బసవరాజు విజయనగరం వెళ్లేడుట... "యిజ్జనారం యెళ్లినాడు దొర..." అన్నాడు, దొరకాని ఒక మీసాల ముసలాడు.

ఇంటికి తిరిగివచ్చేడు... అంటే పూరి గుడిసెకి...పైడమ్మ ఒక మూలని కూర్చొని ఏడుస్తోంది. వెండి బంగారాలు ఎలానూ లేవు. ఉన్నవి అమ్మేయడం అయిందేనాడో. రెండు పూటలా ఇంత అంబలి తాగి బతకడానికన్నా హక్కు లేదా? తనూ, తన మొగుడూ, రెక్కలు ముక్కలయేటట్టు కష్టపడి భూమి సాగుజేసి, పండినదానిలో తమకి మిగిలిందేదో అమ్ముకొని బతుకుతున్నారు. ఇంత అన్యాయమా? "యేటి మేంజేసిన తప్పు?" అని తనకి తెలిసినవాళ్ల నడుగుతే ఎవ్వరూ జవాబివ్వలేక పోయేరు.



"పల్లకోయే అమ్మా! యేడవకే...నువ్వేడిసినా వంటే సూడలేనే!" సింహాద్రి ఓదార్చడానికి ప్రయత్నించేడు

"పల్లకో . పల్లకో పోయిందేదో పోతే పోనాది... పేణం ఉంటే ఏడైనా బ్రతకొచ్చు." అన్నాడు రామన్న.

మరో వారం రోజులు గడిచేయి భుక్తి గడవడం కష్టమయింది. శివ్వన్న తోచినంత సాయం చేసేడు. కాని మరో సంసారాన్ని ఆదుకోవాలంటే మాటలా, కరువు కాలంలో!

మరో దారి లేక, కర్రలుకొట్టి అమ్ముకుందామని, గొడ్డలి పట్టుకొని, సింహాద్రి వెంటరాగా ఊరు అవతలికి వెళ్లేడు రామన్న. ఎన్నో చెట్లున్నాయి. ఒక మోపు కర్రలు రూపాయవతాయి. చిన్న మోపు అర్ధరూపాయి. ఎండి మోడువారిన ఒక చెట్టుని ఎంచి కర్రలుకొట్టి ఒక కావిడిగా వేసుకుని వచ్చేడు రామన్న. సింహాద్రి చిన్న మోపు నెత్తిన పెట్టుకున్నాడు.

ఊళ్లో కర్రల మోపులు అమ్మదామని తిరిగేరు. మొన్నటివరకూ భూమి దున్నుకొనే రామన్న, పువ్వులు అమ్ముకొనే రామన్న, ఉన్న ఊరులోనే కట్టెలు అమ్ముకుందామని చూసేడు. కాని రామన్న దగ్గర ఎవ్వరూ కొనలేదు. రామన్న దగ్గర కొన్నవాడి పేరు పెద్దకాపుకి వెళ్లడానికి అట్టేసేపు పట్టదు ... ఇంక వాడి పనీ రామన్న పనే ఔతుంది తిరిగి తిరిగి అలిసి గుడిసెకి వచ్చేరు తండ్రీ కొడుకూ

పొలంలో పండిన కూరగాయా వుడికించుక తిన్నారు

అదీ అట్టేరోజులు జరగలేదు బసవరాజు నియమించిన మనిషి, పొలంయొక్క కాపుదల తీసుకున్నాడు రామన్న కూరలు కొయ్యబోతే వారించేడు "నీకు సేవుంటే పొలం దున్నుకో .. దాన్యం ఎయ్యి. ఈ భూమ్మీద పండిన కాయా గూరా పెద్దకాపువి అవి ఒట్టుగెల్లి తేరగా తిందామంటే కుదర్దు." రామన్న ఎంత బ్రతిమిలాడినా లాభంలేకపోయింది

కర్రలుకొట్టి, పట్నం తీసుకెళ్లి అమ్ముకుందామనుకున్నాడు. గొడ్డలి పట్టుక బయల్దేరేడొకరోజున. వాడి వెనుకనున్న పెద్దకాపు గూఢచారులు, వాడు చెట్టు ఎక్కేసరికి వెళ్లి చెట్టు దిగమన్నారు. "దిగిరా సెట్టు...నీ తాత సొమ్మురా? దిగుతావా ఎముక లిరగదన్నమన్నావా? యిదంతా పెద్దకాపు యిలాకా" రామన్న దిగేడు. వాళ్లు రామన్న గొడ్డలి లాక్కొని పరారీ అయ్యేరు

ఇంక పస్తు లుండడమే గతి అయింది ... ఆకలి బాధకి ఓర్చుకోలేక పెద్దకాపు యింటికి వెళ్లేడు రామన్న ఒక సాయంత్రం. సంజగాలులు వీస్తున్నాయి. బసవరాజు వీధి వరండాలో వాలుకుర్చీ వేసుకొని తీరుబాటుగా చుట్ట కాల్చుకుంటున్నాడు. రామన్న రావడం కనిపెట్టి, చూడనట్టు ముఖం పెట్టేడు.

"దొరా! దండాలు దొరా!" చేతులెత్తి నీరసంగా అన్నాడు రామన్న.

"ఎవ్వరా ? ..." గంభీరంగా అన్నాడు బసవరాజు కళ్లు లేనట్టు.

"రావన్నని దొరా! సిన్నబుగత బూమి దున్నేవోడిని..."

"వాకాడకేలొచ్చినావ్ ? సిన్నబుగత కాడకే పోరా !" మీసాలు సర్దుకున్నాడు.

"ఇంక తమరే దొరా నా అయ్యా ..అమ్మా... తమరే నా బుగత! తమ బూమి దున్నుకుంటాను ... ఆ బూమి యింక తమదికదా దొరా ?"

"పొలం కొన్నాను ... నిన్ను కొన్లేదు నువ్వెప్పుడికాడ పన్జేసేవోడివో ఆడికాడికే పోరా ... ఆడే నీకు పనిస్తాడు. నీకూ నాకూ ఏటి సంబంధం ?"

"తమరి పొలం దున్ననివ్వండి దొరా! తాతల కాడ్నుంచి దున్నుకుంటున్నాం ... తమరు దయ సూపకపోతే యీ బొొట్టెడూ, నా బారియా, నానూ మరి బతకనేం దొరా! పోరందినాలయి ఎవురూ కూడు తిన్నేదు. గంజయినా తాగనేదు. సొమ్ములిప్పి సిన్న బుగత తోలుకపోనాడు ... దొంగలు పడి డబ్బొట్టుకపోనారు ... కర్రలు కొట్టుకుందా మంటె గొడ్డలికూడా నేదు ... రచ్చించు దొరా !" నేలమీద సాష్టాంగపడ్డాడు రామన్న.

తండ్రి దుఃఖాన్ని చూస్తున్న సింహాద్రి మనస్సు అంటుకుంది. ఆకలిమంటకన్న గుండెలోని మంట ఎక్కువయింది. తండ్రికి జరుగుతున్న అన్యాయం, అవమానం, బహిష్కారం వాడి మనస్సు గ్రహిస్తూనేవుంది. పెద్దకాపు పెద్ద కోరలతో, గోళ్లతో, అమ్మవారిలా నాలికతో వాడి కళ్లకి కనిపించేడు. "రాజు కొడుకు రాచ్చసుల్ని సంపేవాడు ... కాని నాను రాజు కొడుకుని కాను... కంబారి రావన్న బొొట్టెడ్ని !" యీ ఆలోచనలిలా రాకపోయినా, మాటలలో చెప్పలేని కోపం ఎగసింది. కాని కోపం మనసులోనే వుండిపోయింది.

"నా పొలం ఎవుడూ దున్నొద్దు. అదిట్టాగే పడుంటది. దానిమీద ఏటీ పండించను . . సెట్లూ సేమలూ లెగుస్తే లెగనీ ... అడివి అయిపోతే అయిపోనీ..." అని చెప్పి బసవరాజు యింట్లోకి పోయేడు.

పైడమ్మ కూలికోసం తిరిగింది. కాని చుట్టుపక్కల పొలాల కామందు లెవ్వరూ పైడమ్మనీ, రామన్ననీ తీసుకుందుకి పిలుపడ దన్నారు. పెద్దకాపు చెయ్యి చాలా పొడుగైనది !

రామన్న రోజూ వెళ్లి భూమిని చూసుక వస్తున్నాడు. ఆకలి చంపుకుందుకి, వుడికించుకొగల ఆకులుంటే తెంపి తెచ్చుకొని, వుడికించుక

కొలువు

తింటున్నారు. నవ్వులతో కళకళలాడే పైడమ్మలోని జీవం, కళ, హారతికర్పూరంలా హరించిపోయేయి రామన్న సగం అయ్యేడు. గడ్డం పెరిగింది బట్టలు మాసిపోయేయి. ఉతకడానికి సబ్బు లేదు, ఓపికా లేదు.

"ఇంక యీడుండనేం. ఇసాపట్నం పోదాం. ఆడ ఆర్బరులోనో, కార్కానాలోనో కూలిపని దొరుకుద్ది ... యీడుంటే పెదకాపు బతకనివ్వడు..." మొరపెట్టుకుంది దీనంగా పైడమ్మ ఇంతవరకూ రామన్న అడ్డంపెడుతూనేవచ్చేడు ... ఇంక అడ్డుపెట్టలేదు ... "ఎల్లిపోదామే..." అన్నాడు.

కేంద్ర బిందువు

చీకట్లను చీల్చుకుని సుడిగుండాల్లా, వడిబాణాల్లా,
చొచ్చుకొస్తున్నాయి వెలుగులజిలుగుల వలయాలు
కోటి సూర్యుల రాకుమ్మడి ఉదయాల్లా
పురిటినుండి గొంతెత్తిన రక్తారుణ హృదయాల్లా
కళ్లు విప్పిన యీ కొత్త జ్వాల
బిగించిన పిడికిళ్లలో నుండి
తెగించిన ఆత్మ త్యాగాల్లో నుండి
అప్పుడే పుట్టిన పసిబిడ్డలా
ఎప్పుడూ చావని నిప్పుగడ్డలా
జ్వలిస్తున్నది — ప్రతిఫలిస్తున్నది
ఈ ఉత్సాహపు పిట్టలు
ఈ ఆవేశపు గుట్టలు
అఘాతంలో నుండి ఆకాశంలోకి
ఓ కాంతి హర్మ్యాన్ని నిర్మిస్తున్నాయి
ఓ శాంతి పర్వాన్ని సృష్టిస్తున్నాయి
కూలిపోయిన ఆశలను పేర్చుకుని
మళ్లీ అనల చక్రాన్ని తిప్పుతున్న
ఈ తరానికి కేంద్ర బిందువు
నా గుండెల్లో వుంది —
ఇంతకూ నేనెవరో తెలుసా..
నేను 'క్రమశిక్షణ'ను
క్రమము తప్పని రక్షణను.

— రామా చంద్రమౌళి

రెండు దినాల తరవాత పోదామని నిశ్చయించుకున్నారు ... గూడెంలో తెలిసిన అందరితోనూ చెప్పేరు ... యీ వార్త పెద్దకాపుకి పుల్లిగాడు చేరవేసేడు ... "ఆడు యిసాపట్నం యెలితే పెద్ద కలక్టర్ దొరకి రిపోర్టిస్తే యీ భూమి దున్నడానికి మల్లా తయారాయిపోతడేమో ? ... యీడందుకే ఎల్తున్నాడు..." అన్నాడు పైడమ్మని చిక్కించుకోలేని కసితో పుల్లిగాడు.

"అట్టాగా ?" అన్నాడు పెద్దకాపు.

ఆరోజు వచ్చింది. తెల్లవారుజామునే నడిచి చీపురుపల్లి వరకూ వెళ్లి అక్కడ బసెక్కి వెళదామనుకున్నారు. ముందు రోజు, ఇంట్లో ఉన్న బిందెలని (దొంగతనం కాగా మిగిలినవి) గిన్నెలనీ గోనెసంచిలో పట్టుకెళ్లి చీపురుపల్లిలో అమ్మేసి వచ్చేడు రామన్న. ఇరవై రూపాయలొచ్చేయి... వాటి ఖరీదు అరవై అయినా ఉంటుంది. అన్ని ఏర్పాట్లూ అయేయి ఆ రాత్రి శివన్న ఇంట్లో తిన్నారు...

ఇంటికొచ్చి పడుకున్నారు... రామన్నా, సింహాద్రీ పైన పడుకున్నారు. డబ్బుందని పైడమ్మ లోన పడుకుంది. డబ్బు మొలదగ్గర చీర మడతలో దాచింది అదమరిచి నిద్రపోయేరు.

చీకట్లో ఒక ఆకారం సడిలేకుండా రావడం, గుడిసెకి నిప్పంటించడం ఎవ్వరూ గమనించనంత వేగాన జరిగింది... గుడిసె బాగా అంటుకున్నాక, అంటించిన పుల్లిగాడే ముందుగా కేకలు పెట్టేడు... "అగ్గి .. అగ్గి ! గుడిసంటుకున్నదిరో !" అని... రామన్న గుడిసె తగలబడిపోతోంది. మంటల కాంతిలో పట్టపగలులా అయింది. కర్పూరం మండినంత వేగంగా కాలిపోయింది గుడిసె..

కాలిపోతున్న చీరతో పైడమ్మ పరుగు పరుగున బైటకు వచ్చింది ..

రామన్న ఆ మంటలు ఆర్పబోయేడు. "అమ్మా ! ఓలమ్మా ! నీ సీర కాలిపోతన్నాదే !" సింహాద్రి అమ్మ దగ్గరకి పరుగుతీసేడు... చీర విడతియ్యాలి కాని లోన లంగాలన్నా లేని పైడమ్మ చీర విడిచీలేకపోయింది . రామన్న పిచ్చివాడిలా పైడమ్మని పట్టుకొని ఆర్పబోయేడు... కాని ఆరలేదు.. ఆమె ఒళ్లు కాలిపోతోంది. నిర్జీవంగా కేకలేస్తూ పరుగులు తీసింది... అలసి క్రిందని పడింది ఇంతలో ఒక కుండతో నీళ్ళు తెచ్చి ఆమెమీద ఒంపేడు పుల్లిగాడు మంటలు ఆరిపోయేయి.. ఒళ్లు బొబ్బలుతేరి పైడమ్మ ఉదయానికి ప్రాణాలు వదిలింది..

"ఒలే పైడీ!... నన్నొగ్గిపోనావే ! ఈ మాయదారి మడుసులమద్దె మమ్మలొగ్గిపోనావే ?" రామన్న ఆడదానిలా ఏడ్చేడు. సింహాద్రి, తల్లి శవం మీద పడి ఒకే పనిగా కేకలు పెడుతున్నాడు. "అమ్మా ! ఓలమ్మా ! నన్నొగ్గిపోనావే ఓలమ్మా...! నానూ సచ్చిపోతానే !"

గూడెంలోని వాళ్లంతా చందాలు వేసుకొని పైడమ్మకి అంత్యక్రియలు జరిపేరు.. సాగుబడి లేకుండా పడున్న ఆ తాతలనాటి పొలంలోనే, పైడమ్మ అస్థికలు కలిసిపోయేయి.

5

రెండు మానవాకారాలు, ఒకటి పెద్దదీ, రెండోది చిన్నదీ, ఒకటే వెలుగూ లేని ఆ సంధిలో కాలిబాటని నడుస్తున్నాయి వేగంగా... వెనుకనించి విపత్తు తరుముకవస్తున్నట్టు పరుగులీస్తున్నాయి.


"యేగం యేగం నడవరా.. మనం కనిపిస్తే సంపుతారు పెదకాపు మడుసులు."

చిన్న ఆకారం పరుగుతీస్తోంది "అమ్మని సంపినారు .. మనల్నీ సంపుతార్రా అయ్యా ?"

శివన్నకి కబురు తెలిసింది . రామన్నని ప్రాణాలతో ఊరునించి పోనివ్వరని . వాడు బతికుంటే భూమిమీద వాడికి హక్కుంటుంది

శివన్న, రామన్ననీ, సింహాద్రినీ ఆ రాత్రి ఎవరికీ తెలియనిచోట దాచేడు "సీకట్లో ఎలితే పెమాదం తెల తెల్లవోరుతూవుంటే బేగి బేగెల్లిపోతే బాదనేదు" అన్నాడు శివన్న

ఆ రాత్రి రామన్నకోసం నలుగురు మనుష్యులు


రంజిత్ కుమార్ సమర్పించు
ఆర్. కె. ఆర్ట్ ప్రొడక్షన్స్
మనవూరి కథ
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: కె. హేమాంబరధరరావు

కర్రలు పట్టుక వెతికేరు, పిచ్చికుక్కకోసం వెతికినట్టు. కాని రామన్న దొరకలేదు.

గడ్డికుప్పల్లో దాగున్న యిద్దర్నీ తెల్లవారు జామున శివన్న ఊరి అవతల వరకూ తీసుకవెళ్లి వదిలిపెట్టి, రామన్న చేతిలో పదిరూపాయల కాగితం వుంచి, "జాగర్తగెళ్లు నేస్తం! సింహాద్రిని కాపాడుకో! ఆడే సదువుకొని, పెద్దోడయి, నిన్నూ, నన్నూ సూడాల!"

"ఈ దొరల కొలువుల్ల మన బతుకు లింతేరా శివన్నా!" రామన్న ఏడ్చేడు, శివన్నని కౌగిలించుకుని.

"యెల్లు ... బేగెల్లిపో!" శివన్న వీడ్కోలు చెప్పేడు.

ఇప్పుడీ రెండు మానవాకారాలూ దౌడు తీస్తున్నాయి.

"అమ్మ మనకింక లేదురయ్యా! అమ్మా! ఓలత్తల్లీ!" సింహాద్రి అమ్మని ఊళ్లో వదిలి వెళిపోతున్నట్టు ఏడ్చేడు.

"పల్లకోరా సింహాద్రీ ... పల్లకో!" కొంత దూరం నడిచేరు. ఇంతలో...

దూరంనించి, వెనుకగా అడుగుల సడి! ఎందరో పరుగెడుతున్నట్టు ... తరుముక వస్తున్నట్టు! సింహాద్రిని భుజంమ్మీద వేసుకొని, తుప్పలలోపడి వెళ్లి, మామిడిచెట్టు చాటున కదలకుండా నిలబడ్డాడు రామన్న.

పెద్ద చేపాటి కర్రలు పట్టుకొని నాలుగు మానవాకారాలు వెతుకుతున్నాయి వాళ్లకోసం. అక్కడ ఆగి చీకట్లో వెతికేయి.

"ఇక్కడే మాట లినబడ్డాయి. ఏడ మాయ మయినారు?" ఒక గొంతు.

రామన్నకి బతకాలన్న కోరిక పోయింది పైడమ్మ పోయేక బతికి ఏం లాభం? చెట్టుచాటు నుంచి బయటపడి ముందుకొచ్చేడు. "సంపండ్రా! నన్నూ నా బొట్టెడ్నీ సంపండ్రా! బతికి నాబం ఏటుందిరా మాకు..!" పెద్ద కేకపెట్టేడు.

"హమ్మయ్య! దొరికినాడు! నేన్రా సింహాద్రీ శివన్నని! ఆళ్లు నిన్నొగ్గరని తెలిసి, గూడెంలోని మనోళ్ల నెంటేసుకొచ్చినా! పద ... నిన్ను పెద్ద రోడ్డెక్కిస్తాం!"

కొలువు

రామన్న భళ్లున ఏడ్చేసేడు. "శివ్వన్నా ...! నీ రుణం తీర్చుకోలేన్రా..."

పెద్దరోడ్డు ఎక్కేసరికి తెల్లవారింది బళ్లూ, లారీలూ, బస్సులూ వెళ్తూ వస్తున్నాయి.

"ఇంక మీరెల్లండన్నా! నాకింక బెంగనేదు!" రామన్న సెలవు పుచ్చుకున్నాడు...

అందరూ సింహాద్రిని ఎత్తుకొని బుగ్గలు ముద్దు పెట్టుకున్నారు... "పెద్దోడివై... దొరవై... మా బాదలు తీరసాలిరా సింహాద్రీ!" అన్నాడు శివ్వన్న...

"అట్టానే మావాం..!" సింహాద్రి అన్నాడు... వాడి మనస్సులో ఏదో దృఢనిశ్చయం.

సింహాద్రి ప్రక్కని నడవగా రామన్న ముందుకి సాగేడు...

సింహాద్రి మనస్సులో అమ్మ రూపం చిరునవ్వులతో కనిపిస్తోంది.. తాసిల్దారు దొర రూపం కూడా కనిపిస్తోంది... "దొరనాగవాల!" అనుకున్నాడు... ఆ లేతమనస్సుతో ఈ అన్యాయానికి ప్రతీకారం చెయ్యాలన్న కోరిక మొలకెత్తింది.. "సదువుకోవాల.. దొరనాగవాల..." అదొక్కటె వాడి కోరిక...

"నీ పేరు రామన్నకదూ?" గూడుబండి లోంచి వచ్చిన స్త్రీ కంఠం విని ఉలికిపడ్డాడు సింహాద్రి...

"ఔనమ్మా!" గూడుబండిలోని ముసలావిడని గుర్తుపడదామని ప్రయత్నించేడు.

"ఆ బొట్టెడు సింహాద్రికదూ?"

"ఔనుతల్లీ... తమరెవురు?"

"మరిసేపోనావా? ఆ దినం సీపురుపల్లెడుతూ దార్లో కల్సినాం?"

"గుర్తుందమ్మా.. ఏడకెళ్తున్నారు..." ఎవరో ఆప్తులు కనిపించినట్టు ఆనందిస్తూ, ఆమె ప్రక్కనే కూర్చున్న యువతిని చూస్తూ అడిగేడు

యువతి ముఖం విచారంగా ఉంది.. ఆనాటి చాకు చూపులు లేవు...

"నువ్వేటిలాగయిపోనావు? బొట్టెడేటిలా గయిపోనాడు?" ముసలావిడ అడిగింది.

రామన్న చెప్పేడు... దుఃఖంతో గొంతు పూడ్చుకపోయింది.

ముసలావిడ ఆశ్చర్యంగా విన్నది... యువతి సానుభూతితో విన్నది... ఆఖరికి నిట్టూర్చి అన్నది. "మనందరి బతుకులూ ఒక్కనాగే ఉన్నాయి బాబూ! ఈ పిల్లనా రోజు దిగబెట్టినానా? నలుగురూ బుద్ది సెప్తే ఏలుకుంటానన్నాడా? నెల తిరక్కుండ ఎవుర్తినో ఎంటేసుకొని ఊరొదిలిపోనాడు... అయిపునేదు. అక్కడుండి ఏటి జేస్తాడని ఇంటి కొట్టుకపోతన్నాను!"

రామన్న సానుభూతి వ్యక్తపరిచేడు.

"మరాడ్ని వొదిలివాలిసిందే... ఏటి జేస్తాం కరమ..! బొట్టెడ్ని బండిలో ఎక్కించు...నువ్వూ బండిలో కూకో బాబూ! అలిసిపోనావ్!" ఆమె అంది రామన్నని ఆదరంగా చూస్తూ...

రామన్న యువతి కళ్లలోకి చూసేడు.. ఆమె చిరునవ్వు నవ్వి కళ్లతో సమ్మతి తెలిపింది...

రామన్న కాదనలేదు.

బండి ఆగింది

సింహాద్రిని అందించేడు ... యువతి అందుకుంది.

రామన్న బండివాడి ప్రక్కనించి ఎక్కి ముందుకు కూర్చున్నాడు

బండి కదిలింది

రెండు మానవ సంసారాలు ఎక్కడివో వచ్చి ఆ బండిలోని గూటికింద చేరి, ఒకటయి, భవిష్యత్తులోకి సాగిపోయేయి.

(అయిపోయింది.)

అంకితం

నా గురుతుల్యులు కీ. శే. పులగుర్తి రామలింగస్వామి, బుర్రా అప్పారావు, పంతుల శ్రీరామశాస్త్రిగార్లకూ, స్వర్గీయులు నా తండ్రిగారైన మంథా శ్రీరాములుగారికీ, వారి ఆత్మలకు శాంతిని కోరుతూ

— రచయిత

గౌరమ్మా... రెండు షెడ్యూల్స్ పూర్తి!

గజానన చిత్ర పతాకం క్రింద ఎన్. పుష్పరాజ్, యం. బసిరెడ్డి నిర్మిస్తున్న "గౌరమ్మా – నీ మొగుడెవరమ్మా" చిత్రం యిప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తయింది. అంటే దాదాపు 7 రీళ్ల చిత్రం తయారైంది.

కళాభినేత్రి కథానాయికగా నటిస్తున్న యీ చిత్రంలో ఆమె పాత్ర సరికొత్త పంథాలో నడుస్తుంది, మాస్ + క్లాస్ అప్పీలు వున్న యీ పాత్రకు జోడుగా రామకృష్ణ నటిస్తున్నాడు. జయసుధ, ప్రభాకరరెడ్డి ముఖ్య పాత్రల్లో కన్పిస్తారు.

చిత్రానికి మకుటం పెట్టడంలో నిర్మాతలు ఎంతో ముందు జాగ్రత్త వహించారని చెప్పొచ్చు. చిత్రం పేరు వినడానికి, చదవడానికి, పదే పదే

సినిమా

(25వ పేజీ తరువాయి)

చెప్పుకోవడానికి సులభంగా వుంది. అ, ఆల (అక్కినేని, ఆదుర్తి) కాంబినేషన్‌లో విక్టరీని సాధించిన చిత్రం "మూగమనసులు." ఆ "మూగ మనసులు" చిత్రంలో హిట్ అయిన ఆత్రేయగారి పాటల్లో "గౌరమ్మా – నీ మొగుడెవరమ్మా" ఒకటి. అలాంటి బహుళ ప్రజాదరణ పొందిన గీతం యొక్క మొదటి చరణం గజానన చిత్ర వారి చిత్రం పేరు కావడం శుభసూచకం కాదా?

దీపక్ కృషి

"పచ్చని సంసారం", "పండంటి కాపురం", "గాంధీ పుట్టిన దేశం" మున్నగు చిత్రాలు దర్శకుడిగా లక్ష్మీదీపక్ అంతస్తును పెంచాయి. ఆపై వచ్చిన "ఇంటికోడలు" చిత్రంగూడా ప్రజాదరణ పొందింది. కొన్ని చిత్రాలు దెబ్బ తిన్నందువల్ల ఒక దర్శకుడ్ని చిన్నచూపు చూడడం అవివేకం. చిత్రం ఫెయిల్ అవడానికి ఎన్నో కారణాలు వుంటాయి.

ఈమధ్య విడుదలైన అనంతలక్ష్మీ వారి "ఈకాలపు పిల్లలు" చిత్రం చూచినపుడు, లక్ష్మీదీపక్ కృషి, పట్టుదల, శక్తిసామర్థ్యాలు ప్రతి ఫ్రేములో కన్పిస్తాయి. ప్రతి సన్నివేశాన్ని ఎంతో సూక్ష్మదృష్టితో పరిశీలించి షూట్ చేసినట్టు బోధపడుతుంది. మళ్లీ లక్ష్మీదీపక్ ప్రతిభ ప్రకాశంగా ప్రకాశిస్తుంది "గౌరమ్మా – నీ మొగుడెవరమ్మా" చిత్రంలో. మనకున్న వర్థి దర్శకుల్లో దీపక్ ఒకరు.


శ్రీనివాస్


గోద్రెజ్ నుం
క్రొత్త
టర్కిష్ బాత్
Godrej ®
Turkish Bath
Luxury Soap
ఒక ఉన్నతమైన
సబ్బు నమ్మలేని ధరలో కేవలం
Re.1·00 (పన్నులు అదనం)
గోద్రెజ్ వారు మాత్రమే మీకు అంత తక్కువ ధరలో ఎక్కువ
నురుగు నిచ్చే...ఎక్కువ నిలువ ఉండే...తాజాదనము నిచ్చే
సువాసనతో ఉండే సబ్బును అంద చేయగలరు.
గోద్రెజ్ వారి టర్కిష్ బాత్
Interpub'GTB'1/75/TEL

తీర్థ యాత్రలు

ధర్మపథం

బులుసు
వేంకట రమణయ్య



ప్రతిభాశాలియైన ఒక భగవద్భక్తుడు పుణ్య స్థలాలకు తీర్థయాత్రార్థం పోతూ ఉండడం చూచి ఒకడు "స్వామీ! మీరు పవిత్ర స్థలాలకు యాత్రలకు పోతున్నారు. భగవంతుడు సర్వవ్యాపి అన్ని స్థలాలలోనూ ఉంటున్నాడుగదా! అలాంటప్పుడు ఒక స్థలం పవిత్రమనీ మరొకటి అపవిత్రమనీ, ఒకటి మంచిదనీ. మరొకటి చెడ్డదనీ అనుకోవచ్చునా? అన్నీ సమానమేగదా?" అని ప్రశ్నించాడు.

అతడు వెంటనే 'సరే భగవంతుడు అందరిలోనూ ఉన్నాడుగదా! వీడు మంచివాడనీ, వీడు చెడ్డవాడనీ చెప్పవచ్చునా? అందరూ సమానులేగదా! అయినా మనం అలా భేదం లేకుండా చూస్తున్నామా?' అని ఎదురుప్రశ్న వేశాడు.

ఎదుటివ్యక్తి ఏమీ జవాబు చెప్పలేక పోయాడు.

తర్వాత ఆ భక్తుడు ఇలా వివరించాడు—

"అప ఏవ ససర్జాదౌ"— భగవంతుడు మొదట జలాన్నే సృష్టించాడుగదా! వివిధ స్థలాల్లో ఉన్న నీరు ఒక్కమాదిరిగా ఉందా? కొన్నిచోట్ల నీరు ఉప్పగా ఉంటుంది. కొన్ని చోట్ల ఒంటిమీద పోసుకోడానికి కూడా తగివుండదు. కొన్నిచోట్ల దుర్గంధపూరితమై ఉంటుంది. కొన్నియెడల బురదగా ఉంటుంది. కొన్ని చోట్ల అతి మధురంగా ఉంటుంది.

ఇలా వేర్వేరు రీతులుగా ఎందుకు ఉండాలి. దేవుడు ఇన్ని రకాల జలాలను సృష్టించివున్నాడా? లేదే. అయినా ఈ భేదం ఎందుకు వచ్చిందని ఆలోచిస్తే కారణం తెలియకపోదు. ఉపాధిభేదాన్నిబట్టే జలానికి ఈ భేదం ఏర్పడింది అంటే— ఆ యా ప్రదేశాలనుబట్టి జలానికి ఆ యా గుణాలు వచ్చాయి. నీరు ఏ రంగు సీసాలో ఉంటే ఆ రంగే దానికి ఉన్నట్లు కానవస్తుంది. వాస్తవానికి నీటికి రంగుగాని రుచిగాని, వాసనగాని లేవే దుకదా!

స్థలాల విషయంలో కూడా ఇదే పద్ధతిని గ్రహించాలి.

సలక్షణమైన రూపం ఉన్నచోట మంచి గుణాలు వుంటున్నమాదిరిగా పరిశుద్ధత పవిత్రత ఉన్నచోట భగవంతుడు ఉంటాడని ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలు, పవిత్రములైనవనీ, పుణ్యనదులు దేహమాలిన్యాన్నే కాకుండా ఆంతరంగికమైన మాలిన్యాన్నికూడా పోగొట్టగలవనీ పెద్దల అభిప్రాయం అవి సుందరమైన ప్రకృతి దృశ్యాలతో జనసామాన్యపు మనస్సులను బాగా ఆకర్షిస్తూ ఉంటాయి. అట్టి స్థలాలను దర్శించినట్లయితే మనస్సుకు ప్రశాంతి కలుగుతుంది. అందువల్ల ఇతర స్థలాలకంటె ఇట్టివాటికి విశిష్టత ఉన్నది. ఎంతో వ్యత్యాసమూ కానవస్తుంది.

భగవంతుడు సర్వవ్యాపి అనే విషయాన్ని పుచ్చుకుని మంచి చెడ్డల వ్యత్యాసం లేకుండా అందరూ ఒక్కటే అనే రీతిని సర్వస్థలాలూ ఒక్కటే అనీ, పుణ్యస్థలాల ప్రత్యేకత ఏమీ లేదనీ అనుకోవడం భ్రాంతిమూలమే కాని యథార్థం కాదు.

చక్కని అభిరుచిగలవారికి నిజమైన పొదుపు

రికరి
ఇన్‌స్టెంట్



టీ-స్పూన్‌లో సగంపొడి మాత్రమే వాడండి
(అభిరుచిని అనుసరించి ఎక్కువ తక్కువ చేసుకోండి)



50 గ్రాముల సీసాకు
37 కప్పుల కాఫీ

మరే యితర 50 గ్రాముల సీసా ఇచ్చేదానికన్నా 7 కప్పుల కాఫీని ఎక్కువ ఇస్తుంది రికరి. కారణం—రికరి చిక్కదనం. అంతేకాదు. పొదుపు చేసేమార్గం కూడా.

మరింత చిక్కదనం,
మరింత పరిమళం



ఎక్కువ రుచి, ఘుమాళింపు ఉండేటట్టుగా తయారీ. కనుక మంచి చిక్కని, రుచికరమైన కాఫీ ఒక కప్పు కావాలంటే, తక్కువ రికొరీ వాడితే చాలు.



ఇప్పుడు మీ రికరీ ధర చాలా తక్కువ!

50 గ్రాముల సీసా ధర 50 పైసలు తగ్గించబడింది—నిజం.

రికరి ఇన్‌స్టెంట్ దాదాపు డికాక్షన్ కాఫీ ధరకు డికాక్షన్ కాఫీ రుచినిస్తుంది

NRCM-27 75TEL

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

టి వి. బి. ఆర్ కడప

అభ్యుదయ రచయితలమంటూ స్త్రీల రచనలు చేయకూడదంటారెను?

ఏం? ఒక్క పురుషులే అభ్యుదయ కాముకులా?

ఎస్ ఏ. డి జనగామ

మిమ్మల్ని రెచ్చగొట్టాలనేగాని కొందరు అడిగే ప్రశ్నలలో అర్థమే ఉండదు.

అమ్మయ్య! ఇన్నాళ్ళకేనా నో ప్రశ్న నిజం గ్రహించి చెప్పినందుకు నాకు సంతోషంగా ఉంది సోదరీ, రెచ్చగొట్టే మన్ని బదులు చదువుకొని మండిపడతారు

కె. ఆర్. కె. జనగామ

మీరు కోరనట్లు, మీకు అమోఘ వాక్కు భగవంతుడు ప్రసాదిస్తే మీ మొదటి కోరిక ఏమిటి? మీ మొదటి టార్‌జెట్ ఎవరు?

భగవంతుడు మాత్రం కాడు! ఆడవాళ్ళలో భస్మాసుర లుంటారా?! ఉండరు.

కె. ఆర్. ఎల్. ఖర్గపూరు

ఇంట్లో భార్యను గౌరవించలేరు. కాని పైవాళ్ళని చెల్లెళ్ళగా భావిస్తున్నమంటూవాళ్ల ఇండ్ల చుట్టూ తిరిగే మగవాళ్లని ఏమనుకోవాలి?

ఏమీ అనుకోనక్కరలేదు. ఈ సంగతి గుర్తించితే చాలు

ఎస్. కె. పి. పాలకొల్లు

స్త్రీకి అహంభావం, ఆడంబరం, అసూయ లక్షణాలు పెట్టని ఆభరణాలు. ఏమంటారు?

అంటే వీటిని కొన్ని నగలు స్త్రీలు ధరిస్తే తప్పించి నిజమైన నగల విలువ గుర్తింపబడదం గదా?! చూడండి ఆత్మ విశ్వాసం కొంతంత స్వాతిశయాన్ని, అవకాశం కొస్త ఆడంబరాన్ని, పోటీ కొస్త అసూయని ఆడదానికే కాదు ఎవరికేనా ఇస్తుంది. అంచేత యివి పూర్తిగా దుర్గుణాలని అనుకోనక్కరలేదు.

వై. ఓ. పి ధర్మవరం

వరకట్నం తీసుకోవద్దని మగవారిని చంపుక తింటున్నారేగాని నగలు, చీరెలు యిమ్మని మగ వారిని చంపుకతినవద్దని ఆడవారికి సలహ యివ్వరెందుకు?

ఇచ్చి ఏం ప్రయోజనం? 'నా కొడుకు చదువుకి బోలెడు ఖర్చయింది'దంటూ ప్రారంభించి, అతని ద్వారా తీరని కోరికలన్ని తీరాలని తల్లిదండ్రులు, ఎలాగా జీవితాంతం పోషించాలి, వచ్చినంతవరకు రాబట్టడంలో తప్పేముందని ఆలోచించే పెళ్ళికొడుకులు. ఎలాగో అలాగ పెళ్లి అయితే చాలనుక నే వెన్నెముక లేని ఆడ పిల్లలు.. వీళ్లలో ఎవరూ తమకితామై నిర్ణయాలు చేసుకోడంగాని, వాటిపై ఆచరించి తమ నమ్మకలను అమలుజరపడంగానీ, చేసే ధైర్యం చెయ్యరు ఎందుకో తెలుసా? భయం. 'ఏమో ఎటొచ్చి ఏమైనా మనని అంటారు. 'ఎందుకొచ్చిన బెడద అని నిమ్మకు నీరెత్తినట్టు మాట్లాడక వూరుకుంటారు? అంచేత పౌరుషం లేని వాళ్లకి కట్నం తీసుకోడం సిగ్గుచేటని చెప్పినా లాభంలేదు పౌరుషం కలవారికే గొడవాలేదు.

ఎన్. వి మద్రాసు

నేను ఇంటర్ తెలుగు మీడియమ్‌లో చదివాను. ఇంగ్లీషు బాగా మాట్లాడాలంటే ఏం పుస్తకాలు చదవాలి. నా చుట్టూ వాళ్లంతా బాగా మాట్లాడుతూంటే సిగ్గుతో మాట్లాడ్డం రాక బాధగా ఉంది.

ఏ భాష అయినా బాగా రావాలంటే మాట్లాడేయడమే దారి. తప్పులు వస్తాయని భయం మానేసి వచ్చింది మాట్లాడ్డం అలవాటు చేసుకో. ఒక్క రెండు నెలలో నీ స్నేహితులకంటే బాగా మాట్లాడటం ప్రారంభిస్తావు.

వారఫలం

మహేష్

11 6 1976 శుక్రవారం మొదలు 17-6-1976 గురువారం వరకు

మేషం :— వృత్తిలో ప్రయాస కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు-ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

మిధునం :— వ్యాపారంలో పోటీవారిపోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం :— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఎవరితోను వాద ప్రతివాదాలు తగవు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం :— స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు-వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్

నీలిమాకాశమో నీలిమార్ణవమో
ఏది గంభీరమో వివరించగలమా ?
స్వచ్ఛ శీతల సుహాసాయత్తమైన
నరుని ఆంతర్యమో వర్ణించగలమా ?

తుల :— ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం :- వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు-విలాస వస్తువులు కొంటారు కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు-ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.


మకరం :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వృత్తిలో ప్రయాస కలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కుంభం :— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

మీనం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు బాగుంటాయి. స్త్రీలకు-పుణ్యకార్యాలు చేస్తారు. అలంకార వస్తువులు కొంటారు ●

దేశ సౌభాగ్యంకోసం ప్రభుత్వోద్యోగులు,
ప్రజలు ఏకమై పనిచేయాలి.


కొత్త సీరియల్	బాంధవ్యాలు	పై వారమే!



విజయవంతమైన బాధాహారిణి

శాలోఫెన్ బాధా నివారణ మాత్రలు తలనొప్పులను అతి త్వరగా తగ్గించి ఉపశమనం కలిగించడానికి ప్రత్యేక యోగంతో సూత్రీకరించబడ్డాయి. శాలోఫెన్ బాధా నివారణ మాత్రలలో అతి అమోఘంగా నొప్పులను పోగొట్టే ఆస్ప్రిన్ ఉంటుంది. ఈ ఆస్ప్రిన్ ఫెనాసిటిన్‌తో మరింత శక్తివంతం చేయబడింది—అంటే తలనొప్పులు, ఒలుబులు, పళ్ళ నొప్పి, ఫ్లూ జ్వరాలు, ఒళ్లు నొప్పులు అతిత్వరగా తగ్గిపోతాయి

శాలోఫేన్ బాధా నివారణ మాత్రలు ఏళ్ల తరబడి ఇంటి మందులకు విశ్వాసాన్ని ఆర్జించిన అమృతాంజన్ లిమిటెడ్‌వారే తయారుచేస్తున్నారు—ఇంతకీ శాలోఫేన్ మాత్ర వెల 7 పైసలు మాత్రమే



సాలోఫేన్—అమోఘమగు నిరపాయకరమైన నొప్పుల నివారిణి

SAA/AMS/1999 TEL

అమృతాంజన్ లిమిటెడ్‌వారి నమ్మకమైన తయారీ

ఓ కవిత కథ



బి. వి. ఆర్. బాబు

"నమస్కారం మాష్టారూ"

ఆ పిలుపుకు తలెత్తి అద్దాల లోంచి చూశారు రాఘవయ్యగారు.

"ఎవరూ, సత్యమా ... ఎప్పుడొచ్చావు నాయనా పట్నం నుంచి?" ఆప్యాయంగా అడిగారు రాఘవయ్యగారు.

"ఉదయమే వచ్చాను మేష్టారూ." ఆప్యాయతతో పలించిపోయాడు సత్యం.

"బాగా చదువుతున్నావా? మళ్ళీ ఎప్పుడు మీకు కాలేజీ తెరుస్తారు?"

"సంక్రాంతి వెళ్ళగానే, మూడో రోజు మాష్టారూ"

"ఏమిటో నా దగ్గర చదువుకున్న వాళ్ళల్లో నువ్వొక్కడివే బాబూ ఈ మాత్రం వృద్ధిలోకి వచ్చింది. ఏదీ, మిగిలిన వాళ్ళంతా, పదోక్లాసు, ఇంటర్మీడియట్‌తోనే ఆగిపోయారుగా ... అవునూ, ఇంతకీ మీ నాన్నగారేమంటున్నారు? ఈ సంవత్సరమన్నా నీ పెళ్ళి చేస్తారటనా లేదా?"

సిగ్గుపడిపోయాడు సత్యం.

"ఇప్పుడే ఏం తొందరొచ్చింది మాష్టారూ! నాకూ ఇప్పుడప్పుడే చేసుకోవాలని లేదు. పైగా యింట్లో చెల్లాయి ఉంది కదా ముందు దానికి చేసేంతర్వాతే",

వో కవిత కధ

"అవును మీ చెల్లెలికేమన్నా సంబంధాలు చూశారా...లేక చూస్తున్నారా?"

"ఇప్పుడిప్పుడే చూస్తున్నారు మాష్టారూ మొన్న ఆ పెద్దిరెడ్డిపల్లె సంబంధం చూసొచ్చారు. అందరికీ నచ్చింది ఆ సంబంధం. పోతే కట్నం విషయం నాన్నగారు మాట్లాడాలి."

ఆ గురు శిష్యుల మాటలలో కాలం దొర్లిపోయింది.

"కవిత ఇంట్లో లేదా మేష్టారూ?' ఉన్నట్లుండి అడిగాడు సత్యం.

"లేదు బాబూ, పిల్లకేమన్నా పెళ్ళిందేమో. ఏమిటో బాబూ. దాని భవిష్యత్తును తలుచుకొంటేనే భయం వేస్తున్నది. కొడిగట్టిన ఈ దీపం ఎన్నాళ్లు వెలుగుతుంది? నేను పోతే, దాని జీవితం అంతా చీకటి అవుతుందేమోనని దిగులుగా ఉంది. వాళ్ల పిన్ని సంగతి నీకు తెలుసు కదా! నేనుండగానే అంతంత మాత్రం ఇక నేను కూడా పోతే...దానికి చూద్దామా అంటే అయిదో క్లాసు పైన చదువు చెప్పించలేదు. ఆ తల్లి లేనిపిల్ల భవిష్యత్తు ఏమిటో" భారంగా నిట్టూర్చారు రాఘవయ్యగారు.


"అలా అనకండి మాష్టారూ. పోనీ కవితకు మళ్లీ పెళ్లి చేస్తే ..." అర్ధాంతరంగా ఆగిపోయాడు.

"మళ్లీ పెళ్లి. హుఁ, ఈ రోజుల్లో ఎవరు బాబూ అంత ఉదారవంతులు. భర్త చనిపోయిన తరువాత ఆమెను మళ్లీ పెళ్లి చేసుకొంటే ఈ లోకం కాకుల్లాగా పొడుస్తుంది. దానిని తట్టుకొని నిలబడగలిగే ధైర్యం కావాలి."

"అదంతా మీ కెందుకు మాష్టారూ. ఎవరైనా ఒకవేళ కవితను చేసుకుంటామని ముందుకొస్తే మీకేమన్నా అభ్యంతరమా మాష్టారూ?"

మాష్టారు సమాధానం కోసం ఆత్రంగా నిరీక్షిస్తున్న ఆకళ్లలోకి చూసిఉంటే, అతని ఉద్దేశ్యం గ్రహించేవారేమో.

"బిడ్డ జీవితం బాగుపడుతుంటే, ఏతండికి అభ్యంతర ముంటుంది నాయనా" ఎటో చూస్తూ ఇంకా ఏదో అనబోతున్న మాష్టారు ఠక్కున ఆపేయడంతో వెనక్కి తిరిగి చూశాడు.



అప్పుడే నీళ్ల బిందెతో, గేటు తోసుకొని వస్తున్న కవితను విస్ఫారిత నయనాలతో చూశారు సత్యం. ఎవరో వచ్చారనుకొని, తలవంచుకు లోపలికి వెళ్లబోయిన కవితతో "కవితా, ఇదిగో మన సత్యం వచ్చాడమ్మా" అన్నాడు రాఘవయ్య. తలెత్తి ఒకసారి చూసి లోపలికి వెళ్లి బిందె దించేసి, మళ్లీ వచ్చింది కవిత. "ఏం సత్యం బాగున్నావా, బాగా చదువుతున్నావా" ఆ ప్రశ్నల్లో జీవంలేదు. నిర్లిప్తంగా ఉన్నాయి అడగాలి కాబట్టి తప్పని సరిగా అడిగినట్లుంది.

"ఆఁ"

"ఎప్పుడొచ్చావు ఊరినుండి?"

"ఈ రోజు ఉదయమే"

"ఉంటావా ఇంకో పదిరోజులు?"

"సంక్రాంతి పండుగ వెళ్లిపోగానే వెళతాను"

తరువాత మళ్లీ కొన్ని క్షణాలు నిశ్శబ్దం వారి మధ్య రాజ్యం చేసింది.

"వెళ్తాను నాన్నా. లోపల పనిఉంది" అంటూ లోపలికి వెళ్ళిపోయిందామె.

"మరి వస్తాను మాస్టారూ, నేనుకూడా, చీకటి పడింది" అంటూ లేచాడు సత్యం.

"మళ్లీ అప్పుడప్పుడు కనిపిస్తుండవోయ్"

అన్న మాష్టారు మాటలకు

"అలాగే, మాష్టారూ" అంటూ బయలు దేరాడు సత్యం.

* * *

అదొక చిన్న పల్లెటూరు. ఆ ఊరికి మునసబు రంగారావుగారు. ఆయనకున్న ఒక్కడేకొడుకు సత్యం; ఒకే కూతురుశారద

ఆఊళ్లోనే మొట్టమొదట ఎలిమెంటరీ స్కూలు కట్టినప్పటినుంచీ, ఆ స్కూల్లో మేష్టారుగా పనిచేస్తుండేవారు రాఘవయ్యగారు. రాఘవయ్యగారి గురించి ఒక్కమాటలో చెప్పాలంటె, మంచి మనిషి, చాలా నెమ్మదస్తుడు. ఆ ఊరికి వచ్చాకనే ఆయనకు పెళ్ళయింది. భార్య శాంతమ్మ ఆయనకు తగ్గ ఇల్లాలు. ఎప్పుడూ నుదుట అర్థ రూపాయి బిళ్లంత కుంకుమతో లక్ష్మీదేవిలా కళ కళ లాడుతుండేది. కవిత పుట్టిన మరుసటి సంవత్సరమే శాంతమ్మకు టైఫాయిడ్ వచ్చి, ఆమెను దేవుడు తీసుకెళ్లిపోయాడు తరువాత పెద్దల బలవంతంమీద కవిత కోసం, నీలవేణిని మళ్లీ పెళ్లి చేసుకున్నారు.

సత్యంకన్నా కవిత రెండు సంవత్సరాలు చిన్న. చిన్నప్పట్నుంచి కూడా కవిత అందరితో కలిసేదికాదు. ఎప్పుడూ గంభీరంగా కూచుని ఉండే కవితను చూస్తూఉంటె మిగిలిన పిల్లలందరికీ కవితను పలకరించాలంటేనే జంకుగా ఉండేది. కాని సత్యానికి మాత్రం కవితను చూస్తుంటే ముచ్చటేస్తుండేది. సత్యం కూడా అదేవిధంగా ఎవ్వరితో కలిసి తిరిగేవాడుకాదు. అందుచేత, కొన్నాళ్లకు, సత్యానికీ కవితకూ మంచి నేస్తం కుదిరింది. చిన్నప్పుడు వారితో కలిసి ఆటకు ఇంకెవ్వరూ వచ్చేవారుకాదు. స్కూలుకు వెళ్లేటప్పుడూ, తిరిగి వచ్చేటప్పుడు పిల్లిద్దరూ ఎప్పుడూ ఒకజట్టుగా తిరిగేవారు. అప్పుడు సత్యం ఐదోక్లాసు చదువుతున్నాడు.

ఇలా వుండగా ఒక రోజు మాష్టారు, క్లాసులో పిల్లలకు పాఠం చెబుతున్నారు. ఇంతలో పక్కింటి ఆయన వచ్చి మేష్టారుకు ఏదో చెప్పాడు. మేష్టారు ఆ పూటకి క్లాసు వదిలేసి వడి వడిగా యింటికి వచ్చేశారు. ఇంటికి వచ్చాక సత్యానికి తెలిసింది. మేష్టారు అమ్మకి పక్షవాతం వచ్చి కాలూ, చెయ్యీ పడిపోయాయని...ఆ రోజు కవితకు ఏం జరిగిందీ తెలియకపోయినా, ఇంట్లో అందరి ముఖాల్లూ చూస్తే ఏదో జరిగిందని ఊహించుకొని ఏడవడం మొదలు పెట్టింది. అప్పుడే అటుగా వెళ్లిన సత్యం కవితను ఏడుపు మాన్పించి తమ యింటికి తీసుకు వచ్చేశాడు.

ఇద్దరూ పోయి దొడ్లో జామచెట్టు కింద కూచున్నారు.

నిదానంగా ఆమెకి ఒక జామకాయ ఇచ్చి అడిగాడు 'ఎందుకు కవితా ఏడుస్తున్నావు' అని.

"నాన్నవాళ్ళు నాకు పెండ్లి చేస్తారుట"

నాన్నా బొమ్మలు చెప్తుంటే విన్నాను."

ఆ పిల్ల కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

సత్యం కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి

"ఆఁ, నిజంగానా"

"అవును సత్యం"

"అవును పెద్దవాళ్లకేకదూ కవితా పెళ్లి చేసేది? నువ్వు అప్పుడే అంత పెద్దదానివయిపోయావా?" అమాయకంగా అడిగాడు సత్యం.

"ఏమోమరి, కాని పెళ్లయిపోతే, నేను యిక్కడ్నుంచి వెళ్లిపోవాల్సొంటుందిగా మొన్న పెళ్లయిన రాములమ్మ, అంతకు ముందు పెళ్లయిన హనుమాయమ్మ, సూరిగాడి అక్క...అందరూ వెళ్లిపోయారుగా. అందుకే ఏడుపొచ్చింది" మళ్లీ ఏడుపొచ్చేట్టుగా వుంది ఆ పిల్ల కంఠం.

"అవును కదూ, నేను ఆ విషయం ఆలోచించటం లేదు మరి" ఆలోచనలో మునిగిపోయాడు సత్యం.

* * *

రాత్రి యింట్లో భోజనాలప్పుడు ఉండబట్టలేక అమ్మని అడిగేశాడు సత్యం.

"అమ్మా,...మరే. కవితకు పెళ్లటగా, నిజమేనా?"

"ఏమిటి" అన్నట్టుగా చూశారు రంగారావుగారు.

"అవునటండీ, తను చనిపోయేలోగా, పిల్లదాని పెళ్లి చేయాలని వాళ్ల బామ్మ పట్టుబట్టి కూచున్నదట. రాఘవయ్యగారు నీలవేణమ్మ ఎంత చెప్పినా వినడంలేదట, చివరకు రాఘవయ్యగారు సరేనన్నారుట. నీలవేణమ్మగారి తమ్ముడున్నాడట ఒకతను, అతనికిచ్చి చేద్దామనుకుంటున్నారట."

ఇంక ఆ విషయం ప్రసక్తి మళ్ళీ రాలేదు.

మరునటిరోజు కవిత పరుగెత్తుకుంటూ వచ్చింది. ఆ పిల్ల మొహంలో చిరునవ్వులు చిందులు వేస్తున్నాయి.

"సత్యం, సత్యం, పెళ్లయినాకూడా నేను ఇప్పుడప్పుడే అక్కడికి పోనట. ఇక్కడే ఉంటానట."

"సరేలే, తర్వాతైనా వెళ్లిపోతావుగా." కవితకు పెళ్లౌతుందనే బాధ, ఆమె ఇప్పుడే వెళ్లిపోవడంలేదన్న సంతోషం రెండూ కలిసి ధ్వనించాయా కంఠంలో.

* *

తరువాత ఓ నెలకు కవిత పెళ్లైపోయింది. కవిత భర్త రామనాథం లావుగ్గా, పొట్టిగా గుండ్రాయి లాగా ఉన్నాడు. అతను

అదేదో ఊళ్లో పౌరోహిత్యం చేయిస్తూ ఉంటాడట. ఆ వూళ్లోనే ఒక దేవళంలో కూడా పూజ చేస్తుంటాడు. ఏదో భుక్తికి గడిచిపోతుంది.

అత్తవారింటికి వెళ్లిన కవిత, నాలుగు రోజులుండి వచ్చేసింది. వచ్చిన మరుసటిరోజు మళ్ళీ బడికి వెళ్లడానికి తయారవుతున్న కవితను చూచి 'అమ్మా, కవితా, ఈరోజు నుండి నీవు బడికి వద్దులేమ్మా. ఇంట్లోనే పిన్నికి తోడుండు' అన్నారు రాఘవయ్యగారు

నిశ్చేష్టితురాలైంది కవిత. ఆ పిల్ల కళ్ళలోనే నీళ్లు సుళ్ళు తిరుగుతున్నాయి. ఆ మొహం చూస్తే జాలి వేసింది నీలవేణికి.

"పోనీలేండి తీసికెళ్లండి, ఆఁ, ఇక్కడ చదివినా, ఎంతవరకు చదువుతుంది లెండి ఐదవక్లాసు వరకేగా."

"అదికాదు వేణీ, మీ తమ్ముడిని అడగాలి గదా" నసిగారు రాఘవయ్యగారు.

"ఆ సంగతి మీకెందుకు, మా తమ్ముడికి, నేను నచ్చచెప్తాను లెద్దురూ. అయినా మాత్రం ఆ పిల్ల మొహం చూడండి. పాపం, ఎంత ఆశగా చూస్తుందో" జాలిపడి పోయి,తమ్ముడిని గురించి హామీ ఇచ్చేసిందామె.

ఆ విధంగా కవితకు, ఎలిమెంటరీస్కూల చదువు సాగిపోయింది.

* * *

ఐదోక్లాసు అయిపోగానే, హైస్కూలు చదువు కోసమని సత్యం వాళ్ల మామ గారింటికి విశాఖపట్నం వచ్చేశాడు. అక్కడ అతనికి బోలెడంత మంది స్నేహితులు. ఇంత మంది స్నేహితులతో తిరుగుతున్నప్పుడు, పగలంతా కవిత గుర్తుకు రాలేదు కానీ, ఒంటరిగా ఉన్నప్పుడంతా కవితే గుర్తుకు వచ్చేది, గుండ్రని మొహం, చిన్న నోరూ, చక్రాల్లాంటి కళ్ళూ, చక్కగా దువ్వివేసు కొన్న రెండు జడలు, కవిత రూపమే కొన్నాళ్లు గుర్తుకు వచ్చేది. తరువాత, తరువాత ఎప్పుడన్నా గుర్తుకు వచ్చేది ...

ఆ మరుసటి సంవత్సరం సంక్రాంతి సెలవలకు ఇంటికి వచ్చేశాడు. వచ్చినరోజే ఎంతో ఆత్రంగా, కవిత కోసం వాళ్లింటికి వెళ్లిన సత్యానికి కవితను చూసేసరికి, ఏదో కొత్తగా అనిపించింది.

'ఏం మార్పు వచ్చిందా' అనుకుంటూ పరిశీలనగా చూసేసరికి సత్యానికి ఒళ్లు మండి పోయింది. ఎవరైన మొఖాన బొట్టు పెట్టుకోకపోతే సత్యానికి నచ్చదు అదేవిధంగా కవితను చూసేసరికి "ఛ! నీ కెన్నిసార్లు చెప్పాను బొట్టు పెట్టుకోకపోతే కోపం వస్తుందని. ఏం. కొంచెం మొహాన తిలకం పెట్టుకోడానికి నీ కంత ఒళ్లు బరువా" అని కోపంగా అడిగేశాడు


పాపం బిత్తరపోయి చూసింది ఆ పిల్ల.

'నేను పెట్టుకోకూడదటగా. నేను బొట్టు పెట్టుకుంటే మా పిన్ని తిట్టుంది"

"ఏం, ఎందుకని" ఏదో అధికారం ఉన్నట్టుగా గద్దించాడు సత్యం.

"మరే, మామయ్య చనిపోయాడుగా. అందుకని ఇక బొట్టు పెట్టుకోకూడదట మా పిన్ని చెప్పింది ... ..."

'ఆఁ, నిజంగానా,' అన్నాడు ఆశ్చర్యపోయి



ఓ మాంచి ముహూర్తం చూసి పెట్టండి సార్ !

మేం రిజిష్టర్ మేరేజి చేసుకోబోతున్నాం!!

తనకున్న జ్ఞానాన్నంతా కూడదీసుకుంటూ.

"మీమామయ్య అంటే మొన్న నిన్ను పెళ్లిచేసుకున్నాడే అయనేనా" అనుమానం తీరలేదు యింకా.

"అవును, అప్పట్నుంచే మాపిన్ని కూడా చాలా మారిపోయింది. అంతకు ముందు నన్ను ఎంతోబాగా చూసేది. కానీ ఇప్పుడు నేను కనపడితేనే చాలు కసురుకుంటుంది. తిట్టుంది. నేను శనిమొహాన్నట. నన్ను పెళ్లి చేసుకోబట్టే, మా మయ్య చని పోయారట"

ఇన్నాళ్లనుంచీ చెప్పుకోడానికి ఎవ్వరూ దొరకలేదేమో, పాపం, ఒక్కసారిగా అంతా సత్యంతో చెప్పుకొని ఏడ్చేసింది.

పాపం ఆ అమ్మాయిని చూసేసరికి, సత్యానికి చాల జాలేసింది. ఓదారుద్దామను కున్నాడు కాని "ఛ! తను ఇంకా చిన్న పిల్లాడేకదూ, పెద్దవాళ్లైతే ఓదార్చవచ్చు" అనుకుంటూ బోల్డంత జాలిపడిపోయాడు.

తరువాత ఆ సెలవల్లో కాని, ఎప్పుడు వచ్చినాకాని, కవిత ఎక్కువగా కనిపించేది కాదు, ఎప్పుడో ఒకటి రెండుసార్లు తప్ప; అదీ సత్యం మేష్టారింటికి వెళ్లినప్పుడే

కాలచక్రంలో రోజులు, వారాలు కాస్తా నెలలు, సంవత్సరాలుగా మారిపోయి తిరిగి పోయాయి. ఇప్పుడు సత్యం విశాఖపట్నంలోనే ఎం. ఏ. ఫస్ట్ యర్ చదువుతున్నాడు. సంక్రాంతి సెలవలకి ఇంటికి వచ్చేడు.

* * *

ఇల్లు సమీపించడంతో ఆలోచనల్లోంచి తేరుకుని ఇంటివైపు నడిచాడు సత్యం. అర్ధాత్రి భోజనాలయిం తరువాత పడుకొంటే నిద్రపట్టలేదు. ఏవేవో ఆలోచనలు వస్తున్నాయి.

కవితను తను పెళ్లిచేసుకొంటే? అమ్మా నాన్న ఒప్పుకుంటారా? ఊహుఁ! ఒప్పుకోరు కవిత అంటే జాలి ఉంది వాళ్ళకి. కానీ కోడలిగా ఒప్పుకుంటారా? అసలు కవిత ఒప్పుకుంటుందా? అదీ పల్ల కవిత ధోరణ చూస్తుంటే జీవితమంతా ఇట్టే గడిపేట్టున్నది. మాష్టారుగారు ఒప్పుకుంటారా! ఎంత కన్నకూతురు సుఖపడితే మాత్రం, తను కూడా లోకానికి భయపడాల్సిందేగా? కవిత, మాస్టారు ఇద్దరు ఒప్పుకుంటారనుకొంటే, తను చేసుకోవచ్చు. కానీ తన తల్లిదండ్రులు ఆలోచన మళ్ళీ మొదటికి రావడంతో నేరే దారి పట్టింది మాస్టారి సంగతి సరిపోయింది ఎలాగైతేనేం మాష్టారిని ఒప్పించవచ్చు. తన తల్లిదండ్రుల విషయం సరే వదిలేస్తే కవితను ఒప్పించాలి.

కవితను చేసుకొంటే; నాన్న ఇంట్లో నుంచి తరిమేస్తాడేమో. అప్పుడు ఎలా? కాబట్టి తనకు ఉద్యోగం దొరికేదాకా అగాలి అప్పటివరకూ ఈ విషయం ఇంట్లో చెప్పకుండా ఉండాలి.

ఇంతకీ అసలు కవిత ఒప్పుకుంటుందా అనేదే అసలు పశ్న ఆలోచనలు సరి, తెన్నూ తెలియకుండా పరిగెడుతున్నాయ్ ఆలోచిస్తూనే ఎప్పుడో నిద్దపోయాడు.

* * *

ఓ కవిత కథ

ఉదయం లేవగానే రాత్రి వచ్చిన ఆలోచన లన్నీ జ్ఞాపకం వచ్చాయి. తనకే నవ్వు వచ్చింది... సరే, వీలు చూసుకొని కవితనే అడిగ్గేస్తే సరిపోతుంది.

ఆ రోజు సాయంత్రం కోసం ఎదురు చూశాడు. పగలంతా భారంగా గడిచిపోయింది సాయంత్రం మేష్టారు గారింటికి వెళ్లేడు. మాష్టరుగారితో మాటాడుతున్నా కవిత కోసమే వెదుకుతున్నాడు కళ్లతోనే. ఆ రోజు కవిత అసలు కనిపించలేదు.

మరో రోజు కవిత కనిపించింది. రాఘ వయ్యగారిని సమయానికి ఎవరో వీధిలోంచి పిలిచారు. ఇదే సమయం. మెల్లగా పిలిచాడు "కవితా"

"ఊఁ" తలెత్తి చూసింది.

"నీతో..." తరువాత మాట రాలేదు.

"నాతో..." ఏమిటన్నట్టుగా చూసింది

"నీతో ఒక విషయం చెప్పాలనుకుంటు న్నాను" మెల్లగా మాట పూర్తి చేశాడు.

"అరే, నేనుకూడా నీతో ఒక మాటచెప్పా లనుకుంటున్నాను" అది కవిత సమాధానం.

సత్యం గుండె గొంతుకలోకి వచ్చింది. తను చెప్పబోయే మాట కవితకెలా తెల్సింది? ఆశ్చర్యంగా, ఆనందంగా, కవిత చెప్పబోయే దానికోసం చెవులు రిక్కించి ఎదురుచూశాడు. "ఏమిటి" అన్నాడు ఆలస్యం సహించలేక.

"అదే సత్యం. నువ్వు రోజూ యిలా మా యింటికి రావడం బాగుండదు. ఊళ్ళోవాళ్లైన రైనా చూస్తే బాగుండదు. పరిస్థితి నీకూ తెలుసు గదా?"

ఒక్కసారిగా హతాశుడయ్యాడు సత్యం. ఎత్తైన కొండ శిఖరం మీదనుంచి, ఎవరో ఒక్కసారిగా అగాధమైన లోయలోకి తోసి నట్టుగా ఫీలయ్యాడు. ఇదా అతనికి కవిత చెప్పాలనుకొంటున్నది? ఛ...ఛ, తను ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు. అయినా మాత్రం తన ఉద్దేశ్యం కవితకు చెప్పాలి. తను నోరు విప్పబోయాడు.

"మరినువ్వు చెప్పాలనుకుంటున్న విషయం ఏమిటి?" ఇంతలో కవితే అడిగింది.

"మరి, నేను..."

వాక్యం పూర్తికాకమునుపే నీలవేణమ్మ గారి గొంతు ఖంగుమంది. "కవితా"

"ఆఁ, వస్తున్నాను పిన్నీ" అని "వస్తాను

యువతరం

నేను ఎక్కువగా సాంఘిక సినిమాలు చూస్తాను అంటున్న పాపట్ల సత్య మూర్తికి గారడీలు అంటేను ఇష్టమే.



దేశాభ్యుదయానికి గ్రామాలే ముఖ్యం. నాకు పాడిపంటలు సినిమా నచ్చినచిత్రం అన్నాడు. బాస్కెట్ బాల్ ఆడతాడు. 'కాంపిటేషన్ రివ్యూ' వారి ఫిఫ్త్ వరల్డ్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో రెండవ బహుమతి పొందాడు. ఈ రోజుల్లో అమ్మాయిలే అబ్బాయిల్ని "టీజ్" చేస్తున్నారు అని చెప్తున్న సత్యమూర్తి బి. ఎ. విద్యార్థి. "హరిశ్చంద్రుడంటే ఇష్టమే అయినా అతనిలా వుండటం కష్టం" అని చెప్పాడు. వరకట్నంపై సదభిప్రాయం లేదు. లైబ్రరీకి వెళ్లడం, సినీతారల్ని చూడడం, ఇతని హాబీలు. పేకాటంటేతెలీదు. పెద్దబ్యాంక్ ఆఫీసర్ అవాలనే ఇతని కోరిక నెరవేరాలంటే ఫస్ట్‌క్లాస్ రావాలిగదా.

సత్యం, పిన్ని పిలుస్తోంది" అంటూ లోపలికి వెళ్లిపోయింది.

హతాశుడైపోయాడు. వడ్డించినవిస్తట్లో అన్నం తినబోతుంటే, ఎవరో వచ్చి గబు క్కున విస్తట్లో మట్టి పోసేసినట్లయింది. నిరాశతో లేవబోయాడు. ఇంతలో రాఘవయ్య గారు వచ్చారు.

"అరె ఏమిటోయ్, అప్పుడే పోతున్నావ్" ఆశ్చర్యం వ్యక్తపరచారు ఆయన.

"లేదు మాస్టారూ. వెళ్ళాలి పని ఉంది" అంటూ లేచాడు.

"చూడు,సత్యం,"మాస్టారి గొంతునెమ్మ దిగా వినిపించడంతో ఆగి, వెనక్కుతిరిగాడు.

"చూడు సత్యం, నీ సంగతి, కవిత సంగతి, నాకు బాగా తెలుసు— మీ రిద్దరూ ఆణిముత్యాల్లాంటివారు. కాని ఈ సంగతి ఊళ్ళోవాళ్లకు తెలియదుగా బాబూ! ఒక ఆడదీ, ఒక మగవాడు కలిసి రోడ్డుమీద నడి స్తేనే ఎన్ని మాట లంటుందో, నేను నీకు చెప్పనవసరంలేదు. అలాంటి ఈ లోకంలో అందునా, ఇలాంటి పల్లెటూళ్లో నువ్వు

ప్రతి రోజూ రావడం..."

"క్షమించండి మాస్టారూ" మధ్యలోనే అందుకున్నాడు సత్యం, 'నా కింత వరకు ఆ ఆలోచనే రాలేదు—ఇప్పుడు మీరు చెప్పేవరకు."

"చూడు నాయనా, ఏమనుకోకు. అనుభవం కేవాడినికనుక చెపుతున్నాను. లోకానికి నిజమక్కర్లేదు బాబూ. అదుగోపులి అంటే ఇదిగో తోక అనే రకం"

"క్షమించండి మాస్టారూ, మీ మనసు నొప్పించి ఉంటే ఇంకెప్పుడూ ఇలాంటి పొరపాటు చెయ్యను వస్తాను మాస్టారూ" అని వెళ్ళిపోతున్న సత్యంతో.

"వెళ్లేముందు నాకు కనిపించి మరీ వెళ్లోయ్" కేకవేశారు రాఘవయ్యగారు.

"అలాగే మాస్టారూ" అంటూ చకచకా వెళ్ళిపోతున్న సత్యాన్ని జాలిగా చూశారు రాఘవయ్యగారు తరువాత పిచ్చిగా, విరక్తిగా నవ్వుకున్నారు. (ఇంకా ఉంది)

ఉపనయనం

ఆంధ్రపత్రిక జెనరల్ మానేజర్ శ్రీ ఎమ్. కుంచితపాదంగారి కుమారుడు చిరంజీవి శ్రీనివాసన్‌కు మే 20వ లేది ఉదయం కర్కాటక లగ్న సుముహూర్తాన తిరుపతి తిరుమల కొండమీద మైసూరు చౌల్ట్రీలో వైభవంగా ఉపనయన మహోత్సవం జరిగింది. ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణగారు, అమృతాంజన్ మానేజింగ్ డైరక్టర్ శ్రీ శివలెంక నాగేశ్వరరావుగారు యింకా పలువురు పెద్దలు విచ్చేసి వటువును ఆశీర్వదించారు. ★

హైదరాబాద్ నోట్ బుక్

(6వ పేజీ తరువాయి)

కాపాడుకోడానికి మనం ఉపేక్షిస్తున్నామంటే నాగరకులు నవ్వుతారు టాంక్‌బండ్ దిగువన వున్న మత్స్య పరిశోధన కేంద్రం దేశంలోనే ఉత్తమ పరిశోధన కేంద్రం అంటారు కాని కూకట్‌పల్లి కాలువ, ఖైరతాబాద్ కాలువ హుసేన్‌సాగర్‌లో కలుస్తాయి దీనివల్ల నీరు కలుషితం కావడమేకాక చేపలు, తక్కిన జల జంతువుల చచ్చి పోతాయి ఈ ప్రమాదాన్ని నివారించడానికి కూకట్‌పల్లి కాలువకు హుసేన్‌సాగర్ వద్ద నాలుగడుగులు ఎత్తు ఆనకట్ట కట్టి, మురుగు నీటిని ఉప్పల్ కాలువకు మళ్లించి హుసేన్‌సాగర్‌ను రక్షించవచ్చని మత్స్య పరిశ్రమ శాఖాధికారి సూచించరు ఈ ప్రమాదం సంగతి అలా వుండగా చెరువంతా వ్యాపించనున్న రవ్వ తెక్క మొక్కలు సమూలంగా నాశనం చేస్తే గాని హుసేన్‌సాగర్ అందం రక్షితం కాదు అది మహమ్మారిలాగా వ్యాపించింది వాహ్యాళికి వచ్చే వారు నీరు చూడడానికి మారు ఈ నాచు మొక్కను చూడవలసి వస్తున్నది అస్తమించే సూర్య ప్రతిబింబం చూడడానికి మారు కుళ్ళిన ఈ మొక్కల గుంపును చూడవలసి వస్తున్నది ఆ వ్యర్థ ఎన్ సి సి దళం దీనిని కొంత తీసివేసింది. ఈసారి ఒక బ్రిగేడ్‌నే నియమించి, సమూలంగా తీసి వేయకపోతే జంటనగరాల అందమే పోతుంది పురపాలక సంఘాధికారులు జాగ్రత పడకపోతే ఈ నాచు మొక్క మురికినీరు హుసేన్‌సాగర్‌లో స్థిరపడి, పెట్టవేసి, ప్రత్యక్ష వైతరణిగా పరిణమించే ప్రమాదం ఉంది.

పాతబస్తీ అదృష్టం!

మురికి పేటలలో ఇరుకు సందు గొందులతో పద్మవ్యూహాన్ని కూడా మించి పోయిన పాతబస్తీని ఛేదించి, సూర్య చంద్రులు పవమాన పర్యట్యాలు తొంగి చూడడానికి అవకాశం కలిగిస్తున్న నగరాభివృద్ధి సంస్థ అధికారులను ప్రశంసించక తప్పదు వారు తలపెట్టిన సమగ్ర పథకం పూర్తయితే పాతబస్తీ కాహిరా (కైరో) లాగ, అలెగ్జాండరియా (అలెగా0డియా) లాగ కనిపించక ఆధునికనవ్యాంధ్ర నగరంలాగ మారుతుంది ఈ సమగ్ర పథకం చార్‌మినార్ చుట్టూ ఒక కిలోమీటర్ పరిధిలో అమలు జరుగుతుంది చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తారు లసఫ్‌జాహి పట్టాభిషేకోత్సవాలు జరిగిన మహళ్లలో చారిత్రక ప్రదర్శనశాలలు నెలకొల్పు తారు లాడ్‌బజారులోని జవ్వాఖానాలో వాణిజ్య వినోద క్రీడా కేంద్రాలు నెలకొల్పుతారు మంఝలీ బేగంకీహవేలీని టూరిస్టు హోటల్‌గా మారుస్తారు.

– ప్ర శ లి –

"ఏం సార్, పాదయాత్ర ప్రారంభించినట్టున్నారు? ఎక్కడికో? ఇంతకు ఒక చోటా నాయకులు "అలా అనకండి పెద్దలు నడిస్తే పాదయాత్ర నేను నడిస్తే నడక కాలినడక మాత్రమే" అన్నాడు పాపం

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street,